ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం
fb.com/vaartha Digital
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
18-3-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 45 పేజీలు: 12 వెల: 6.50

భారత్, అమెరికా సంబంధాలు **మరింత పటిష్టం** 5లో

రూ. 400 కోట్ల పన్ను చెల్లించిన అయోధ్య ట్రస్టు

# స్వర్ణాంధ్రకు పది సూత్రాలు

- ప్రతి నియోజకవర్గానికి విజన్ డాక్యుమెంట్
- త్రిభాషా విధానంపై రాద్ధాంతం వద్దు
- పాలనా వ్యవస్థలో తెలుగు భాషకే ప్రాధాన్యం
- అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్‌పై వివరించిన సిఎం చంద్రబాబు


సోమవారం అసెంబ్లీలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పరిపాలనలో వ్యవస్థలో తెలుగు భాషను వినియోగించడానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తామని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఇంగ్లీష్ అనేది కేవలం కమ్యూనికేషన్ భాష మాత్రమేనని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా మాతృభాషలో చదివి రాణించిన వారే ఎక్కువ అని అన్నారు. భాష ద్వేషించడానికి కాదు ఉపాధి కోసం ఎన్నో భాషలు నేర్చుకోవాలన్నారు. మాతృభాష తెలుగు, హిందీ జాతీయ భాష, అంతర్జాతీయ భాష ఇంగ్లీష్. మన వాళ్లు జపాన్, జర్మనీ, ఇతర దేశాలకు వెళ్తున్నారు. అవసరమైతే ఆ భాషలను మనం నేర్చుకుంటే ఉద్యోగావకాశాలు పెరుగుతాయి. ఎన్ని భాషలు నేర్చుకుంటే అంత ఎక్కువ ఉపయోగం ఉంటుంది. త్రీభాషా విధానాన్ని ఎందుకు ద్వేషించాలన్నారు.స్వర్ణాంధ్రకు పది సూత్రాలు అనుసరిస్తామని మళ్లీ, మళ్లీ చెప్పడమే కాదు, కార్యచరణను చేపడతామన్నారు.స్వర్ణాంధ్ర విజన్ 2047 సాకారానికి 10 సూత్రాలు, స్వర్ణాంధ్రకు మార్గదర్శకాలుగా పేదరికం లేని సమాజం, ఉద్యోగ, ఉపాధి కల్పన, నైపుణ్యంమానవ వనరుల అభివృద్ధి,.. నీటి భద్రత, ఫార్మర్ అగ్రిటెక్, ప్రపంచ స్థాయి మోలిక వసతులు,ఇంథన వనరుల సమర్థ వినియోగం,. నాణ్యమైన ఉత్పత్తులు, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్‌గా గుర్తించాలన్నారు.

2047 విజన్ డాక్యుమెంట్‌పై శాసనసభలో లఘు చర్చ జరిగింది. విజన్ డాక్యుమెంట్ పై ముఖ్య మంత్రి చంద్రబాబు ప్రసంగించారు. ధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ ట్రాక్‌లో పెట్టగలిగామని సీఎం వెల్లడించారు. దూరదృష్టితో ఆలోచించి ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. 1990ల్లో సమైక్య ఆంధ్రప్రదేశ్‌కు విజన్ 2020 తీసుకువచ్చామని గుర్తు చేసారు. చెప్పిన దానికంటే ఎక్కువ ప్రయోజనమే ఉమ్మడి రాష్ట్రానికి కలిగిందన్నారు.

2047 వికసిత్ భారత్‌ను ప్రధాని మోడీ అమలు చేస్తున్నారు. అందుకే ఎపి కూడా అభివృద్ధి దిశగా అడుగులేసేందుకు స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ రూపొందించామని తెలిపారు. ఎమ్మెల్యేలను భాగస్వాములు చేస్తూ నియోజకవర్గ విజన్ డాక్యుమెంట్లను కూడా రూపొందించామన్నారు. 2047 నాటికి ఎపి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారటమే లక్ష్యమని స్పష్టం చేసారు. అలాగే 308 లక్షల కోట్ల రాష్ట్రస్థూల ఉత్పత్తి సాధించేలా ప్రణాళికలు చేశామన్నారు. ప్రతీ ఏటా 15శాతం వృద్ధిరేటుతో 55లక్షల తలసరి ఆదాయం సాధించేలా విజన్ డాక్యుమెంట్ రూపొందించామని వ్యాఖ్యానించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 17.11 శాతం మేర వృద్ధి రేటు సాధించేలా లక్ష్యం పెట్టుకున్నామని తెలిపారు. దీనిపై లేని పోని రాజకీయాలు చేయటం సరికాదని హితవు పలికారు. నియోజకవర్గాల వారీగా విజన్ అమలు జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే ఛైర్మన్‌గా ఈ కమిటీ నియామకం అవుతుందన్నారు. ఒక ఎంబిఎ చదివిన నిపుణుడ్ని కూడా విజన్ అమలు కోసం నియమిస్తామని సిఎం తెలిపారు. >>2


సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టఫర్ లక్సన్

## న్యూజిలాండ్, భారత్ మధ్య రక్షణ సహకారం

ప్రధాని మోడీతో భేటీ అయిన న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టఫర్ లక్సన్ 2లో


సోమవారం మంత్రి మండలి సమావేశంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు, మంత్రులు

## ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు

చేనేత కార్మికుల ఇళ్లకు 200, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్

సిఆర్‌డిఎ నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం

వైఎస్సార్ కడప జిల్లా పేరు పునరుద్ధరణ

పలు అంశాలను ఆమోదించిన కేబినెట్ సమావేశం

**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ బిల్లులు అమలు చేసేందుకు మంత్రిమండలి ఏకగ్రీవంగా నిర్ణయించింది, రాష్ట్రం యూనిట్‌గానే బిల్లు అమలు చేయాలన్న సిఎం చంద్రబాబు ప్రతిపాదనకు కేబినేట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ సోమవారం మధ్యాహ్నం తరువాత నుంచి జరిగింది. మొత్తం 20 అంశాల అజెండాగా చర్చ చోటుచేసుకుంది. ఎస్ఐపిబిలో తీసుకున్న నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సిఆర్‌డిఎ అధారిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు మంత్రి మండలి ఒకే చెప్పింది. చేనేత కార్మికుల ఇళ్లకు 200ల యూనిట్లు, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. ఉపాధ్యాయుల బదిలీల నియంత్రణ చట్ట సవరణ బిల్లును ఆమోదించింది. ప్రధానంగా ఎస్సీ వర్గీకరణ బిల్లుపై మంత్రులతో సిఎం చంద్రబాబు మాట్లాడారు. మంత్రులతో మాట్లాడిన అనంతరం ఎస్సీ వర్గీకరణ బిల్లుపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజీవ్ రంజన్ మిశ్రా ఇచ్చిన నివేదిక, దానిపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై కేబినెట్ చర్చించింది. రాష్ట్రం యూనిట్‌గా రిజర్వేషన్ అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. జిల్లా యూనిట్‌గా చేయాలని కొంతమంది మంత్రులు కోరారు. అలాచేస్తే న్యాయ పరమైన చిక్కులు వస్తాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతానికి నివేదికను యధాతధంగా ఆమోదిద్ధామని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. గ్రూప్ 1 కేటగిరిలో రెల్లి ఉపకులాలకు ఒక శాతం, గ్రూప్ 2లో మాదిగ ఉపకులాలకు 6.5 శాతం, గ్రూప్ 3 మాల ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్ కల్పించాలని కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతానికి రాష్ట్రం యూనిట్‌గా అమలు జరపాలని నిర్ణయించారు.

రోస్టర్ పాయింట్లను 200గా ప్రభుత్వం నిర్ణయించింది. బేడ బుడగ జంగాలను రెల్లి ఉప కులాల్లో చేర్చాలని ఏపీ అసెంబ్లీలో తీర్మానం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 20వ తేదీన జాతీయ ఎస్సీ కమిషన్‌కు తీర్మానాన్ని పంపించాలని కేబినెట్ భేటీలో నిర్ణయించారు. 2026 సెన్సెస్ రాగానే జిల్లాల వారీగా అమలు జరిపే అంశాన్ని పరిశీలిద్దామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ నెల అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై చర్చించనున్నారు. అదే రోజు తీర్మానాన్ని నేషనల్ ఎస్సీ కమిషన్‌కు పంపాలని కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నారు రాజధానిలో భూకేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయాలకు ఆమోదించింది. నంబూరులో వివిఐటియు ప్రైవేట్ వర్సిటీ హోదా కల్పిస్తూ నిర్ణయం, అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో రెన్యువబుల్ >>2



## ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు

ఏప్రిల్ 1దాకా కొనసాగింపు

**విజయవాడ మార్చి 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ వ్యాప్తంగా నేటి నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. సామాన్యశాస్త్రం పరీక్షలు మినహా మిగతావి ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహిస్తారు. ఏప్రిల్ 1 వరకు ఇవి కొనసాగనున్నాయి. సుమారు 6.50 లక్షల మంది విద్యార్థులకు పరీక్షలకు హాజరయ్యారు. తొలిసారి ఆంగ్లమాధ్యమం, ఎన్‌సీఆర్‌టీ సిలబస్‌తో కలిపి విద్యార్థులు పరీక్షలు రాసారు. రాష్ట్రవ్యాప్తంగా ఆంగ్లమాధ్యమంలో సుమారు 5,64,064 మంది విద్యార్థులు.తెలుగులో మాధ్యమంలో సుమారు51,000ల మంది పరీక్షలకు హాజరు అయ్యారు. ఎండ తీవ్రత ఎక్కుగా ఉండటంతో విద్యార్థు >>2

## విఆర్, సస్పెన్షన్ వేర్వేరు

విఆర్‌లో ఉన్న పోలీసులకు వేతనం ఇచ్చే అంశం పరిశీలిస్తున్నాం: హోంమంత్రి అనిత



**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఎవ్వరిపైనా కక్ష సాధింపుకు పాల్పడేది కాదని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేసారు. పోలీసు ఉద్యోగుల పట్ల తమ ప్రభుత్వం సానుకూలత, సానుభూతితో వ్యవహరిస్తుందన్నారు. శాసనమండలిలో వైఎస్ఆర్సీ ఎంఎల్సీ ఏసురత్నం ప్రశ్నకు బదులిచ్చిన హోం మంత్రి టిడిపి సానుభూతిపరులని భావించి గతంలో పోలీసులను విఆర్‌లో ఉంచారన్నారు.మా కూటమి ప్రభుత్వ సంస్కృతి, విధానం అది కాదు 2014-19 సమయంలో వీఆర్‌లో ఉన్నా 50 శాతం జీతాలు వీఆర్‌సాకుతో గత వైఎస్సార్సీ ప్రభుత్వం పైసా ఇవ్వలేదు. జగన్ పాలనలో కొందరు పోలీసులను నాలుగేళ్లపాటు విఆర్‌లో ఉంచారు. ప్రస్తుతం 199 మంది పోలీసులు విఆర్‌లో ఉన్నారుమా ప్రభుత్వంలో ఆరోపణలు,వివాదాస్పద నిర్ణయాలప్పుడే విఆర్‌లో ఉన్నారు. లా అండ్ ఆర్డర్ విషయంలో మా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. విఆం అంటే కూటమి ప్రభుత్వంలో వెయిటింగ్ పీరియడ్ మాత్రమే.

విచారణ పూర్తై అనుమతిరాగానే పెండింగ్ బిల్లులు,శాలరీలు ఒకేసారి చెల్లిస్తున్నాం. గత ప్రభుత్వంలో ఏళ్లకేళ్ల జీతాలివ్వకపోతే ఏం చేశారని ఎంఎల్‌సీ ఏసురత్నాన్ని ప్రశ్నించిన హోంమంత్రి ఇప్పుడు పోలీసులు గుర్తొచ్చారా? అప్పుడేం చేశారో చెప్పాలన్న హోంమంత్రి వైఎస్ఆర్సీ ఎంఎల్సీగా ఉండి కూడా నాడెందుకు మోనంగా ఉన్నారు? విఆర్‌లో శాంక్షన్డ్ పోస్టులు 26 ఉన్నాయ్, వారికి జీతాలు ఆగవు. డిప్యుటేషన్ వేకెన్సి కింద ఎసిబి, విజిలెన్స్‌లో సేవలు వినియోగించుకుంటాం. పోలీసు అయ్యుండి సాటి పోలీసుల గురించి నాడెందుకు ప్రశ్నించలేకపోయారు? సరెండర్ లీవ్, జీతాలు ఇవ్వలేదు, ఒకటో తేదీన ఇవ్వలేదు, భద్రత కల్పించలేదు..అప్పుడేం చేశారు?మానవతా దృక్పథంతో పోలీసులసంక్షేమానికి కృషిచేస్తున్నాం. విఆర్‌లో ఉన్నవారికి పూర్తి జీతాలివ్వమన్న శాసన మండలి ఛైర్మన్ సూచనలను పరిశీ >>2

## సునీత, విల్మోర్ నేడు ఫ్లోరిడా తీరానికి చేరిక!

ఎట్టకేలకు రోదసి నుంచి భూమికి చేరుకొంటున్న వ్యోమగాములు

సక్రమంగా ప్రయాణిస్తున్న స్పేస్‌ఎక్స్ వ్యోమనౌక



**వాషింగ్టన్, మార్చి 17:** అంతరిక్షంలో సుమారు 9 నెలలపాటు గడిపిన భారత సంతతికి చెందిన సునీతావిలియమ్స్ మరోవ్యోమగామి బుచ్ విల్మోర్‌లు ఎట్టకేలకు భూమికి చేరుకుంటున్నారు. మరికొన్ని గంటల్లోనే వారి తిరుగుపయనం ప్రారంభం అవుతుంది. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం సాయంత్రం 5.57 గంటలకు వారు భూమిమీద ల్యాండ్అవుతారు. వారి రాకపై నాసా తాజా అప్‌డేట్ ఇచ్చింది. వీరిద్దరికోసం రోదసిలోకి వెళ్లిన స్పేస్ ఎక్స్ వ్యోమనౌక క్రూడ్రాగన్ ఆదివారం విజయవంతంగా భూకక్ష్యలోని అంతర్జాతీయ అంతరిక్షకేంద్రంతో అనుసంధానం అయింది. క్రూ-10 మిషన్‌లో వెళ్లిన నలుగురు వ్యోమగాములు ఒక్కొక్కరుగా అంతరిక్షకేంద్రంలోకి ప్రవేశించారు. దీనితో సునీత రాకకు మార్గం సులువయింది. ఈమేరకు రిటర్న్ షెడ్యూలును నాసా తాజాప్రకటనలో వెల్లడించింది. క్రూడ్రాగన్ వ్యోమనౌక హ్యాచ్‌మూసివేత సోమవారం రాత్రి 10.45 గంటలకు మొదలయింది. అర్థరాత్రి 12.45 గంటలకు అంతరిక్షకేంద్రం నుంచి క్రూడ్రాగన్‌వ్యోమనౌక అన్‌డాకింగ్ ప్రక్రియ >>2

# స్కాంలపై విచారణ జరుపుతాం

గత ప్రభుత్వ అవినీతిని బహిర్గతం చేస్తాం

అన్ని వ్యవస్థలు అస్తవ్యస్తం: మంత్రి సత్యప్రసాద్



**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్తప్రతినిధి:** గత ప్రభుత్వ కాలంలో జరిగిన రెవెన్యూ వ్యవస్థలో జరిగిన కుంభకోణాలపై విచారణను జరిపిస్తామని శాసనమండలిలో జరిగిన చర్చ సందర్భంగా రిజిస్ట్రేషన్. స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ సమాధానమిచ్చారు. ప్రభుత్వ కాలంలో కుంభకోణం జరగని రంగమంటూ లేదు. ల్యాండ్, శాండ్, లిక్కర్, ఎడ్యుకేషన్, గనులు ఒక్కటేమిటీ.. అన్ని రంగాల్లోనూ అవినీతే వైఎస్సార్సీ నేతలు చేసిన అవినీతిని పూర్తి స్థాయిలో నిగ్గు తేలుస్తామని ప్రతి అన్నారు. సిఎంగా జగన్ రెడ్డి రెవెన్యూ వ్యవస్థను అస్థవ్యస్తం చేశారు.

పురాణాల్లో ఒక్క బకారుసుడే ఉండేవాడు కానీ జగన్ రెడ్డి పాలనలో ఒక్కో ఊరికి ఒకరిద్దరికి మించి బకాసురులు తయారయ్యారు. పాలకుడు అంటే ప్రభుత్వ, ప్రజల ఆస్తులకు సంరక్షుడు కానీ జగన్ రెడ్డి పాలకుడిగా మారిన తర్వాత నిర్వచనమే మారిపోయింది. పాలకుడు అంటే ప్రజా ఆస్తులను ఇష్టానుసారం దోచుకునేవాడు అన్నట్లగా మారింది. జగన్ రెడ్డి సర్కార్‌లో కీలక వ్యక్తిగా ఉన్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి పెద్ద ఎత్తున భూ దోపడీకి పాల్పడ్డారు. చిత్తూరు జిల్లా పులిచర్ల మండలం మంగళంపేట రెవెన్యూ గ్రామ పరిధిలోని 104 ఎకరాల భూమిని కబ్జా చేసి విలాసవంతమైన భవంతిని నిర్మించుకున్నాడు. ఒక్క ప్రాంతంలోనే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన భార్య స్వర్ణలత, కొడుకు ఎంపీ మిధున్ రెడ్డి, తమ్ముడు ద్వారకానాధ రెడ్డి, వారి బినామీల చెరలో దాదాపు 238 ఎకరాల భూములు ఉన్నట్లు ప్రభుత్వ తనిఖీల్లో వెలుగుచూసింది.తిరుపతి నడిబొడ్డున ఏకంగా రూ.100 కోట్లకు పైగా విలువైన మూడెకరాల బుగ్గ మఠం భూముల్ని ఆక్రమించి దాని చుట్టూ దర్జాగా ప్రహరీ గోడ కట్టేశాడు.చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం రాగానిపల్లి గ్రామంలో 982 ఎకరాల ప్రభుత్వ భూములను వైఎస్సార్సీ ప్రభుత్వ కాలంలో పట్టాభూములుగా మార్చారు.

ఇందులో 600 ఎకరాలను మాజీ మంత్రి పెద్దిరెడ్డి అనుచరులు రాయించుకున్నారు. తన కుంభకోణాలు బయటపడతాయని మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్లను తగులబెట్టించిన పెద్దిరెడ్డి 55 ఎకరాల ప్రభుత్వ, అటవీ భూములను అక్రమించిన సకలశాఖల సలహాదారు సజ్జల రామక్రిష్ణారెడ్డి ప్రభుత్వ భూములతోపాటు దళిత భూములను అక్రమించుకున్న ధర్మవరంమాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి 165 ఎకరాల >>2

## తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సులకు తిరుమలేశుని దర్శనాలు

వారంలో నాలుగు రోజులు అనుమతి

**తిరుమల,మార్చి 17ప్రభాతవార్త ప్రతినిధి:** విమర్శలు, వాదోపవాదాలు.. ప్రతిఘటనలతో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సులేఖలకు ఏడు కొండల వేంకటేశ్వరస్వామి దర్శనాలు కల్పిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. వారంలో నాలుగురోజులు వారినుండి వచ్చే లేఖలను స్వీకరించి ప్రాధాన్యతను బట్టి విఐపి బ్రేక్ దర్శనాలు, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు జారీచేసేలా చూడనున్నారు.

వారంలో నాలుగురోజులు తెలంగాణ లేఖలకు దేవుని దర్శనాల అవకాశం కల్పించాలని నిర్ణయించారు. ఈనెల 24వతేదీ నుండి ఈ విధానం తిరుమలలో అమలుచేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంనుండి టిటిడి అధికారులకు కీలక ఆదేశాలందాయి. రానున్న వేసవిసెలవుల సమయంలోనే తెలంగాణ ప్రజలు తీసుకువచ్చే >>2

# నేటినుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్రీడా పోటీలు

**విజయవాడ మార్చి 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు నేటినుంచి నుంచి మూడు రోజులపాటు క్రీడా పోటీలు జరుగుతున్నాయి. ఇందుకుగాను స్పీకరు అయ్యన్నపాత్రుడు ఆదేశాలను అనుసరించి క్రీడామంత్రి రాంప్రసాద్‌రెడ్డి, శాప్ ఛైర్మన్ రవినాయుడు స్వయం పర్యవేక్షణలో పోటీల నిర్వహణకు వీలుగా అన్ని కోర్టులు సిద్ధం చేసారు. మంగళవారం సాయంత్రం నుంచి జరగనున్న క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు పలువురు ఎంఎల్ఎలు, ఎంఎల్‌సీలు, మంత్రులు ఉత్సాహాన్ని చూపిస్తున్నారు. ఇప్పటికి అందుబాటులోకి వచ్చి సమాచారాన్ని అనుసరించి మొత్తం 173 మంది పేర్లు నమోదు చేసుకున్నారు. కొందరు రెండు మూడు ఆటల్లోనూ పాల్గొనేందుకు ఆసక్తి కనబరిచారు. క్రికెట్, క్యారమ్స్, కబడ్డీ, షటిల్ బ్యాట్మింటన్, టెన్నిస్, టేబుల్ టెన్నిస్ టెన్నికాయిట్, త్రోబాల్, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం బ్యాట్మింటన్‌లో పాల్గొనే అవకాశముంది. ఉపసభాపతి రఘురామకృష్ణ రాజు షటిల్, వాలీబాల్ ఆడనున్నారు.

మంత్రి లోకేశ్ క్రికెట్, వాలీబాల్, షటిల్‌లో పాల్గొంటారు. మరోమంత్రి అచ్చెన్నాయుడు త్రోబాల్, టగ్ ఆఫ్ వార్, క్రికెట్, వాలీబాల్, షటిల్ పోటీల్లో పేర్లను నమోదు చేసుకున్నారు. క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి షటిల్, టెన్నికాయిల్, త్రోబాల్, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్ క్రీడల్లో పాల్గొననున్నారు.

### బ్యాడ్మింటన్‌లో పాల్గొననున్న సిఎం చంద్రబాబు!

అన్నింటిలోకి క్రికెట్ ముందువరుసలో ఉంది. ఇందులో 31 మంది పేర్లు నమోదు చేసుకున్నారు. వీరిలో మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యేలు విష్ణుకుమార్‌రాజు, పీవీజీఆర్ నాయుడు, యార్లగడ్డ వెంకట్రావు ఎంఎస్ రాజు తదితరులు ఉన్నారు. షటిల్ బ్యాట్మింటన్, వాలీబాల్‌కు 25 మంది చొప్పున పేర్లను నమోదు చేసుకున్నారు. షటిల్ బ్యాట్మింటన్‌లో ఉపసభాపతి రఘురామ కృష్ణరాజు మంత్రులు నారా లోకేశ్ టిజి భరత్ వాసంశెట్టి సుభాష్ టిడిపి ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ జనసేన ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ సుందరపు విజయకుమార్ తదితరులు పాల్గొంటారు. వాలీబాల్ పోటీల్లో ఉపసభాపతి రఘురామకృష్ణరాజు మంత్రులు లోకేశ్ అచ్చెన్నాయుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అచ్చెన్నాయుడు పేర్లు నమోదు చేసుకున్నారు. మహిళా ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలకు 100 మీటర్ల పరుగు పందెం, షాట్‌ఫుట్, క్యారమ్స్ షటిల్ బ్యాట్మింటన్ టెన్నిస్ టెన్నికాయిట్, త్రోబాల్ టగ్ ఆఫ్ వార్ క్రీడలను నిర్వహించనున్నారు. షాట్‌ఫుట్ షటిల్ బ్యాట్మింటన్, త్రోబాల్ టగ్ ఆఫ్ వార్‌లో >>2



సోమవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముతో భేటీ అయిన న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టఫర్ లక్సన్

# న్యూజిలాండ్, భారత్ మధ్య రక్షణ సహకారం

**న్యూఢిల్లీ, మార్చి 17:** ఉగ్రవాదాన్ని ఎట్టిపరిస్థితుల్లోను సహించబోమని ప్రధాని నరేంద్రమోడీ స్పష్టంచేసారు. 2019లో క్రైస్ట్‌చర్చ్ నగరంపై జరిగిన దాడి అయినా 2008లో ముంబయిపై జరిగిన దాడి అయినాసరే తమ వైఖరి ఒకటే అని అన్నారు. ఉగ్రవాదులు, వేర్పాటువాదులకు వ్యతిరేకంగాజరిగే పోరాటంలో సహకారాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు. మనదేశంలో పర్యటిస్తున్న న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టఫర్ లక్సన్‌తో భేటీ అనంతరం మోడీ ఉగ్రవాదంపై భారత్ స్పష్టమైన వైఖరితో ఉందన్నారు. న్యూజిలాండ్‌లో కొన్ని శక్తులు భారత్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న విషయాన్ని ఆదేశప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ఇక భేటీలో భాగంగా వాణిజ్యం, రక్షణ,విద్య, వ్యవసాయం వంటి రంగాలపై వారిమధ్య చర్చలుజరిగాయి.

రక్షణరంగంలో రెండుదేశాలమధ్య సహకారం కొనసాగించేదిశగా ఒక ఒప్పందంపై సంతకాలుచేసాయి. అలాగే పరస్పర ప్రయోజనకరమైన స్వేఛ్ఛా వాణిజ్య ఒప్పందంకోసం చర్చలు ప్రారంభించాలని నిర్ణయించామన్నారు. ఈ ఒప్పందంతో ఇరుదేశాలకు ఉపయోగపడే విధంగా ఉభయతారక వాణిజ్యసామర్థ్యం పెరుగుతుందని, పాడిపరిశ్రమ, ఫుడ్ ప్రాసెసింగ్; ఫార్మా వంటి రంగాల్లో పెట్టుబడులకు ప్రోత్సాహం లభిస్తుందని ఆశాభావం వ్యక్తంచేసారు. తాము అభివృద్ధి వాదాన్ని కోరుకుంటునానమని విస్తరణవాదాన్ని కాదని రెండుదేశాలు వెల్లడించాయి. 2019లో క్రైస్ట్‌చర్చ్ నగరంలోని మసీదుపై జరిగిన ఉగ్రదాడి ఘటనలో 51 మంది ప్రాణాలు కోల్పోగా పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ దాడినే ప్రస్తుతం మోడీ ప్రస్తావించారు.

# స్వర్ణాంధ్రకు పది సూత్రాలు

>> అలాగే ఈ విజన్ లక్ష్యాల సాధన కోసం ర్యాంకింగ్‌లు కూడా ఉంటాయన్నారు. ప్రతీ మూడు నెలలకూ కలెక్టర్ల కాన్ఫరెన్సులో దీనిపై సమీక్ష కూడా చేస్తామని తెలిపారు. పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ పై సర్వేలు కూడా నిర్వహించి అభిప్రాయాలు తెలుసుకుంటామన్నారు. రియల్ టైమ్ పీ4 డాష్ బోర్డు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలను కూడా రియల్ టైమ్‌లోనే భాగస్వామ్యులను చేస్తున్నామని సిఎం వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలను తీసుకునే నిర్ణయాల్లో మార్పు చేర్పులు చేస్తామన్నారు. పి4ను ఉగాది రోజు నుంచి ప్రారంభించాలని నిర్ణయించామన్నారు. మొత్తంగా 35 లక్షల మంది పేదరికంలో ఉంటే మొదటి దశలో 20 లక్షల మంది రెండో దశలో 15 లక్షల మందిని పెడతామన్నారు. వీరికి చేయూత ఇచ్చేందుకు వీలుగా జాబితాను కూడా సిద్ధం చేస్తామన్నారు. నియోజకవర్గాల వారీగా పి4 కార్యక్రమం సక్రమంగా అమలు కావాలని తెలిపారు. 2029న ప్రజలకు ఏం చేస్తామో చెప్పి ఎన్నికలకు వెళదామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 17.11 శాతం మేర వృద్ధి రేటు సాధించేలా లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అలాగే రూ. 308 లక్షల కోట్ల రాష్ట్ర స్థూల ఉత్పత్తి సాధించేలా ప్రణాళికలు తయారు చేశామన్నారు. ఇక ప్రతి ఏటా రూ. 15 శాతం వృద్ధి రేటుతో రూ. 55 లక్షల తలసరి ఆదాయం సాధించేలా విజన్ డాక్యుమెంట్ రూపొందించామని వివరించారు.

**స్వర్ణాంధ్ర2047 లక్ష్యాలు**

ప్రస్తుతం 5.3 కోట్లుగా ఉన్న జనాభా 2047 నాటికి 5.8 కోట్లకు చేరుకుంటుంది. అలాగే 70.6 ఏళ్లుగా ఉన్న సగటు జీవితకాలం 85ఏళ్లకు పెరుగుతుంది. పట్టణ జనాభా 36శాతం 60 శాతానికి చేరుకుంటుంది. 100 శాతం అక్షరాస్యత సాధిస్తాం. నిరుద్యోగ రేటు 4.1శాతం నుంచి 2 శాతానికి తగ్గనుంది. ఎగుమతులు రూ.1.68 లక్ష కోట్ల నుంచి 39.12 లక్షల కోట్లకు వృద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సిఎం చంద్రబాబు అన్నారు.

**2029 కల్లా హామీలు నెరవేరుస్తాం**

ప్రతి కుటుంబానికి కనీస సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ప్రతి కుటుంబానికి ఇళ్లు, పారిశుధ్య సౌకర్యం, నీటి సరఫరా, ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్, డిజిటల్ కనెక్టవిటీ, ఎలక్ట్రిసిటీ, సోలార్ రూఫ్ టాప్, రహదారుల అనుసంధానం, డ్రైనేజీ నెట్వర్క్, వేస్ట్ టు వెల్త్, స్ట్రీట్ లైటింగ్, సోషల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేస్తాం. ప్రణాళికల అమలుకు ఫ్రేమ్‌వర్క్ : సచివాలయం, మండలం, మున్సిపాలిటీ, నియోజకవర్గం, జిల్లాల వారీగా విజన్ మేనేజ్మెంట్ యూనిట్ ఏర్పాటు చేస్తాం. పీ4, జీరో పావర్టీ, బ్లూ ఎకానమీ, నాలెడ్జ్ ఇన్నోవేషన్, పాపులేషన్ మేనేజ్మెంట్ వంటి థీమ్ స్పెసిఫిక్ టాస్క్‌ఫోర్స్‌లను స్టీరింగ్ కమిటీ పర్యవేక్షిస్తుంది. చివరి అత్యుత్తమ అధికార కేంద్రంగా లీడర్‌షిప్ కౌన్సిల్ పనిచేస్తుంది.

**సంస్థాగత యంత్రాంగం ఏర్పాటు**

నియోజకవర్గం స్థాయిలో విజన్ డాక్యుమెంట్ కార్యరూపం దాల్చేందుకు ఆయా నియోజకవర్గం ఎమ్మెల్యే చైర్మన్‌గా, జిల్లాస్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించి సంస్థాగత యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తాం. వీరికి సహాయంగా ఒక యంగ్ ప్రొఫెషనల్‌ను, జీఎస్‌డబ్ల్యుఎస్ నుంచి ఐదుగురిని నియమిస్తాం. ఈ మొత్తం వ్యవస్థను నియోజకవర్గ విజన్ మానిటరింగ్ యూనిట్ పర్యవేక్షిస్తుంది. ఎమ్మెల్యే, ప్రత్యేకాధికారికి సమర్థత, జవాబుదారీతనం పెంచేందుకు కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ఆధారం చేసుకుని ర్యాంకులను నియోజకవర్గం వారీగా ఇవ్వడం జరుగుతుంది. నెలకోసారి రాష్ట్ర స్థాయిలో ఆయా శాఖలు డిజిటల్ డ్యాష్ బోర్డు ద్వారా పురోగతిని పరిశీలిస్తాయి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి 2 నెలలకు ఒకసారి, ముఖ్యమంత్రి 3 నెలలకు ఒకసారి విజన్ డాక్యుమెంట్ అమలును సమీక్షిస్తారు. మనం తీసుకునే ప్రతి నిర్ణయం రాష్ట్రాన్ని జాతీయ,అంతర్జాతీయ స్థాయిల ముందంజన ఉంచుతుందన్నారు.



సోమవారం న్యూఢిల్లీలో అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసి గబ్బార్డ్‌కు గంగాజలం బహూకరిస్తున్న ప్రధాని మోడీ

# ఫ్లోరిడా తీరానికి చేరిక!

>> ప్రారంభం అవుతుంది. ఈ వ్యోమనౌక విజయవంతంగా విడిపోయిన తర్వాత మంగళవారం సాయంత్రం 4.45 గంటలకు భూమికి తిరుగుపయనం అవుతుంది. సాయంత్రం 5.11 గంటలకు భూకక్ష్యలను దాటి కిందకు చేరుతుంది. సాయంత్రం 5.57 గంటలకు ఫ్లోరిడా తీరానికి చేరువలో ఉన్న సముద్రజలాల్లో స్పేస్ ఎక్స్ క్యాప్సూల్ దిగుతుంది. అందులోనుంచి ఒక్కొక్కరిగా వ్యోమగాములను బయటకు తీసుకువస్తామని నాసా వెల్లడించింది. సునీత, విల్మోర్‌లతోపాటు మరో ఇద్దరు వ్యోమగాములు కూడా భూమ్మీదకు రానున్నారు. 2024 జూన్5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక స్టార్‌లైనర్‌లో సునీత విల్మోర్‌లు ఐఎస్ఎస్‌కు చేరుకున్నారు. ప్రణాళికప్రకారం వీరు వారంరోజులకే భూమినిచేరుకోవాల్సి ఉంది. అయితే స్టార్‌లైనర్ సాంకేతిక సమస్యలతో వ్యోమగాములు లేకుండానే అది భూమికి తిరిగొచ్చింది. అప్పటినుంచి సునీత, విల్మోర్‌లు అంతర్జాతీయ రోదసి కేంద్రంలోనే ఉండిపోవాల్సి వచ్చింది.

# తిరుమలేశుని దర్శనాలు

>> సిఫార్సు లేఖలను అనుమతించి దర్శనాలు చేయించాలని, లేకుంటే తిరుమలకు వచ్చి తేల్చుకుంటామని ఇటీవల ఎంపి రఘునందనరావు ఘాటు వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే. దీనిపై ఇప్పటికే తెలంగాణ ప్రజాప్రతినిధులు నుండికూడా అటు సిఎం చంద్రబాబునాయుడుకు, ఇటు టిటిడి పాలకమండలికి పెద్ద సంఖ్యలో వినతులు అందాయి. వీటన్నిటినీ పరిగణనలోనికి తీసుకున్న ప్రభుత్వం ఎట్టకేలకు తెలంగాణరాష్ట్ర ప్రజాప్రతినిధులు పంపే సిఫార్సు లేఖలకు విఐపి బ్రేక్ దర్శనాలు, 300 రూపాయలు ఎస్ఇడి దర్శనాలు జారీకి సుముఖత వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఆ రాష్ట్రప్రభుత్వానికి కూడా టిటిడి తెలిపింది.

**24నుండి అమలుకానుందిలా!:**

రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాన్ని కల్పించేందుకు టిటిడి సిద్ధమైంది. విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి తెలంగాణ సిఫార్సు లేఖలను ఆది, సోమవారాల్లోమాత్రమే స్వీకరిస్తారు. వారికి సోమ,మంగళవారాల్లో విఐపి బ్రేక్ దర్శనాలు కల్పిస్తారు. ఇక 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లకు సంబంధించి సిఫార్సు లేఖలను బుధ,గురువారాల్లోమాత్రమే స్వీకరిస్తారు. ఈ లేఖలపై ఏరోజుకారోజు దర్శన టిక్కెట్లు జారీచేస్తారు. ఒకరికి ఒక సిఫార్సు లేఖను 6(ఆరు)గురికి మించకుండా స్వీకరిస్తారు. ఇదిలా ఉండగా ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను శనివారంకూడా స్వీకరించి ఆదివారం రోజు దర్శనాలు కల్పిస్తారు. ఇప్పటివరకు శుక్ర, శనివారాల్లో దర్శనాలు పూర్తిగా రద్దుచేశారు. అయితే ఇకపై శనివారం కూడా ఏపి రాష్ట్రప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు దర్శనాలు ఇవ్వనున్నారు. తిరుమలలో ప్రస్తుతానికి ఉన్న వసతి సౌకర్యాలను, ఇతర భక్తుల దర్శన సమయాలను దృష్టిలో ఉంచుకుని సుదీర్ఘంగా చర్చించిన అనంతరం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి ఈ మేరకు నిర్ణయంతీసుకున్నారు. ఈ మార్పులనుభక్తులు దృష్టిలో ఉంచుకుని టిటిడికి సహకరించాలని కోరింది.

# రాష్ట్రంలో తీవ్రతరం కానున్న వడగాడ్పులు

**విజయవాడ,మార్చి 17,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎండలు మంటపుట్టిస్తున్నాయి. పగటి పూట ఉష్ణోగ్రతలు వేగంగా పెరుగుతున్నాయి, ఎండ వేడి, తేమకు ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. మరో 3 రోజుల పాటు ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. తీవ్రమై ఎండలతో పాటు వడగాలులు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు ఇంటిపట్టునే ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.

# హస్తకళాకారులకు మార్కెట్ సౌకర్యానికి స్టాల్ ఇన్ మాల్

**విజయవాడ,మార్చి 17,ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామీణహస్తకళాకారులచే తయారు చేయబడిన ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించి ఉపాధి అవకాశలు మెరుగు పరచాలనే ఉద్దేశంతో స్టాల్ ఇన్ మాల్స్ ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని నాబార్డ్ జనరల్ మేనేజర్ డా. కెవిఎస్ ప్రసాద్ తెలిపారు. నాబార్డ్ ఆర్థిక సహాయంతో నేస్తం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పివిపి మాల్‌లో నిర్వహించిన స్టాల్ ఇన్ మాల్ ప్రదర్శన అమ్మకాల ముగింపు కార్యక్రమానికి నాబార్డ్ జనరల్ మేనేజర్ డా. కెవిఎస్ ప్రసాద్ ముఖ్య అతిధిగా హాజరై స్టాల్స్ ద్వారా అమ్మకాలు నిర్వహించిన హస్తకళాకారులకు ప్రసంశాపత్రాలు జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా నాబార్డ్ జనరల్ మేనేజర్ మాట్లాడుతూనాబార్డ్‌ద్వారాస్వయంసహాయక సంఘాల మహిళలు, యువతకు హస్తకళా ఉత్ప త్తులపై శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. కళా నైపుణ్యంతో తయారుచేసినఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించాలానేలక్ష్యంతోస్టాల్‌ఇన్ మాల్స్ ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# స్కాంలపై విచారణ జరుపుతాం

>> పేదల భూములను అక్రమించుకున్న మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ కడప జిల్లాల్లో జగన్ రెడ్డి బంధువుల భూ దందా..దాదాపు 400 ఎకరాలకు పైగా అక్రమణలు వైజాగ్‌లో జగన్ రెడ్డి అండతో రెచ్చిపోయిన విజయసాయిరెడ్డి.... పెద్ద ఎత్తున ప్రభుత్వ, ప్రయివేట్ భూముల ఆక్రమణ, మాచర్లలో ప్రజల, ప్రభుత్వ భూములను చెరపట్టి వెయ్యి కోట్ల రూపాయలు నొక్కిన పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి అగ్రిగోల్డ్ భూములను కొట్టేసిన మాజీ మంత్రి జోగి రమేష్ ఇలా ఎక్కడ భూమి కనపడ్డా అంగుళం వదలకుండా కబ్జా పెట్టిన జగన్ రెడ్డి వీరి అరాచకానికి భీతిల్లి వైఎస్సార్సీని ఎన్నికల్లో మట్టి కరిపించిన ప్రజలు ప్రజలనుకూలంగా పాలిస్తున్న కూటమి ప్రభుత్వం రాగానే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ చట్టం రద్దు చేసామన్నారు. భూ సంబంధ సమస్యలన్నింటికి తగిన పరిష్కారం కబ్జాదారులను అరికట్టేందుకు భూ కబ్జా నిరోధక చట్టం అమలు చేసామని,ఆంధ్రప్రదేశ్ భూమి,పట్టాదార్ పాస్ బుక్స్ చట్టం, 1971 సవరణ బిల్లకు శాసనమండలిలోనూ ఆమోదం రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు,.భూ వివాదాలకు సంబంధించి అప్పిటేల్ అధారిటిగా డీఆర్వో స్థానంలో ఆర్డీవో ఈ బిల్లును గురువారమే శాసనసభలో సవరణ బిల్లుకు ఆమోదం సోమవారం శాసనమండలిలో ఆమోదం కోసం బిల్లును ప్రవేశపెట్టిన రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ గతంలోనూ అప్పిలేట్ అధారిటిగా ఆర్డీవోనే ఉండగా 2022లో చట్ట సవరణ చేసి డీఆర్వోను నియమించారు. అయితే డీఆర్వోలకు పనిభారం అధికంగా ఉండడంతో ఆలస్యమౌతున్న అప్పీళ్ల పరిష్కారం ఇప్పటి వరకు పెండింగ్ లో 4 వేలకు పైగా దరఖాస్తులు అప్పీళ్ల పరిష్కారానికి డీఆర్వోలకు ఆరు నెలల సమయం 3 నెలల కాలంలోనే అప్పీళ్లను పరిష్కరించనున్న ఆర్డీవోలు బౌగోళికంగా కూడా ప్రజలకు దగ్గరగా ఆర్డీవోలు ఉంటారన్నారు.

# ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు

>> లకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించారు. మాస్ కాపీయింగ్ వంటివి జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లూ చేశారు. తొలిసారి ఏడు పేపర్ల విధానంలో పరీక్షలు నిర్వహిస్తునాట్నరు.సామాన్యశాస్త్రంలో భౌతిక, రసాయనశాస్త్రాలు కలిపి ఒక పేపర్‌గా జీవశాస్త్రం మరో పేపర్‌గా ఎగ్జామ్ నిర్వహించనున్నారు ఈసారి రెగ్యులర్ విద్యార్థులతోపాటే సార్వత్రిక విద్యాపీఠం అభ్యర్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రశ్నపత్రం చదువుకునేందుకు అదనంగా 15 నిమిషాలు కేటాయించారు. క్యాలెండర్ ప్రకారం మార్చి 31న రంజాన్ పర్వదినంలో ఏమైనా మార్పులు చోటుచేసుకుంటే సాంఘిక శాస్త్రం పరీక్షలో మార్పు చేయనున్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకునేందుకు ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణ సదుపాయం కల్పించారు. పరీక్ష కేంద్రాల వద్దకు విద్యార్థులు, తల్లిదండ్రుల రాకతో సందడి వాతావరణం నెలకొంది.ఏపీలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా ఫస్ట్ లాంగ్వేజ్ పరీక్షలు తొలి రోజు ప్రశాంతంగా జరిగాయని పాఠశాల విద్య సంచాలకులు విజయ్ రామరాజు ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 6,27,277 మంది విద్యార్థులకు గానూ 6,16,451 మంది విద్యార్థులు హాజరు కాగా, 10,826 మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. 3,450 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు జరుగుతుండగా 1545 కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్లు తనిఖీ చేశారని తెలిపారు. ఈ నేపథ్యంలో కర్నూలు జిల్లాలో ఇద్దరు విద్యార్థులు కాపియింగ్ కు పాల్పడ్డారని, ఆ ఇద్దరిని డిబార్ చేసినట్లు పాఠశాల విద్య సంచాలకులు విజయ్ రామరాజు తెలిపారు.

# వేర్వేరు

>> లించి చర్యలు తీసుకుంటామన్నారు? ఉద్యోగులు ఎవ్వరిని కూటమి ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేయదని అనిత పేర్కొన్నారు. పరిపాలనలో భాగంగానే కొంత మంది పోలీసులను విఆర్‌లో ఉంచినట్లు చెప్పారు. అంతే కానీ వారిపై కక్ష సాధింపు కాదన్నారు. జూన్ 2024 నుంచి 199 మంది విఆర్‌లో ఉన్నట్లు తెలిపారు. పరిపాలన పరమైన కారణాలతో వేకెన్సీ రిజర్వ్ లోకి వెళ్లిన ఉద్యోగిపై విఆర్‌ను ఎత్తివేయగానే పెండింగ్‌లో ఉన్న వేతనం అంతా ఇస్తున్నట్లు అనిత స్పష్టంచేశారు. గత ప్రభుత్వం పెద్దఎత్తున పోలీసులను విఆర్‌లో ఉంచింది. విఆర్‌లో ఉన్న పోలీసులకు జీతం ఇవ్వలేదు. పోలీసులను విఆర్‌లో ఉంచితే గతంలో 50శాతం జీతం ఇచ్చే వారు. కక్షపూరితంగా వైఎస్సార్ ప్రభుత్వం పోలీసులను విఆర్‌కు పంపింది. కొందరు పోలీసులకు గత ప్రభుత్వం 3 నుంచి 4 ఏళ్ల జీతాలు ఆపింది. ఉద్యోగిపై విఆర్‌ను ఎత్తివేయగానే పెండింగ్ వేతనం ఇస్తున్నాం. వీఆర్‌లో ఉన్న పోలీసులకు వేతనం ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 18-03-2025, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
చవితి రా. 10.10
స్వాతి సా. 5.51
వర్జ్యం రా. 12.08-1.56
దు.ఉ. 8.47-9.35
2) రా. 11.16-12.04
శుభసమయం : ఉ. 7.00-8.00
రాహుకాలం – మ. 3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది.

**వృషభం:** కీలక నిర్ణయాలలో జాప్యం జరిగినా నిదానంగా తీసుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**మిథునం:** ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు.

**కర్కాటకం :** డబ్బు కోసం ఇబ్బందులు ఎదురైన సకాలంలో అందుతాయి. రుణ వత్తుడులు ఎదురై చికాకులు పెడతాయి.

**సింహం:** కుటుంబసమస్యలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. మానసిక ప్రశాంతత పొందుతారు.

**కన్య :** సన్నిహితుల నుంచి ఆర్థిక లాభం పొందుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు.

**తుల :** రుణాలు తీరి ఊరట చెందుతారు. మాటల చాతుర్యంతో అందర్నీ ఆకట్టుకుంటారు. వస్తులాభం.

**వృశ్చికం**ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది. రుణవత్తిడులు తొలగుతాయి. ఆకస్మిక ధనలాభం.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. కీలక నిర్ణయాలు సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**మకరం:** దూరప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలు.

**కుంభం:** బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. పుణ్యక్షేత్రాల సందర్శనం.

**మీనం :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. మానసిక అశాంతి ఏర్పడుతుంది.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నిబంధనలు ఉల్లంఘించి,, మాటతప్పి ఆలయం ఎదుట నిరసన

## స్వామీజీలు, బివైసి అధ్యక్షుడిని తిరుపతికి పంపిన పోలీసులు



తిరుమల ఆలయం ఎదుట ధర్నా చేస్తున్న స్వాములు

**తిరుమల,మార్చి 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల ఆలయ పవిత్రతను కాపాడాలని, పుణ్యక్షేత్రంలో న్యాయం,ధర్మం ఉండాలని, తిరుపతిలో హిందూ సనాతన ధర్మానికి వ్యతిరేకంగా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టరాదని హిందూసంఘాల స్వాములు, బివైసి అధ్యక్షుడు రామచంద్రయాదవ్ చేపట్టిన నిరసన కొండపై రసాభసగా మారింది. తిరుమలలో ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయరాదని, నిరసనలు తెలియజేయరాదని ముందుగానే తిరుమల పోలీసులు స్వాములు, బివైసి అధ్యక్షుడికి నోటీసులు ఇచ్చారు. ఆ మేరకు తామంతా శాంతియుతంగా తిరుమలకు వచ్చి ఆలయం ముందు పూజలు జరుపుకుని, ఆ తరువాత క్యూలైన్లోవెళ్లి దేవునికి తమ ఆవేదన విన్నవించి దర్శనం చేసుకుంటామని హామీ ఇచ్చారు. అందుకు అనుగుణంగా తిరుమల పోలీసులు కూడా స్వాములు, బివైసి అధ్యక్షుడి పాదయాత్రకు అనుమతించి, వారికి తగిన భద్రత కల్పించారు. తిరుమలకు వచ్చిన పెద్దసంఖ్యలో స్వాములు, శ్రీనివాసానందసరస్వతిస్వామి, రామచంద్రయాదవ్ ఆలయం ముందు నిరసనలు తెలియజేశారు. అంతటితో ఆగకుండా పాపప్రక్షాళన చేయమని, రాజకీయాలకు అంతంలేకుండాపోతోందని, వ్యాపారాలు చేస్తున్నారని, తదితర డిమాండ్లతో ఆలయంముందే రభసచేశారు. దీంతో తిరుమల అదనపుఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్, పోలీసులు, విజిలెన్స్‌సిబ్బంది సహకారంతో వారందరినీ అదుపులోకితీసుకుని బస్సుల్లో తిరుపతికి తరలించారు. అయితే స్వాములు,బివైసి రామచంద్రయాదవ్ ఇచ్చిన మాట తప్పడంతోనే ఇలా చేయాల్సి వచ్చిందని పవిత్రతకు భంగం కలిగిస్తే వారిని కట్టడిచేయాల్సి వచ్చిందని పోలీసులు వివరణ ఇచ్చారు. అందరినీ తిరుపతికి తరలించడంతో కొండపై పరిస్థితి శాంతించింది.

# రాష్ట్రంలో రైల్వే అకౌంట్స్ అధికారుల బదలీలు

## గుంతకల్లు సీనియర్ డిఎఫ్ఎంగా వై సందీప్

## విజయవాడకు పివి రామిరెడ్డి

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే విజయవాడ,గుంతకల్లు డివిజన్‌లలో పనిచేస్తున్న ఐఆర్ఏఎస్ అకౌంట్స్ విభాగం ఉన్నతాధికారులను బదలీలు చేస్తూ సోమవారం సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం గుంతకల్లు రైల్వే డివిజన్‌లో సీనియర్ డిఎఫ్ఎంగా పనిచేస్తున్న పగడాల వి రామిరెడ్డిని విజయవాడ సీనియర్ డిఎఫ్ఎంగా బదిలీ చేయగా ఆయన స్థానంలో ప్రస్తుతం విజయవాడ సీనియర్ డిఎఫ్ఎంగా పనిచేస్తున్న వై సందీప్‌ను నియమించారు.

# ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్రీడా పోటీలు

>> మంత్రులు వంగలపూడి అనిత, సంధ్యారాణి తమ పేర్లను నమోదు చేసుకున్నారు. టెన్నికాయిట్ టగ్ ఆఫ్ వార్, షటిల్ బ్యాట్మింటన్‌లో మంత్రి సవిత పాల్గొంటారు. క్యారమ్స్‌లో ఎమ్మెల్యేలు పరిటాల సునీత, గౌరు చరితారెడ్డి గౌతు శిరీష పాల్గొంటారు. వైఎస్సార్సీ ఎమ్మెల్సీలు టి.మాధవరావు , రవీంద్రనాథ్ 100 మీటర్ల పరుగు పందెం త్రోబాల్‌లో పేర్లను నమోదు చేసుకున్నారు. 100 మీటర్ల పరుగు పందెంలో టిడిపి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఎమ్మెల్యే భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి బిజెపి ఎమ్మెల్యే పార్థసారథి పాల్గొంటారు. పోటీలకు విజయవాడలోని ఐజిఎంసి స్టేడియం డిఆర్ఆర్ఎంసి ఇండోర్ స్టేడియాలను సిద్ధం చేస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు క్రీడా సాంస్కృతిక పోటీల్లో పాల్గొని సరదాగా గడిపేవారు. చివరిగా సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి సారథ్యంలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియం వేదికగా ఈ పోటీలు నిర్వహించారు.తిరిగి ఆంధ్రాలో మళ్లీ ఇప్పుడు ముఖ్యమంత్రి సారథ్యంలో క్రీడా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు

>> ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు పచ్చజెండా, పలు సంస్థలకు భూకేటాయింపులకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది

వైఎస్ఆర్ తాడిగడప పురపాలిక పేరును తాడిగడపగా మారుస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సిఎం కార్యాలయంలో ముగ్గురు ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్ల పోస్టులకు ఆమోదం తెలిపింది.వైఎస్సార్ తాడిగడప పేరును తాడిగడప మున్సిపాలిటీగా మార్చుతూ కేబినెట్‌లో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఎపి టీచర్స్ ట్రాన్స్‌ఫర్స్ రెగ్యులేషన్ యాక్ట్ 2025 బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సిఆర్‌డిఎ ఆథారిటీలో అమోదించిన 37,702 కోట్ల టెండర్లకు గానూ పనులు చేపట్టేందుకు కేబినెట్ అమోదం తెలిపింది. కేబినెట్ అమోదంతో టెండర్లు దక్కించుకున్న సంస్థలకు సిఆర్‌డిఎ లెటర్ ఆఫ్ అగ్రిమెంట్లను ప్రభుత్వం జారీ చేసింది.

ప్రస్తుతం సిఆర్‌డిఎ చేపట్టనున్న రూ.22,607 కోట్ల విలువైన 22 పనులకు సంబంధించి కేబినెట్ ఈ సమావేశంలో ఆమోదం తెలిపింది. అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చేపట్టిన రూ.15081 కోట్ల విలువైన 37 పనులకు మంత్రిమండలి అనుమతించింది. 4వ ఎస్ఐపీబీ మీటింగ్ అమోదం తెలిపిన అంశాలపై కేబినెట్లో చర్చ అనంతరం వాటికి అమోదం తెలిపింది.. 10 సంస్థల ద్వారా వచ్చే రూ. 1,21,659 కోట్ల పెట్టుబడులకు ఆమోదించింది. ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్ నెల్లూరు జిల్లా నాయుడుపేట రూ.1,742 కోట్ల పెట్టుబడులకు అమోదం తెలిపింది..దాల్మియా సిమెంట్ సంస్థ కడప జిల్లాలో రూ.2,883 కోట్ల పెట్టుబడులకు మంత్రి మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. లులూ గ్లోబల్ ఇంటర్నేషనల్ సంస్థ విశాఖపట్నం నగరంలో రూ. 1,500 కోట్ల పెట్టుబడులతో ఇంటర్నేషనల్ కన్వెషన్ సెంటర్ ఏర్పాటుకు అమోదించింది.సత్యవీడు రిజర్వ్ ఇన్ఫ్రాసిటీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ శ్రీసిటీలో, రూ. 25,000 కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ రూ.58,469 కోట్ల పెట్టుబడులకు అమోదించనుంది. బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ రూ.1,175 కోట్లు పెట్టుబడులకు అమోదం తెలపనుంది. ఏపీ ఎన్జీఈఎల్ హరిత్ అమ్రిత్ లిమిటెడ్ కంపెనీ అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో రూ.22,000 కోట్ల పెట్టుబడులకు మంత్రి మండలి గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. ఆస్తా గ్రీన్ ఎనర్జీ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ. అన్నమయ్య, కడప జిల్లాల్లో రూ.8,240 కోట్లు పెట్టుబడులకు కేబినెట్ అమోదం తెలపనుంది. మేఫెయిర్ బీచ్ రిసార్ట్స్, కన్వెన్షన్ సంస్థ రూ. 400 కోట్ల పెట్టుబడులకు అమోదించనుంది. ఒబేరేయ్ విలాస్ రిసార్ట్ రూ. 250 కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. ఈ పెట్టుబడుల ద్వారా 80 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. నెల రోజుల్లో రాష్ట్రంలో ఐదు చోట్ల 5 రతన్ టాటా ఇన్నోవేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసేలా మంత్రి మండలి నిర్ణయం తీసుకోంది. ఉపాధ్యాయుల ట్రాన్స్‌ఫర్లకు సంబంధించిన సవరణ బిల్లుకు కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే ఈ సమావేశంలో వైఎస్ఆర్ జిల్లా పేరు మార్పుపై చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై వైఎస్ఆర్ కడపగా జిల్లా పేరు మార్చాలని నిర్ణయించింది. దీంతో ఇకపై వైఎస్ఆర్ జిల్లాను వైఎస్ఆర్ కడప జిల్లాగా పరిగణించనున్నారు. గతంలో వైఎస్ఆర్ కడప జిల్లా పేరు ఉండేది. అయితే గత వైఎస్సార్సీ ప్రభుత్వం జిల్లా పేరులోని కడప తొలగించింది. దీంతో నాటి నుంచి వైఎస్ఆర్ జిల్లాగా వ్యవహరిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రెండుపర్యాయాలు ముఖ్యమంత్రిగా డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పని చేశారు. అయితే రెండోసారి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 2009,సెప్టెంబర్ 2వ తేదీన హెలికాప్టరు దుర్ఘటనలో ఆయన మరణించారు. ఈ నేపథ్యంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం.. వైఎస్ రాజశేఖరరెడ్డి సొంత జిల్లా అయిన కడప జిల్లా పేరును వైఎస్ఆర్ కడప జిల్లాగా మారుస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్సీ అధినేత వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చారు. దీంతో ప్రభుత్వం చేపట్టిన పథకాలకే కాదు.. పలు సంస్థలకు సైతం వైఎస్ఆర్ పేరు పెట్టారు. ఆ క్రమంలో వైఎస్ఆర్ కడప జిల్లా పేరును మార్చారు. అందులోని కడపను తీసి వేశారు. దీంతో వైఎస్ఆర్ జిల్లాగా మారింది. అయితే కూటమి ప్రభుత్వం కేబినెట్‌లో ఈ విషయంపై విస్తృతంగా చర్చించింది. వైఎస్ఆర్ గౌరవానికి మాత్రం భంగం కలుగకుండా కడప జిల్లాకు ఆయనపేరును కొనసాగిస్తునే జిల్లా పేరులో కడపను చేర్చింది. కేవలం వైఎస్ఆర్ పేరుమాత్రమేఉంచడంపై సమావేశంలో పలువురు మంత్రులు ప్రస్తావించారు.దీంతో సీఎం చంద్రబాబు జిల్లాను గతంలో మాదిరిగా వైఎస్ఆర్ కడప జిల్లాగా మారుద్దామనడంతో అందుకు కేబినేట్ ఆమోదం తెలిపింది.

వార్త

మన ఆలోచనలు నాణ్యమైనవైతే మన మానసిక ఆరోగ్యం చక్కగా ఉంటుంది.

-షేక్‌స్పియర్

# వేసవి ప్రతాపం

దేశంలో పలు చోట్ల సగటు పగటి ఉష్ణోగ్రతలు చూస్తే తట్టుకోలేని విధంగా ఉండి భగభగలు మొదలయ్యాయి. తెల్లవారుఝాము నుంచే వేడిగాలులు విపరీతంగా వీస్తున్నాయి. జనం ఉక్కపోతకు ఇబ్బందిపడుతున్నారు. దాదాపు అన్ని ప్రధాన నగరాల్లోనూ వేసవి తీవ్రత హెచ్చుగానే ఉంది. అన్ని నగరాల్లోనూ రోడ్లు నిర్మానుష్యంగా ఉండటానికి కారణం ముందుగా వచ్చిన ఎండలు. ఆదివారం నుంచి ఎండల తీవ్రత పెరిగింది. చాలా ప్రాంతాల్లో 42 డిగ్రీల సెలియస్ కన్నా ఎక్కువ ఉష్ణోగ్రత నమోదవుతుందని వాతావరణ శాఖ ముందే హెచ్చరించింది. కాలం కాని కాలం అని కాదుగాని గత యేడాది ఇదే నెలలో ఉష్ణోగ్రతలు ఏస్థాయిలో ఉన్నాయో పోల్చిచూసుకుంటే ఈసారి గ్రీష్మతాపంముందే ప్రవేశించింది. నిద్ర లేచే సరికే ఉష్ణతాపం శరీరాన్ని తాకుతోంది. ఉదయం 8 గంటలు దాటితే బయటకు వెళ్లే ఛాన్స్ కనపడటం లేదు. మానవాళికి ఈ యేడాది ఎండాకాలం తిప్పలేతిప్పలు. మూగజీవాలు సైతం ఎండలకు బెదురుతున్నాయి. దోమల నుండి కాపాడడానికో, శీతాకాలం చలి నుండో కాపాడటానికో పశువులపై పెద్దపెద్ద దుప్పట్లు కప్పడాన్ని గ్రామ సీమల్లో గమనిస్తుంటాము. కాని ఎండ ధాటి నుంచి కాపాడడానికి మూగజీవులకు ప్రత్యామ్నాయం లేదు. సేద తీరేందుకు పశువులు చెట్ల చెంతన చేరుతున్నా వాటికి తగిన ఊరట లేక విలవిల్లాడుతున్నాయి. ఉదయాన్నే మేతకు వెళ్లిన ఆ మందల్ని గమనిస్తే గత మూడు రోజులుగా ఎండలకు ఉపశమనం దక్కక వగరుస్తూ ఇంటి దారిపడుతున్నాయి. ఎండల తీవ్రత గురించి వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు తాజా హెచ్చరికలను అందచేస్తూనే ఉంది. కానీ రోహిణీకార్తె ఇప్పుడప్పుడే కాదుగా, అనే ధోరణిలో జనం రోడ్డు మీదకు వచ్చేస్తున్నారు. దాంతో చాలామంది ఉడుకు జ్వరాలతో బాధపడుతున్నారు. తెలుగు రాష్ట్రా లలో ఇప్పటికే 49 డిగ్రీల పైబడి ఉష్ణోగ్రత పెరిగిపోయింది. కొన్ని జిల్లా ల్లో వడగాలలు వీచుతున్నాయని సమాచారం. హైదరా బాద్‌లో అటు ఆంధ్రప్రదేశ్‌లో వీస్తున్న వడగాలుల పట్ల జనం ఆందోళన పడ్తున్నారు. ఈ నెల 21 నుంచి 24 వరకు తెలంగాణలో ఓ మాదిరి వానలు పడతాయని భవిష్యత్ వర్ణచిత్రాన్ని వాతావరణశాఖ పేర్కొంది. అయినా ఈ లోగా వచ్చే వడగాలులను తట్టుకోవడమెలా? అనే ఆలోచనలో జనం ఇంటిబయటకు రాకుండా ఇంట్లోనే కాలక్షేపం చేస్తున్నారు. గరిష్ట ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్నాయనే పరిస్థితి వలన తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిప్పులకొలిమి వాతావరణ కన్పిస్తోంది. రానున్న మూడు రోజుల్లో ఎండల తీవ్రత, వడగాల్పుల సంకేతాలు జనాన్ని బిక్కుబిక్కుమనే పరిస్థితిలోకి నెట్టి వేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రజానీకం అనారోగ్యాన్ని ఆహ్వానించకుండా అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే 1901 తర్వాత అత్యంత వేడిమిగల మాసంగా ఈ యేడాది ఫిబ్రవరి నెలను గుర్తించారు. ఇలాంటి కారణాలతో ఆయారాష్ట్రాలలో ఎండల తీవ్రతకు ఎండిపోయిన పంటల వివరాలను వ్యవసాయశాఖ రూపొందిస్తున్నా వాటివలన ఎలాంటి పరిహారమూ దక్కే పరిస్థితి ఉండదు. శివరాత్రి వచ్చిందనగానే శీతాకాలం వెళ్లి ఎండాకాలం వచ్చిందనే సంకేతాలు చెప్పుకుంటాము. అయితే ముందస్తు వేసవిలో భూగర్భజలాలు ఎండిపోయాయి. మార్చిలోనే వేసవి ప్రతాపం చూపెడుతుండడంతో కీలక దశలో ఉన్న పలు పంటలు మీద ప్రభావం పడింది. బావులు, బోర్లు, చెరువులు ఎండిపోయాయి. యాసంగి పంటలపై వేసవి ప్రతాపంవల్ల దిగుబడులు తగ్గుతాయని రైతాంగంలో ఆందోళన బయలుదేరింది. తెలంగాణలో దాదాపు 30లక్షల బోర్లు ఎండిపోయాయని అంచనా. ఆదిలాబాద్‌లో సాధారణ ఉష్ణోగ్రత 40.8 డిగ్రీల సెల్సియస్ మేరకు నమోదైంది. హైదరాబాద్‌లో గాలిలో తేమ 24శాతానికి పడిపోయింది. దాంతో జనం ఉక్కపోతకు గురయ్యారు. కొన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రతలు బాగా పెరుగుతాయనే అంచనాతో ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలు జారీచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో చాలాకేంద్రాల్లో ఆది,సోమ వారాల్లో 42డిగ్రీల ఉష్ణోగ్రతను దాటి నమోదయింది. అనకాపల్లి జిల్లా నాతవరంలో ఆదివారం అత్యధికంగా 42.1 డిగ్రీల ఉష్ణోగ్రతకు చేరుకోగా, రాష్ట్రంలోని 20 మండలాల్లో ప్రధానంగా ఉత్తరాంధ్ర ప్రాంతంలో తీవ్ర వడగాల్పులు వీచాయి. అంటే సాధారణ స్థాయి కన్నా 2,3డిగ్రీలు ఎక్కువే. ఎల్‌నినో పరిస్థితుల రీత్యా సముద్ర ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో భవిష్యత్ రోజుల్లో ఎండ, వడగాల్పులు తీవ్రత వేధిస్తుందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎల్‌నిలో కారణంగా గత యేడాదికన్నా ఈ యేడాది వేసవికాలం 'వేడిమి' కాలంగా మారుతుంది. వర్షపాతం బాగాతగ్గి వేసవి ఉష్ణోగ్రతలను పెంచుతుంది. దక్షిణ భారతదేశంలో వర్షాలు బాగా తగ్గిపంటలు, నీటి వనరుల మీదప్రభావం చూపిస్తుంది. తీవ్ర వేసవి ప్రభావంవలన పిల్లలు వృద్ధులు ఇంట్లోంచి బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఉత్తరభారత దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. ప్రజలు మధ్యాహ్నం వేళల్లో బయటికి తిరగవద్దని, నీళ్ల అధికంగా తాగాలని వైద్యులు సూచిస్తున్నారు. మార్చి20 వరకు ఉత్తర తెలంగాణలో వడగాల్పుల స్థాయి తీవ్రత హెచ్చుగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఆయా ప్రాంతాలలో మధ్యాహ్నం 11గంటల నుంచి 3.30వరకు బహిరంగ ప్రదేశాల్లో జనసంచారంకూడదని సూచిస్తోంది. మార్చి 21నాటికి అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశముంది. ఆ తర్వాత వచ్చే వడగాలులను తట్టుకునేందుకు వీలుగా ప్రజలు సిద్ధం కావాల్సిన అవసరముంది.

పుస్తకాలు అనే దీపాల వెలుగులోనే మనో మాలిన్యం అనే చీకటి తొలగిపోతుంది.



అంబేద్కర్

ప్రతి వ్యక్తి తన కోర్కెలు, అనుభూతులు నిష్పత్తినిబట్టి బీదవారుగాని, ధనవంతులుగాని అవుతారు.



జాన్సన్

# ప్రజావాక్కు



## దుర్భాషలాడటం మానుకోవాలి

గతఆంధ్రప్రదేశ్‌వై.ఎస్.ఆర్.సి.పి.ప్రభుత్వంలోని కొందరు మంత్రులు, లెజిస్లేటర్లు అసెంబ్లీలోనూ, బయట ప్రతిపక్ష నాయకులను దుర్భాషలతోఅమితంగా దూషించడం టీవిల్లో చూసాం.పేపర్లలో చదివాం.ఇప్పుడు అవే అవమానకరమైన మాటలు తెలంగాణాలోనూ వినిపిస్తున్నాయి. కె.సి.ఆర్. రేవంత్‌రెడ్డి అనరాని మాటలు అన్నారని, దానికి అదేస్వరంతో అటువంటి భాషతోనేబదులిచ్చారని వార్తలు వచ్చాయి. అన్ పార్లమెంటరీ పదాల లిస్టును తయారు చేసి వాటిని ఎట్టి పరిస్తుతులలోనూ చట్ట సభలలోనూ, బయట మాట్లాడకూడని ఓ నిర్ణయం తీసుకుంది. ఎవరికి గుర్తుంది? గుర్తున్నా అసభ్యపు మాటలు మాట్లాడకుండా ఉంటున్నారా? సభ్యసమాజం మాత్రంసిగ్గుతో తలదించుకుంటోంది. దుర్భాషలాడటం మానుకోవాలి.

-ఎన్. రామలక్ష్మి సికింద్రాబాద్

## బెలూచిస్థాన్‌పై పాకిస్థాన్ కన్ను

పాకిస్థాన్ ఆర్మీ పైన బెలూచి లిబరేషన్ ఆర్మీ చేసే పోరాటం, అసమానతలు అభివృద్ధికి దూరంగా ఉంచడం వల్ల పుట్టిన ఉద్యమంగా అర్థం చేసుకోవాలి. విలువైన అపురూపమైన ఖనిజ సంపదకు నిలయం అయిన ఈ బెలూచిస్తాన్ ప్రాంతం పైనపాకిస్థాన్ ప్రభుత్వం కావాలనే అభివృద్ధికి దూరంగా ఉంచి అక్కడివిలువైన సంపదను మాత్రం వాడుకుంటూఉంది. ఇది అక్కడి ప్రజలలో కోపానికికారణమైంది. మనం ఇదేతరహా విధానాన్ని ప్రపంచంలోని చాలా ఉద్యమాల్లో చూడొచ్చు. సమాన అభివృద్ధితోనే సమగ్ర అభివృద్ధి సాధ్యం అనే నానుడిని పాకిస్థాన్ అర్థం చేసుకోవాలి.

-భారత అవినాష్, జనగామ

## ఎయిర్‌పోర్టుకు కోమరంభీమ్ నామకరణం

ఎన్నో ఏళ్లుగా ఆదిలాబాద్ జిల్లావాసుల ఆకాంక్షల మేరకు ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలో విమానాశ్రయం నిర్మించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవడం హర్షించదగ్గ విషయం. దీనివలన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి చెందుతుంది.దేశ,అంతర్జాతీయ నాయకులపేర్లతో ఎయిర్ పోర్టులు నిర్మించడం జరుగుతుంది. కావున ఆదిలాబాద్‌లో నిర్మించే ఎయిర్ పోర్ట్‌కు గిరిజన యోధుడు కొమురం భీమ్ ఎయిర్ పోర్ట్ గా నామకరణం చేయాలి.

-ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్

## సెకి విద్యుత్ కొనుగోలు ఒప్పందం!

రాష్ట్రంలో గత వైకాపా ప్రభుత్వం 2021వ సంవత్సరంలో సెకి సంస్థతో చేసుకున్న సోలార్ విద్యుత్ కొనుగోలు ఒప్పందంపై తెలుగుదేశం పార్టీ పిల్లిమొగ్గలు వేస్తున్న వైనం విస్తుగొల్పుతోంది.ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒప్పందాన్ని రద్దు చేసుకోలేమని అది ప్రభుత్వ విశ్వసనీయతకు భంగకరం అవుతుందని చట్టసభలో సెలవు ఇచ్చారు. ఇదే తెలుగుదేశం పార్టీ ఒప్పందంప్రకారం విద్యుత్ కొనుగోలు ధర అధికంగా ఉందని, అందువల్ల రాష్ట్ర ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఒప్పందానికి వ్యతిరేకంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.విద్యుత్ కొనుగోలు ధరఅధికంగా ఉన్నమాట నిజం. ఒప్పందం అమలు జరిగితే రాష్ట్ర ప్రజలపై ఒక లక్ష పదివేల కోట్ల రూపాయల అదనపు భారం పడుతుంది. తెలుగుదేశం పార్టీ కోర్టుకి పోయింది కూడా ఇదే అంశంపై! కోర్టులో కేసు ఇంకా పరిష్కారంకాలేదు.ఇక్కడ సెకిసంస్థ కేంద్రప్రభుత్వ సంస్థ మాత్రమే.అది ఏ విదేశీ సంస్థో అయితే చంద్రబాబు గారు చెప్పినట్లు ప్రభుత్వ విశ్వసనీయత ప్రశ్నార్థకం అవుతుంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## జ్ఞానానికి ప్రాముఖ్యమిద్దాం

పాఠశాలల్లో కుల మత బేధాలను చూపొద్దు. విద్య అందరి హక్కు. జ్ఞానానికి ప్రాధాన్యత ఇవ్వాలి అంటూనే ఉద్యోగాల్లో మాత్రంకులం కండిషన్స్ పెట్టడం ఎందుకు? జ్ఞానాన్ని దృష్టిలో ఉంచకోకుండా కేటగిరీ బట్టి ఉద్యోగలిస్తున్న రోజులివి జ్ఞానానికి ప్రాముఖ్యం ఇచ్చి అసమానత్వంను నిర్మూలించిన పృుడే విద్యార్థుల చదువుకి తగ్గప్రతిఫలం లభిస్తుంది న్యాయం గెలుస్తుంది.

-కాల్వ నిఖిత, సిద్ధిపేట

## తూకాలలో మోసాలు ఆగేదెలా

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలలోని కూరగాయల మార్కెట్లు, రోడ్ల వెంబడి అమ్మే కూరగాయల మార్కెట్,చేపల మార్కెట్, చికెన్,మటన్ విక్రయించే షాపులలో తూకంలలో భారీ మోసాలు జరుగుతున్నాయి.దీని వల్ల వినియోగదారులు తీవ్రంగా మోసపోతున్నారు.ఒక కిలోకూరగాయలు కొన్న ఎనిమిది వందల గ్రాములు వస్తున్నాయి.వారు పెట్టె తూకం బాట్లు కిలో వుండడం లేదు.ఎలెక్ట్రానిక్స్ కాంటాలో కూడా మోసం చేయడం జరుగుతుంది.సంబధిత అధికారులు మామూళ్ల మత్తు లో పడి వారిమీద చర్యలు తీసుకోవడం లేదు..

-కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# రాజధానికి 'రక్షణ' అవసరం

**ప్రస్తుతం అమరావతికి రక్షణ కల్పించవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం చేతిలోఉంది. చెన్నై నుంచి కర్నూలుకు, కర్నూలు నుంచి హైదరాబాద్‌కు, హైదరాబాద్ నుంచి అమరావతికి, అమరావతి నుంచి మూడు రాజధానుల పేరుతో విశాఖపట్నం,విశాఖపట్నం నుంచి మళ్లీ అమరావతి అంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని పరిస్థితి డోలాయమానంలో కొట్టుమిట్టాడుతుంది. ఈ పరిణామాలన్నీ పరిగణనలోకి తీసుకుని పార్లమెంటు ఉభయ సభల మద్దతుతో అమరావతి రాజధానిని రాష్ట్రానికి శాశ్వత రాజధానిగా గుర్తించి, భవిష్యత్తులో రాజధాని మార్చాలంటే కచ్చితంగాపార్లమెంటు ఉభయ సభల మద్దతు అవసరం అనేటట్లు కేంద్ర ప్రభుత్వం గెజిట్ తెస్తేనే అమరావతికి రక్షణ ఏర్పడుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు.**

కైలసాని శివప్రసాద్

విభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నూతన రాజధాని నిర్మించే బృహత్తర అవకాశం రావడాన్ని 2014 లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సవాలుగా స్వీకరించారనడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రపంచంలోని ప్రముఖ అయిదు నగరాలలో అమరావతిని ఒకటిగా నిలపాలనే బృహత్తర సంకల్పంతో చంద్రబాబు నాయుడు రాజధాని నిర్మాణానికి కంకణం కట్టుకున్నట్లు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖామాత్యులు నారాయణ ఇటీవల వెల్లడించడం గమనార్హం. రాజధాని కొరకు దేశంలో ఎక్కడా జరగని విధంగా స్థానిక రైతులనుంచి నామ మాత్రపు వ్యతిరేఖత కూడా లేకుండా 34వేల ఎకరాల సారవంతమైన భూమి లాండ్ పూలింగ్ ద్వారా రాష్ట్రప్రభుత్వం అప్పట్లో సేకరించడం విశేషం. చంద్రబాబు నాయుడిపై ఉన్న ఆచంచలమైన విశ్వాసంతోనే సంవత్సరానికి మూడు పంటలు పండే వేల ఎకరాల భూమిని రైతులు రాజధాని కొరకు స్వచ్ఛందంగా ఇచ్చారనడంలో ఎటువంటి సందేహం లేదు. రాజధాని కొరకు భూమిని సేకరించిన వెంటనే ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికారసంస్థ (ఏ.పి.సి.ఆర్.డి.ఎ)ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సి.ఆర్.డి.ఎకు భూసేకరణ, రాజధాని నిర్మాణపు బాధ్యతలతో పాటూ రాజధాని పరిధిలో విస్తృతమైన అధికారాలు కల్పిస్తూ ప్రత్యేక చట్టంప్రభుత్వం రూపొందించింది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సమాన దూరంలో మధ్యస్తంగా ఉండే యన్.టి.ఆర్, కృష్ణా, గుంటూరు, ఏలూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలకు చెందిన 58మండలాలు,3 మున్సిపల్ కార్పొరేషన్లు,10 మున్సిపాలిటీలు, 1006 గ్రామ పంచాయితీలలోని 8603 చదరపు కిలోమీటర్లను సి.ఆర్.డి.ఎ పరిధిలోకి ప్రభుత్వం తీసుకువచ్చింది. అందులో 217.23 చదరపు కిలోమీటర్ల అమరావతి రాజధాని ఉండడం గమనార్హం. భూసేకరణ కార్యక్రమం పూర్తి అయిన వెంటనే రాజధాని నిర్మాణపు నమూనా పరిశీలన కొరకు చంద్రబాబు నాయుడు అనేక దేశ రాజధానులు స్వయంగా సందర్శించారు. అమరావతి రాజధాని నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకరంగా భావించిన అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు భవన నిర్మాణపు నమూనాను సింగపూర్ ప్రభుత్వ ఆధ్వర్యంలో రూపకల్పన చేయించారు. రాజధాని నిర్మాణపు నమూనా అధికారికంగా ఆమోదం పొందిన తరువాత 2015 అక్టోబర్ 22 విజయదశమి రోజున ఉద్దండరాయునిపాలెంలో దేశ ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా అమరావతి రాజధాని శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహింపబడింది. ఆంధ్రప్రదేశ్ తాత్కాలిక పరిపాలన, శాసనసభ, శాసనమండలి భవనాలకు 2016జనవరిలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంఖుస్థాపన చేశారు.2017 జూలై 1నుంచి రాష్ట్రముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు పాలన ప్రారంభించడం జరిగింది. శాసనసభ, శాసనమండలి సమావేశాల నిర్వహణ కూడా అక్కడినుంచే ప్రారంభింపబడ్డాయి. సచివాలయం, అసెంబ్లీ, రాష్ట్ర హెచ్.ఒ.డిలలో విధులు నిర్వహిస్తూ హైదరాబాద్‌తో దశాబ్దాల అనుబంధాన్ని ఏర్పరచుకున్న ప్రభుత్వ ఉద్యోగులు ఎటువంటి అవాంతరాలు సృష్టించకుండా అమరావతి రాజధాని ప్రాంతానికి వచ్చి స్థిరపడ్డారు. దేవాదాయ శాఖ, ఏపీఐఐసి లాంటి అనేకశాఖల రాష్ట్ర ప్రధాన కార్యాలయాలకు సొంత భవన నిర్మాణాలు పూర్తయ్యాయి.ఆ శాఖల అధికారిక కార్యకలాపాలన్నీ ఆ భవనాల నుంచే ప్రారంభమయ్యాయి. 2019 ఫిబ్రవరి 3న దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీం కోర్టు అప్పటి ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ హై కోర్టు భవనాలు కూడా ప్రారంభింపబడ్డాయి. అదేసమయంలో న్యాయమూర్తులు, మంత్రులు, శాసనసభ్యులు. ఉన్నతాధికారుల వేలాది నివాస వసతుల భవన నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. ఈ భవనాలన్నీ నిర్మాణపు చివరి దశకు చేరుకున్న సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికలు రావడం ఆ 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం



కోల్పోయి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రావడం జరిగింది. జగన్ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే గతంలో చంద్రబాబు కోట్లాది రూపాయల ప్రజాధనంతో కరకట్టపై నిర్మించిన ప్రజావేదిక భవనాన్ని నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారనే నెపంతో అదే ప్రజాధనంతో నేలమట్టం చేశారు. కరకట్టపై ఉన్న అక్రమ కట్టడాలతో పాటూ రాష్ట్రంలో చెరువులు, కుంటలు ఇతర ప్రభుత్వ భూములలో నిర్మించిన అక్రమ కట్టడాలను కచ్చితంగా నేలమట్టం చేస్తారని జగన్ విశ్వసనీయతను గొప్పగా ఊహించుకొని ఓట్లేసి అధికారం అప్పగించిన రాష్ట్ర ప్రజలు భావించారు. కానీ ప్రజల ఆశలను జగన్ మోహన్ రెడ్డి అడియాశలు చేయడం గమనార్హం. అదేవిధంగా ప్రతిపక్ష నేత హోదాలో అసెంబ్లీ సాక్షి గా అమరావతి రాజధాని నిర్మాణానికి తన సంపూర్ణ మద్దతు తెలిపిన జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రాజధాని పై యూటర్న్ తీసుకుని మూడు రాజధానుల ముచ్చట ఎత్తుకోవడం యావత్ రాష్ట్ర ప్రజలను షాక్‌కు గురిచేసింది. జగన్ మోహన్ రెడ్డి చేసిన మూడు రాజధానుల ప్రకటన హైదరాబాద్‌తో సుదీర్ఘకాల బంధాన్ని, అనుబంధాన్ని వదులుకొని వచ్చి అప్పుడే రాజధాని ప్రాంతంలో స్థిరపడతున్న ప్రభుత్వ ఉద్యోగులకు కూడా నోట్లో పచ్చి వెలక్కాయ పడ్డట్లయింది. కానీ అయిదు సంవత్సరాల పాలనా కాలంలో మూడు రాజధాను లపై ఒక్క అడుగు కూడా సానుకూలంగా ముందుకు పడిన దాఖలాలు లేవు.గతంలో ప్రతి పక్ష నేత హోదాలో అసెంబ్లీ సాక్షిగా అమరావతి రాజధానికి జైకొట్టిన జగన్ అధికారం లోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి హోదాలో నై అనడానికి ఒక్కో పర్యాయం ఒక్కో కారణం చెప్పడం ఆశ్చర్యకరం. అయిదు సంవత్సరాల కాలంలో రాజధాని భూముల విషయంలో టిడిపి నేతలు చేసిన ఒక్క అక్రమం కూడా ఎందుకు రుజువు చేయలేక పోయారో వై.యస్.ఆర్.సి.పి నేతలకే తెలియాలి. అమరావతి కాదు, భ్రమరావతి అంటూ ఒకదశలో రాజధానిని కుల రాజధానిగా చిత్రీకరించేందుకు ఫ్యాన్ పార్టీ నేతలు విశ్వప్రయత్నాలు చేశారు. కొందరు వై.సి.పి నేతలైతే ఏకంగా రాజధాని ప్రాంతంలో చంద్రబాబు స్వీయ సామాజిక వర్గంవారు ఎక్కువగా ఉన్నారు. వారికి లబ్ధి చేకూర్చేందుకే చంద్రబాబు అక్కడ రాజధానికట్టాలని ప్రయత్నించారని వ్యాఖ్యలు చేశారు. అమరావతి ప్రాంతం రాజధాని నిర్మాణానికి ఏమాత్రం అనుకూలం కాదు, ఆప్రాంతమంతా మునక ప్రాంతం అని కూడా వై.సి.పి నేతలు వ్యాఖ్యానించారు.వాస్తవంగా అమరావతిప్రాంతం కొత్తగా పుట్టుకొచ్చింది కాదు. అక్కడ వేలాది కుటుంబాలు తరతరాలుగా స్థిరపడి ఉన్నాయి.వారిలో అనేక కుటుంబాల వారు పటిష్టమైన భారీ భవంతులు ఆప్రాంతంలో నిర్మించుకుని ఉన్నారు.నిజంగా అమరావతి మునక ప్రాంతమైతే వారి పరిస్థితిఏంది ? జగన్ మోహన్ రెడ్డితోపాటూ వై.సి.పి నేతలు అనేకమంది రాజధాని ప్రాంతంలో విలాసవంతమైన బంగ్లాలు,విల్లాలు సొంతంగా నిర్మించుకుని ఉన్నారు. అదేవిధంగా ఆప్రాంతాన్ని శాసన రాజధానిగా జగన్ ప్రకటించారు. దీని అర్థం ఏంది ? అమరావతి ప్రాంతంలో రాజధాని నిర్మించాలంటే లక్షలాది కోట్ల రూపాయల ఖర్చు అవుతుంది, సమయంకూడా ఎక్కువ తీసుకుంటుంది అందువలన విశాఖపట్నం నుంచి పరిపాలన సాగిస్తామని జగన్ మోహన్ రెడ్డి మరో కారణం తెరపైకి తేవడం రాష్ట్ర ప్రజలను అయోమయానికి గురి చేసింది.జగన్ ప్రకటించినట్లుగానే విశాఖపట్నంలోని రుషికొండపై నుంచి పాలన సాగించాలనే ఉద్దేశంతో జాతీయ పర్యావరణ నియమ నిబంధనలకు విరుద్ధంగా సుమారు ఆరు వందల కోట్ల రూపాయలతో పాలస్‌లు నిర్మించారు. ప్రస్తుతం ఆ భవనాలు నిరుపయోగంగా ఉన్నాయి. ప్రస్తుతం అమరావతికి రక్షణ కల్పించవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వం చేతిలోఉంది. చెన్నై నుంచి కర్నూలుకు,కర్నూలు నుంచి హైదరాబాద్‌కు, హైదరాబాద్ నుంచి అమరావతికి, అమరావతి నుంచి మూడు రాజధానుల పేరుతో విశాఖపట్నం, విశాఖపట్నం నుంచి మళ్లీ అమరావతి అంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని పరిస్థితి డోలాయమానంలో కొట్టుమిట్టాడుతుంది. ఈ పరిణామాలన్నీ పరిగణనలోకి తీసుకుని పార్లమెంటు ఉభయ సభల మద్దతుతో అమరావతి రాజధానిని రాష్ట్రానికి శాశ్వత రాజధానిగా గుర్తించి, భవిష్యత్తులో రాజధాని మార్చాలంటే కచ్చితంగాపార్లమెంటు ఉభయ సభల మద్దతు అవసరం అనేటట్లు కేంద్ర ప్రభుత్వం గెజిట్ తెస్తేనే అమరావతికి రక్షణ ఏర్పడుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. •

# దేశ భద్రతకు ఆయుధ కర్మాగారాల భరోసా

రామ కిష్టయ్య సంగన భట్ల

భారత దేశంలో మార్చి 18వ తేదీని ఆయుధ కర్మాగారాల దినోత్సవంగా జరుపుకుంటారు. దేశ రక్షణలో ఆయుధ కర్మాగారాల పాత్రను గుర్తించడంతో పాటు, వాటి ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడమే ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం. 1801వ సంవత్సరం మార్చి 18వ తేదీన కోల్‌కతాలోని కాస్‌సిపూర్ వద్ద మొదటి ఆయుధ కర్మాగారాన్ని స్థాపించారు. భారత రక్షణ సామర్థ్యంలో ఒక కొత్త దశకు నాంది పలికింది. అప్పటి నుండి, దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో అనేక ఆయుధ కర్మాగారాలు ఏర్పడ్డాయి. ఈ కర్మాగారాలు భారత సాయుధ దళాలకు అవసరమైన ఆయుధాలు, మందుగుండు సామగ్రిని తయారు చేస్తాయి. ఈ కర్మాగారాల అభివృద్ధి అనంతర కాలంలో భారత రక్షణ వ్యవస్థను మరింత బలపరిచింది. 2021వ సంవత్సరం అక్టోబరు 1వ తేదీ నుండి, భారత ప్రభుత్వం ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డును ఏడు ప్రభుత్వ రంగసంస్థలుగా మార్చింది. ప్రస్తుతం ఇవి ఆర్డినెన్స్ ఫ్యాక్టరీస్ బోర్డ్ ఆధ్వర్యంలో పని చేస్తున్నాయి. ఈ కర్మాగారాలు దేశ రక్షణలో కీలక పాత్ర పోషిస్తాయి. భారత దేశం స్వయం సమృద్ధి సాధించడంలో ఈ కర్మాగారాలు సహాయ పడతాయి. ఈ కర్మాగారాలు అనేక మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. భారత దేశం రక్షణ



అవసరాలను తీర్చడంలో ఆయుధ కర్మాగారాలు చాలా ముఖ్యమైన పాత్రను పోషిస్తాయి. ఆయుధ కర్మాగారాలు భారత సాయుధ దళాలకు అవసరమైన ఆయుధాలు, మందుగుండ్లు, యుద్ధ సామగ్రి, రక్షణ పరికరాలు, వాహనాలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు మొదలైన వాటిని తయారు చేస్తుంటాయి. ఇవి దేశ భద్రత కోసం అందించే సేవలు ఎంతగానో విలువైనవి. ఈరోజున, ఆయుధ కర్మాగారాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఆయుధ ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సెమినార్లు వంటివి నిర్వహిస్తారు. ఈ వేడుకలలో ఆయుధ కర్మాగారాల ఉద్యోగులు, అధికారులు ఇతరులు పాల్గొంటారు. యువతలో రక్షణ రంగంపై ఆసక్తిని కలిగించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ విధంగా ఆయుధ కర్మాగారాల దినోత్సవం దేశ రక్షణలో ఆయుధ కర్మాగారాల ప్రాముఖ్యతను తెలియ జేస్తుంది. దేశ భద్రతను సుస్థిరంగా నిలుపు కోవడంలో ఆయుధ కర్మాగారాలు వహిస్తున్న పాత్ర అమోఘం. ప్రస్తుత యుగంలో విదేశీ ఆయుధాల మీద ఆధార పడకుండా స్వదేశీ తయారీకి ప్రాధాన్యత ఇచ్చే విధంగా భారత ప్రభుత్వం చర్యలు తీసు కుంటోంది. ఆయుధ నిర్మాణంలో స్వయం సమృద్ధిని సాధించాలన్న ఆత్మనిర్భర్ భారత్ సంకల్పానికి ఇది ప్రేరణగా నిలుస్తుంది. •

# పెట్టుబడిదారీ విధానానికి పరాకాష్ఠ

డా. ఎస్. తిరుపతయ్య

భారతదేశంలో ఫాసిస్టు పాలన నడుస్తున్నదా లేదా అనే విషయంలో చాలామంది గందరగోళ పడుతున్నారు. నిజంగా ఈరోజు మనదేశంలో అటువంటి పాలన అమలవుతున్నదో లేదో తెలియాలంటే అసలు ఫాసిజం అంటే ఏమిటో తెలియాలి. ఫాసిజం నిర్వచనం కంటే ఫాసిజం ఒక దేశంలో ఏ పరిస్థితులలో తలెత్తుతుంది, దానికి కారణమయ్యే నిర్ణయాత్మక శక్తులు ఏమిటి? అనే విషయాలలో కూడా ప్రపంచవ్యాప్తంగా మార్సిస్ట్ శిబిరంలోనే తీవ్రమైన భిన్నాభిప్రాయాలున్నాయి. ఫాసిజం రావాలి అనంటే పెట్టుబడిదారీ విధానం సంక్షోభంలో ఉండాలి అని కొంతమంది అన్నారు. ఒక దేశం సామ్రాజ్యవాద దశలోనే ఫాసిజం తలెత్తుతుందని మరి కొంతమంది అన్నారు. కొంతమంది ఇది పెట్టుబడిదారీ విధానానికి పరాకాష్ట అనీ, మరి కొంతమంది అలా కాదు ఇది పెట్టుబడిదారీ విధానంలో ఒక డీవియేషన్ మాత్రమేనని, తిరిగి ఆ పక్కదారి నుండి మళ్లీ పెట్టుబడిదారీ విధానపు సాధారణ ఉదారవాద ప్రజాస్వామ్యంలోకి వచ్చి చేరుతుందని, ఇలా అనేక రకాల అభిప్రాయాలు చెప్పారు. ఇంత భిన్నాభిప్రాయాలు తలెత్తటానికి కారణం అన్ని దేశాల్లో ఒకే రకమైన భౌతిక పరిస్థితులు, ఒకే రకమైన నిర్ణయాత్మక శక్తులు లేకపోవటమే. ఈ నేపథ్యంలో భారతదేశంలో తలెత్తిన ఫాసిజం యూరప్ దేశాల్లో తలెత్తిన ఫాసిజంకు నిజప్రతిలాగా ఉండదనీ, ఇక్కడి పరిస్థితులు, కారకాలు వేరుగా ఉండగలవనే స్పృహతో ఇక్కడ ఫాసిజంను అర్థం చేసుకోవాలి. అలాగే ఫాసిజం అమలైన అన్ని దేశాల్లోనూ అది ఒకే తీవ్రతతో లేదు, ఒకే రూపంలో కూడా లేదు. భారతదేశంలో పాసిజంను అర్థం చేసుకునేటప్పుడు ఈవిషయాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాలి. నిర్వచనం ఎలాఉన్నా ఫాసిజం అమలైన ఇటలీ,జర్మనీ,స్పెయిన్, ఇంకా ఫాసిజం పొడచూపిన అనేక ఇతర దేశాలలో ఫాసిజపు తీరు తెన్నులలో కొన్ని ఉమ్మడి లక్షణాలున్నాయి. వాటినే ఫాసిజం మౌలిక లక్షణాలు అనవచ్చు. వాటి ద్వారానే అసలు ఫాసిజం అంటే ఏమిటో, అది భారతదేశంలో అమలవుతున్నదా లేదా అనే విషయాన్నీ మనం గ్రహించవచ్చు. ఫాసిజపు మౌలిక లక్షణాలు ఇలా ఉన్నాయి. ఫాసిస్టు విధానాన్ని అమలుపరిచే పార్టీ కూడా అప్పటివరకు అమలైన రాజ్యాంగ పరిధిలో, ప్రజాస్వామ్య విధానంలోనే ఎన్నికలలో గెలిచి అధికారంలోకి వస్తుంది. అంతే కానీ పార్లమెంటేతర మార్గాలలో తిరుగుబాట్ల ద్వారా అధికారాన్ని చేజిక్కించుకోదు. ఇలా ఫాసిస్టుపార్టీ అధికారంలోకి రావటం చాలా నిశ్శబ్దంగా, ఇది సాధారణ అధికార మార్పిడే కదా అన్నట్లే జరుగుతుంది. ఫాసిజంలో రాజ్య నియంత్రిత్వ పరిపాలన ఉంటుంది. అంటే, ఉదారవాద ప్రజాస్వామ్య పరిపాలనా విధానం కూడా రద్దవుతుంది. పార్లమెంటు తన నిజ అర్థంలో పనిచేయదు. రాజ్యానికి అవసరమైన విషయాల్లో తప్ప రాజ్యాంగం ప్రజలకు అవసరమైన విషయాల్లో వినియోగించబడదు. స్వతంత్రంగా పని చేయాల్సిన సంస్థలైన కోర్టులు, ఎన్నికల కమిషన్, ఇతర రాజ్యాంగ సంస్థలన్నీ పూర్తిగా రాజ్యం చెప్పు చేతుల్లోకి వెళ్తాయి. ప్రతిపక్షాలకు విలువ ఉండదు. మీడియాకు స్వతంత్రత ఉండదు. ప్రజల ప్రాథమిక హక్కులు కాలరాచి వేయబడుతుంటాయి. ఒకే ఒక పార్టీ అధికారంలో ఉండాలంటారు, ఆ పార్టీలోని ఫలానా బలమైన నాయకుని పరిపాలనలోనే దేశమంతాఉండాలి అంటారు. ఇది రాజ్య నియంత్రిత్వం (స్టేట్ డిక్టేటర్ షిప్) అమలయ్యే విధానం. సామాన్య, మధ్యతరగతి ప్రజలకు మన జాతి లేదా మతం చాలా గొప్పదని చెప్తారు. పరాయి జాతి లేదా మతం వల్లనే మనం మన గొప్పతనం కోల్పోయామంటారు. ఇప్పటికీ మన మతం చాలా ప్రమాదంలో ఉందంటారు. మన మత ధర్మాన్ని రక్షించుకోవడానికై మనమంతా ఐక్యంగా ఉండి శత్రువుల అంతం చూడాలంటారు. ఇతర మతాల వారే కాదు, కమ్యూనిస్టులూ, హేతువాదులూ, లౌకికవాదులూ అంతా మన శత్రువులే అంటారు. నియంతృత్వ పాలనపైన పెరగ గల ప్రజల ఆగ్రహాన్ని ఒక సంకుచిత జాతీయవాద భావన ద్వారా,లేని అంతర్గత శత్రువును సృష్టించి, ప్రజల దృష్టినంతా అటువైపు మళ్లిస్తుంటారు. 'అంతర్గత శత్రువు పనిపట్టిన తర్వాత రాబోయే మంచి రోజుల' గురించి ప్రజలు ఎదురుచూసే పనిలో ఉంటారు. ఈ లోపు ఫాసిస్ట్‌శక్తులు, ఆర్థిక దోపిడీ శక్తులు తమ పనిని నిరాటంకంగా పూర్తిచేస్తుంటారు. అన్ని ఫాసిస్టు దేశాల్లోనూ ఫాసిస్ట్ శక్తులకు అనుకూలమైన ప్రాపగాండ ఒక పథకం ప్రకారం జరుగుతుంది. ఈ ప్రచారంలో నూటికి తొంబైతొమ్మిది శాతం అబద్ధాలే ఉంటాయి. గోరంతలు కొం డంతలు చేయబడతాయి. వాస్తవాలు పూర్తిగా వక్రీకరించబడతాయి. ఈఫాసిస్టు శక్తుల ప్రచారం వినివిని ఇదే సత్యం అని ప్రజలంతా నమ్ముతుంటారు. వెనకటికి ఒకతను అంగడిలో మేకను కొనుక్కొని ఇంటికి వెళుతుంటే, దారిలో కొంత మంది దొంగలు కలిసి, అది మేక కాదు కుక్క అని పదేపదే చెప్పగా, అతడు అది నిజంగానే కుక్క కావచ్చని వదిలివేసి నట్టుగా సాధారణ ప్రజల పరిస్థితి ఉంటుంది. ఇందుకోసం చాలా పెద్ద కిరాయి యంత్రాంగం పనిచేస్తుంటుంది. ఎందు కంటే ఫాసిస్టుల ప్రాణం ఆ ప్రాపగాండాలోనే ఉంది. బహి రంగ తీవ్రవాదం నడుస్తుంటుంది. ప్రైవేటు సైన్యాలు, సాయుధ లేదా నిరాయిధ మూకలు యధేచ్ఛగా పౌర సమా జంలో హింసకు పాల్పడతారు. జాతి లేదా మత సెంటి మెంట్లు గాయపడ్డాయనే పేరు మీద ఇవన్నీ జరుగుతాయి. ఫాసిస్టులకు ఒక ప్రత్యేకమైన ఆర్థిక విధానం అంటూ లేదు. దోపిడీదారుల ఆర్థిక విధానాన్ని సులభతరం చేస్తూ, వారితో ఐక్య సంఘటనలోనే ఉంటారు. అన్నిఫాసిస్టు దేశాల్లోనూ అదే జరిగింది. ఈ ఆర్థిక విధానాలేవీ వాళ్లు నిత్యం వల్లించే జాతికి లేదా మతానికి నష్టంతప్ప లాభం చేయవు. అయినా ఫాసిస్టుల విధానంఅలాగే కొనసాగుతుంది. కమ్యూనిస్టు పోరాటాలు, శ్రామికవర్గ పోరాటాలు ఉన్నచోట వాటిని రాజ్యం, ప్రైవేట్ సైన్యంకలిసి క్రూరంగా, హింసాత్మకంగా భయపెడు తాయి లేదా జైల్లో వేస్తాయి. భీమాకోరేగాం పేరుతో ఒక మాయా కేసును సృష్టించి దేశంలో రాజ్యాన్ని ప్రశ్నించగల మేధావులందర్నీ జైల్లో వేయటం, ఢిల్లీ షాహిన్ భాగ్‌లో వేలాది ముస్లిం మహిళలు చేసిన శాంతియుత నిరసనపై, ఢిల్లీ పరిసరాల్లో రైతులు చేసిన ఆందోళనలపై రాజ్యం విరుచుకుపడ్డ తీరు, బస్తర్‌లో కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా ఆదివాసులు చేస్తున్న శాంతియుత నిరసనలపై అమలౌతున్న క్రూరఅణచివేత ఇందుకు సజీవ ఉదాహరణ లు. పై లక్షణాలున్న ఏ దేశాన్నయినా ఫాసిస్టు దేశం అన వచ్చు. భారతదేశ ఫాసిజంలో వీటికి అదనంగా ఒక ప్రత్యేక లక్షణం ఉంది. అది 'హిందూజాతి' అనే భావనలోనే కొనసాగే దారుణ సామాజిక అసమానత్వం. నిజానికి, ఈ దేశంలోని ఫాసిస్టుల లక్ష్యం 'మత శత్రువుల' బెడదను నిర్మూలించటం కాదు, నిచ్చెన మెట్ల సామాజిక స్థానాలతో కూడిన హిందూ రాజ్యాన్ని పునః స్థాపించటం. ఈ ఒక్క అంశం మన దేశ ఫాసిజానికి సంబంధించి ప్రత్యేకం, చాలా కీలకం. •



## రక్షణ, భద్రతా విభాగాల్లో
# భారత్ అమెరికా సంబంధాలు మరింత పటిష్టం
### అమెరికా నిఘా అధిపతి తులసి గబ్బర్డ్

**న్యూఢిల్లీ, మార్చి 17:**రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో అమెరికా డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ అధికారులు సమావేశం అయ్యారు. సౌత్‌బ్లాక్‌లో జరిగిన ఈ సమావేశంలో ఇరుదేశాలమధ్య రక్షణ,భద్రతాపరమైన సంబంధాల బలోపేతం, ఇంటెలిజెన్స్ షేరింగ్ వంటి అంశాలుప్రస్తావనకు వచ్చాయి. సీమాంతర ఉగ్రవాదం కూడా వీరి చర్చల అజెండాలో ఉంది. ఓ రక్షణ ఒప్పందం దిశగానే చర్చలు జరిగినట్లు సమాచారం. భారత్ లో రెండురోజుల పర్యటనకు తులసి న్యూ ఢిల్లీకి చేరారు. ఆమె గ్లోబల్ ఇంటెలిజెన్స్ కాంక్లేవ్‌లో కూడా పాల్గొన్నారు. ట్రంప్ రెండోవిడత కార్యవర్గంలోని సీనియర్‌స్థాయి అధికారి భారత్‌ను సందర్శించడం ఇదే తొలిసారి. ఈ పర్యటనలోభాగంగా ఆమె జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోవల్‌తో భేటీ అయ్యారు. ఇరుదేశాలమధ్య నిఘా సమాచార పంపిణీ సాంకేతిక పరిజ్ఞాన సహకారాన్ని పెంపొందించుకోవడం భారత్ అమెరికాల ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యానికి అనుగుణంగా భద్రత రంగంలో బంధాన్ని బలోపేతం చేసుకోవడంపై వారిద్దరి మధ్య ప్రధానంగా చర్చజరిగిందని సమాచారం. ఇండోపసిఫిక్ ఖలిస్థానీ ఉగ్రవాదం వంటి అంశాలుకూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ప్రధాని నరేంద్రమోడీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంచిమిత్రులని తులసి అన్నారు. సమిష్టి లక్ష్యాలపై వారిద్దరి అభిమతం ఒక్కటేనని, భారత్ అమెరికా సంబంధాలు ఎంతో పురోగతి సాధించాయని వాటిని బలోపేతంచేయడానికే ప్రయత్నిస్తున్నట్లు ఆమె చెప్పారు. ఇరుదేశాలుపరస్పర ప్రయోజనాలను గుర్తిస్తున్నాయని శాంతి సుసంపన్నత స్వేచ్ఛ భద్రత వంటి అంశాలు కేంద్రంగా ఇవి ఉన్నాయన్నారు. మన రెండు గొప్పదేశాలకు ఉత్తమ నాయకులు ఉన్నారని, వారు మంచి మిత్రులని సమిష్టి లక్ష్యాలు, పరస్పర ప్రయోజనాలపై దృష్టిపెట్టారు.ఇక ఉక్రెయిన్ రష్యా యుద్ధాన్ని అధ్యక్షుడు ట్రంప్ ఎంతో స్పష్టమైన వైఖరితోఉన్నారని ఆయన దృష్టిమొత్తం శాంతిస్థాపనపైనే ఉందనియుద్ధాన్ని ముగించటానికి ప్రాధాన్యం ఇస్తు చర్చలు ప్రారంభించారన్నారు. ఆదివారం అజిత్‌దోవల్ అధ్యక్షతన జరిగిన ప్రపంచ దేశాల నిఘా అధిపతుల సదస్సులో పాల్గొనేందుకు తులసీ భారత్‌కు వచ్చారు. ఈ సదస్సులో కెనడా నిఘా అధిపతి డేనియల్ రోజర్స్, యుకె జాతీయ భద్రత సలహాదారు జొనాథన్ పావెల్ తదితర నిఘా ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.



# ఉక్కు అల్యూమినియం సుంకాలపై వెనకడుగు లేదు
### యుఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్, మార్చి 17:** తమ దేశ ఉత్పత్తులపై సుంకాలను విధిస్తున్న దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతి సుంకాలతో విరుచుకుపడుతున్నారు. తమ వ్యాపార భాగస్వామ్య దేశాల నుంచి దిగుమతి చేసుకునే ఉక్కు, అల్యూమినియంపై 25 శాతమున్న సుంకాలను 50 శాతానికి పెంచాలని నిర్ణయం తీసుకున్నట్లు ఇటీవల ప్రకటించారు. తాజాగా ఈ విషయంపై మాట్లాడుతూ.. తమ వ్యాపార భాగస్వాములపై ఏప్రిల్ 2 నుంచి సుంకాలు విధిస్తామని పేర్కొన్నారు. ఈ విషయంలో ఎలాంటి మార్పు ఉండదని ఎట్టి పరిస్థితుల్లోనూ తగ్గేదే లేదని అన్నారు.

సుంకాలపై ఏదేశానికీ మినహాయింపులు కల్పించే ఉద్దేశం తమకు లేదని అమెరికా అధ్యక్షుడు పేర్కొన్నారు. 'ఏప్రిల్ 2 మన దేశా నికి విముక్తి కలిగించే రోజు. ఇదివరకు అధి కారంలో ఉన్న తక్కువ అధ్యక్షులు తాము ఏమి చేస్తున్నామో కూడా తెలియకుండా మన సంపదను ఇతరులకు ఇస్తూ పోయారు. ప్రస్తుతం విధిస్తున్న సుంకాల ద్వారా అందులో కొంత భాగాన్ని తిరిగి పొందబోతున్నాము. ఇన్నాళ్లు వారు మన నుంచి వసూలు చేశారు. వాటన్నింటినీ తిరిగి వసూలు చేసుకోవడానికి ఆయాదేశాలపై అదనపు సుంకాలు విధి స్తున్నాం' అని ట్రంప్ పేర్కొన్నారు.

అమెరికా దిగుమతి చేసుకునే ఉక్కు, అల్యూమినియంపై 25శాతం సుంకాలను విధిస్తున్నట్లు ఇటీవల ట్రంప్ ప్రకటించారు. కెనడా, మెక్సికో సహా ప్రపంచ దేశాలన్నింటికీ ఇది వర్తిస్తుందని తెలిపారు. దీనిపై తమ వాణిజ్య మంత్రికి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మరిన్ని రంగాల్లోనూ సుంకాలను ప్రకటిస్తామని వెల్లడించారు. 'వారు మన ఉత్పత్తులపై 130 శాతం సుంకాలు విధిస్తుంటే మనం ఏమీ విధించకపోవడం సరి కాదు' అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుత సుంకాల అమలు ప్రకటనతో అంతర్జాతీయ వాణిజ్య భాగస్వామ్య సంస్థల్లో ఆందోళన నెలకొంది.

# పునర్విభజనపై చర్చకు డిమాండ్ చేస్తూ రాజ్యసభలో విపక్షాల వాకౌట్



**న్యూఢిల్లీ, మార్చి 17:** ఎన్నికలకమిషన్‌పై వస్తున్న డూప్లికేట్ ఓటర్ ఐడికార్డులు జారీచేయడం, ఎన్నికల నిర్వహణ ఫలితాల వెల్లడిలో వివక్ష చూపించారన్న ఆరోపణలతోపాటు నియోజక వర్గాల పునర్విభజనపై చర్చలు జరపాలని పట్టుబట్టిన విపక్షాల డిమాండ్‌ను సభా ఛైర్మన్ అంగీకరించకపోవడంతో కాంగ్రెస్, టిఎంసితో సహా విపక్షాలన్నీ రాజ్యసభనుంచి వాకౌట్ చేసాయి. టిఎంసి, కాంగ్రెస్, వామపక్షాలకు చెందిన ఎంపిలు 267 నిబంధన కింద నోటీసులు ఇచ్చి ఈరోజు కార్యకలాపాలను నిలిపివేసి తాము లేవనెత్తిన అంశాలపై చర్చించాలని డిమాండ్‌చేసారు. డిప్యూటి ఛైర్మన్ హరివంశ్ మాట్లాడుతూ వారు ఇచ్చిన నోటీసులకు ధృవీకరణ తీసుకోవాల్సి ఉంటుందని, వారికి సభా ఛైర్మన్‌కు ఉన్న అధికారాలు, నిబంధనలు తెలియనివి కావని చెపుతూ వాటినిఅనుమతించలేదు. దీనితో విపక్ష సభులంతా ఈ సమస్యపై చర్చ జరగాలని పట్టుబట్టారు. టిఎంసి, కాంగ్రెస్ ఎంపిలు డూప్లికేట్ ఓటర్ ఐడి కార్డు సమస్యలను లేవనెత్తారు. తమిళపార్టీలు దక్షిణాది రాష్ట్రాల్లో తలెత్తుతున్న పునర్విభజన ప్రభావాన్ని చర్చించాలనికోరారు. సభాస్థానం లోని ఛైర్మన్ వారి నోటీసులను అనుమతించకపోవడంతో వారంతా వాకౌట్‌చేసారు. సుమారు పది మంది ఎంపిలు రూల్267 కింద ఈ నోటీసులు ఇచ్చారు. టిఎంసినుంచి సుఖేందు శేఖర్‌రాయ్, మౌసమ్‌బినూ, సుస్మితా దేవ్ ప్రమోద్ తివారిలు ఎన్నికల కమిషన్ అవకతవకలపై చర్చించాలని పట్టుబట్టారు. ఓటరుగుర్తింపుకార్డులు డూప్లికేట్ కార్డులు జారీ పైనా చర్చించాలని పట్టుబడితే ఫోటో గుర్తిం పుకార్డుల అంశం రాష్ట్రాలు చూస్తాయని డిప్యూటిఛైర్మణ్ స్పష్టంచేసారు. బిజెపి సభ్యులు శామిక్ భట్టాచార్య ఎస్సీ ఎస్టీలు ఒబిసిలపై బెంగాల్‌లో జరుగుతున్న అరాచకంపై చర్చించాలని కోరారు. సిపిఐకి చెందిన సంతోష్ కుమార్ భారతి ఎయిర్‌టెల్, రిలయన్స్ జియోలు ఎలాన్‌మస్క్ స్టార్‌లింక్‌తో ఒప్పందం చేసుకోవడంవల్ల భారత ఇంటర్నెట్ వ్యవస్థపై వచ్చే ప్రభావంపై చర్చించాలనికోరారు. ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ మాట్లాడుతూ ఢిల్లీలో శాంతి భద్రతలు అధ్వాన్నంగా మారాయని, ఈ సమ స్యను అత్యవసరంగా చర్చించాలన్నారు. ఐయెంఎల్‌కు చెందిన హ్యారిష్ బీరన్ మాట్లా డుతూ కేరళ యువతలో పెరుగుతున్న మత్తుమందుల ప్రభావంపై చర్చించాలని పట్టుబట్టారు.

## ద్వైపాక్షిక సంబంధాలపై మోడీ 'సానుకూల' వ్యాఖ్యలు
# అభినందనీయం: చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్



**బీజింగ్, మార్చి 17:** భారత్–చైనా మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని కోరుకుంటున్నట్లు ప్రధాని మోడీ చెప్పడంపై చైనా స్పందించింది. మోడీ సానుకూల వ్యాఖ్యలు అభినందనీయమని, పరస్పర సహకారం ఇరు దేశాల విజయానికి దోహదపడుతుందని పేర్కొంది. అమెరికాకు చెందిన లెక్స్‌ఫ్రిడ్‌మన్ పాడ్‌కాస్ట్‌లో భారత్–చైనా సంబంధాలపై మోడీ సానకూలంగా మాట్లాడిన నేపథ్యంలో చైనా ఈ విధంగా స్పందించింది. 'గతేడాది అక్టోబరులో రష్యాలోని కజాన్‌లో ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ల భేటీ.. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడటంతో పాటు వ్యూహాత్మక మార్గదర్శకత్వానికి దోహదం చేసింది. శతాబ్దాల చర్చల చరిత్రలో రెండు దేశాలు స్నేహపూర్వక సంప్రదింపులు కొనసాగించాయి. ఒకదాని నుంచి మరొకటి నేర్చుకుంటూ మానవ నాగరికత, పురోగతికి కృషి చేశాయి. అభివృద్ధి చెందుతున్న రెండు అతిపెద్ద దేశాలుగా ఉన్న చైనా, భారత్.. పరస్పరం సహకారంతో అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నాయి' అని చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇరు దేశాధినేతల ఉమ్మడి లక్ష్యాలకు అనుగుణంగా భారత్‌తో కలిసి పనిచేసేందుకు చైనా సిద్ధంగా ఉందన్న విషయాన్ని ఆమె మరోసారి గుర్తు చేశారు.

ఫ్రిడ్‌మన్ పాడ్‌కాస్ట్‌లో ప్రధాని మోడీ మాట్లాడుతూ భారత్–చైనా మధ్య వైరుధ్యాల పరిష్కారానికి చర్చలకే మొగ్గు చూపుతానని పేర్కొన్న విషయం విదితమే. వాస్తవాధీన రేఖ వెంట 2020 ముందునాటి పరిస్థితులను నెల కొల్పేందుకు రెండు దేశాలు కృషి చేస్తున్నాయని చెప్పారు. ఇరు దేశాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని కోరుకుంటున్నామని, అది ఘర్షణకు దారి తీయరాదని వ్యాఖ్యానించారు.



# రూ.400 కోట్ల పన్నులు చెల్లించిన అయోధ్య ట్రస్టు!

**అయోధ్య, మార్చి 17:**అయోధ్యలోని రామ మందిరం నిర్వహిస్తున్న శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు గత ఐదేళ్లకాలంలోప్రభుత్వానికి రూ.400 కోట్లు పన్ను రూపంలో చెల్లించినట్లు ట్రస్ట్ కార్యదర్శి చంపత్‌రాయ్ తెలిపారు. ఆలయ పర్యాటకం అభివృద్ధి చెందడంవల్లనే పన్నులు చెల్లించగలిగామని ఆయన అన్నారు. 2020 ఫిబ్రవరి ఐదునుంచి 2025ఫిబ్రవరి ఐదు వరకూ సుమారు రూ.400కోట్లు పన్నులు చెల్లించామ న్నారు. ఈమొత్తంలో జిఎస్టీగా రూ.270కోట్లు, మిగిలిన 130కోట్లు రూపాయలు ఇతర పన్నుల రూపంలో చెల్లించామన్నారు.గత ఏడాది కూడా ఐదు కోట్లమంది ఆలయాన్ని సందర్శించారని చంపత్ రాయ్ తెలిపారు.

# పూరీ జగన్నాథ మందిరంపై 'సున్యగంతి'!



**భువనేశ్వర్, మార్చి 17:** పూరి జగన్నాథ ఆలయంలో అరుదైన ఘటన చోటుచేసుకుంది. జగన్నాథుడి ఆలయ శిఖరంపై ఉన్న జెండాలు ముడిపడ్డాయి. తీవ్రమైన గాలులకు శిఖరంపై ఉన్న జెండాలు ముడిపడ్డాయి. ఈ సంఘటననే సున్యగంతిగా పేర్కొంటారు. ఇది మంగళరకమైన సంకేతమని స్థానికులు పూజారులు చెపుతున్నారు. సున్యగంతి ప్రక్రియ ఒక విశిష్టమైన సంప్రదాయం. బలమైన గాలులు వీస్తున్నపుడు శిఖరంపై ఉన్న జెండాలు ఆ గాలులకు అటూ ఇటూ కొట్టుకుంటాయి. ఆ జెండాలు ముడి పడటం అత్యంత అరుదు. అయితే ఆదివారం ఆఘటన చోటుచేసుకుంది. జెండాలు గట్టిగా పెనవేసుకున్నాయి. ఇది ఆధ్యాత్మిక విశ్వాసాలను మరింత బలపరుస్తోందని స్థానికులు చెపుతున్నారు. పూరి శ్రీమందిరంపై ఉన్న బానాలు అంటే జెండాలు. ఒకదానికొకటి అల్లుకుపోయాయి. అతివేగంగా వీస్తున్న గాలుల వల్ల ఈప్రక్రియ ఏర్పడింది. ఈ అద్భుతం జరగడం అత్యంత అసాధారణ ఘటనగా ఆలయ పూజారులు భావిస్తున్నారు. ఇది మంగళకరమైన సంకేతమని శిఖరంపై ఉన్న జెండాలు బలంగా అల్లుకుపోవడం అంటే మనకు రక్షణాత్మక సూచన ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అన్నిరకాల రుగ్మతలను పారద్రోలే సందర్భం ఇది అని చెపుతున్నారు. భోగభాగ్యాలకు సంకేతం అని కూడా అంటున్నారు. ఈనెల 16వ తేదీ ఆలయ పరిసరాల్లో చాలా బలమైన గాలులు వీచాయి. ఆ సమయంలో పతితపావన జెండాలు తీవ్రంగా అల్లుకుపోయాయి.

జెండాలు ముడిపడటం అంటే అదిశక్తివంతమైన ఆధ్యాత్మికశోభకు సంకేతమని భక్తులు చెపుతున్నారు. దైవ దీవన ఉన్నట్లు భావిస్తున్నారు. సున్యగంతి ఏర్పడటం వల్ల ప్రతికూలశక్తులు పారిపోతాయని స్థానిక పురాణాలు వెల్లడిస్తున్నాయి. జెండాలు ఓ బంధంగా ఏర్పడటం అంటే అమితమైన భాగ్యానికి సంకేతంగా కూడా భావిస్తారు. పూరి ఆలయ శిఖరంపై ఉన్న జెండాలకు సున్యగంతి ఏర్పడటంతో ఆధ్యాత్మికవేత్తల్లో ఆసక్తిని పెంచింది. భక్తులు భగవంతునిమధ్య గాఢమైన బంధాన్ని పెంచే సందర్భం ఇదే అని భావిస్తున్నారు. ఈ ఘటన విశ్వాసానికి రక్షణకు దైవదీవనకు ప్రతీకగా నిలుస్తుందని చెపుతున్నారు.

# 'గుర్తుతెలియని గన్‌మెన్ల' భయంతో లష్కరే చీఫ్‌కు పెరిగిన భద్రత
### పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ రక్షణ ఏర్పాట్లు



**ఇస్లామాబాద్, మార్చి 17:** పాకిస్థాన్‌లో గుర్తుతెలియని గన్‌మెన్ల భయంతో లష్కరే తోయిబా చీఫ్, 26/11 దాడుల మాస్టర్‌మైండ్ హాఫీజ్ సయీద్‌కు భద్రత గణనీయంగా పెంచినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అతడు ఉగ్రకార్యకలాపాల ఆరోపణలపై లాహోర్ జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు. అక్కడ అతడికి కల్పించిన భద్రతను పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ సమీక్షించింది. మరోవైపు హాఫీజ్ కుటుంబీకులకు కూడా రక్షణ ఏర్పాట్లను కట్టుదిట్టం చేసింది. అతడి కుమారుడు తల్హా సయీద్‌కు సెక్యూరిటీని పెంచారు.

హాఫీజ్ ఇటీవల తరచూ దాడులకు లక్ష్యంగా మారుతున్నాడు. 2021లో అతడి ఇంటి వద్ద భారీ పేలుడు చోటుచేసుకుంది. దాని నుంచి త్రుటిలో ప్రాణాలతో బయటపడ్డాడు. 2023లో ఇద్దరు టాప్ లష్కరే ఉగ్రవాదులు, హంజ్లా అదన్నాన్, రియాజ్ అహ్మద్‌లను గుర్తుతెలియని వ్యక్తులు కాల్చిచంపారు. వరుసగా హాఫీజ్ సన్నిహితులపై దాడులు జరగడం లష్కరేలో భయం పుట్టిస్తోంది. డిసెంబరు 2024లో జరిగిన దాడిలో హాఫీజ్ తర్వాత స్థానంలోని అబ్దుల్ రెహ్మాన్ మక్కీ మృతి చెందాడు. దీంతో భయపడిన హాఫీజ్ అతడి అంతిమయాత్రలో కూడా పాల్గొనలేదు. అతడి కుమారుడు మాత్ర మే వెళ్లాడు. ఈ యాత్రలో పాక్‌లోని పలువురు కరుడుగట్టిన ఉగ్రవాదులు పాల్గొన్నారు.

లష్కరేలోని మరోమోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాది అబూ ఖతార్‌ను శనివారం గుర్తుతెలియని గన్‌మెన్లు హత్య చేశారు. దాదాపు 10 నుంచి 20 రౌండ్లు అతడిపై కాల్పులు జరిపారు. ఈ దాడిలో అతడితోపాటు ఓ సెక్యూరిటీ గార్డ్ కూడా ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. గతేడాది రియాసీలో యాత్రికుల బస్సుపై దాడి చేసిన కేసులో ఇతడు ప్రధాన సూత్రధారి. ఖతాల్ మరణంతో లష్కరేకు గట్టి ఎదురుదెబ్బ తగిలిందని రక్షణ రంగనిపుణులు చెబుతు న్నారు. అతడి స్థానాన్ని భర్తీ చేసే అవకాశాలు తక్కువగా ఉన్నట్లు పేర్కొన్నారు.



# ఔరంగజేబు సమాధి కూల్చివేయాలన్న డిమాండ్ల నేపథ్యంలో పోలీస్ భద్రత కట్టుదిట్టం

**ముంబయి, మార్చి 17:** మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిని కూల్చివేయాలన్న డిమాండ్లు వస్తున్న వేళ అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఆ ప్రాంతంలో పోలీస్ భద్రతను కట్టుదిట్టం చేసింది. మహారాష్ట్రలోని శంభాజీనగర్ జిల్లా ఖుల్దాబాద్‌లో ఉన్న సమాధి వద్దకు వెళ్లే సందర్శకులపై ఆంక్షలు విధించింది. ఇకపై ఎవరైనా వెళితే భద్రతా సిబ్బంది వద్ద ఉన్న రిజిస్టర్‌లో సంతకాలు చేయడంతోపాటు గుర్తింపు పత్రాలను చూపించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. మరోవైపు, ఔరంగజేబు సమాధిని కూల్చాల్సిందేనంటూ విశ్వహిందూ పరిషత్ పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిరసనలు చేపట్టడంతో పాటు మెమోరాండాలను సమర్పించింది. అంతేకాకుండా, మహారాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్నవీస్‌కు ఇచ్చిన మెమోరాండంలో పలు అంశాలను ప్రస్తావించింది. మత మార్పిడికి నిరాకరించారన్న నెపంతో సిక్కు గురువు గురు గోవింద్ సింగ్ ఇద్దరు తనయులను ఔరంగజేబు హత్య చేశారని, మరాఠా యోధుడు ఛత్రపతి శంభాజీ మహారాజ్‌ను హింసించి చంపడం, పలు ఆలయాలను ధ్వంసం చేశారని వినతిపత్రంలో పేర్కొన్నారు. అందువల్ల ఔరంగజేబు స్మారక చిహ్నం ఏదైనా బాధ, బానిసత్వానికి చిహ్నమని, అందుకే ఆ సమాధిని పూర్తిగా కూల్చివేయాలని కోరారు. ఒకవేళ ప్రభుత్వం చర్యలు తీసుకోకకపోతే తామే సమాధి వరకు నిర్వహించి కూల్చివేస్తామని హెచ్చరించిన తరుణంలో స్థానికఅధికార యంత్రాంగం భద్రతను కట్టుదిట్టం చేయడం గమనార్హం. ప్రవేశ ద్వారం నుంచి సమాధి స్థలం వరకు పలు సెక్యూరిటీ పోస్టులను ఏర్పాటు చేశారు. మొత్తం 50 మంది పోలీసులతో భద్రత ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. వీరిలో 20 మంది స్థానిక పోలీసులు కాగా మరో 20 మంది రిజర్వు పోలీసులను మోహరించినట్లు పేర్కొన్నారు.

# ఇంకెన్నాళ్లు ప్రజలను దోపిడి చేస్తారు?
### ముడి చమురు ధరలు తగ్గినా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గడం లేదు: మల్లికార్జునఖర్గే



**న్యూఢిల్లీ, మార్చి 17:** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే కేంద్ర ప్రభుత్వంపై మరోసారి విరుచుకుపడ్డారు. ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ, దాని ప్రయోజనాలను ప్రజలకు చేరవేయడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముడి చమురు ధరలు 42 నెలల కనిష్ట స్థాయికి చేరుకున్నాయని పలు మీడియా సంస్థలు వెల్లడించిన నివేదికలను ఉటంకించారు. బిజెపి ప్రభుత్వం ఇంకెన్నాళ్లు ప్రజల నుంచి వసూళ్లకు పాల్పడుతూ, వారిని దోచుకుంటుందని ప్రశ్నించారు. ముడి చమురు ధరలు నిరంతరం తగ్గుతూనే ఉన్నాయి. పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గడంలేదు. మే 2014 నుంచి సుమారు 34 శాతం తగ్గాయి. పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం రూ.36 లక్షల కోట్ల పన్ను వసూలు చేసింది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా ప్రజలు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఇంకా ఈ దోపిడీ ఎంతకాలం కొనసాగుతుంది అని ఖర్గే సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం త్వరలో అమల్లోకి తేనున్న లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై మాట్లాడుతూ కేంద్రం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తోందని అన్నారు. దేశ వనరులు, పాలనలో అన్ని రాష్ట్రాలకు సమన్యాయం ఉండాలని పేర్కొన్నారు. జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేయడం వల్ల దక్షిణాదిలో ఎమ్మెల్యే సీట్ల సంఖ్య తగ్గే అవకాశం ఉంది. కానీ ఉత్తరాదిలో వాటి సంఖ్య పెరుగుతుంది. దీని వల్ల దేశంలో సమన్యాయం లేకుండా పోతుంది. కాబట్టి అటువంటివి జరగకుండా సామాజిక సమానత్వం కోసం అందరు కలిసికట్టుగా పోరాడాలి అని ఖర్గే పిలుపునిచ్చారు.

# గుజరాత్‌లో ఆలయ పూజారి ఆత్మహత్య



**అహ్మదాబాద్, మార్చి 17:** అహ్మదాబాద్‌లోని కుబేర్‌నగర్‌ప్రాంతంలోని ఒక ఆలయ ప్రాంగణంలో ఒక పూజారి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి దర్యాప్తును చేపట్టారు. ఆలయం కూల్చివేతవిషయంలో తనను చిత్రహింసలకు గురిచేస్తున్నారని కుమారుడు ఆరోపించాడు. పూజారి రాసిన సూసైడ్‌నోట్‌కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సంతోషి మాతాజా ఆలయం అహ్మదాబాద్‌లోని కుబేర్‌నగర్‌ప్రాంతం లో ఉంది. ఆలయ పూజారి మహేంద్రభాయ్ మినేకర్ ఆలయ ప్రాంగణంలో ఉరివేసుకుని ఆత్మహత్యచేసుకున్నాడు. పూజారి రాసిన సూసైడ్ నోట్ లభించింది. ఆలయాన్ని కూల్చివేసేందుకు బిల్డర్లను వేధిస్తున్నారని అందులోపేర్కొన్నట్లు ప్రాథమిక వివరాలున్నాయి. ఆలయాన్ని కూల్చివేస్తామని బెదిరింపులు వస్తున్నాయని మరణించిన పూజారి కుమారుడు ఆరోపించారు. నాలుగేళ్లుగా బెదిరింపులు వస్తూనే ఉన్నాయని, బిల్డర్లు కార్పొరేషన్ అధికారులు మీ ఆలయాన్ని కూల్చివేస్తామని చెపుతున్నారని మీరు ఇక్కడ ఉండాలనుకుంటే ఉండండి మీరు ఆలయా ప్రాంగణాన్ని ఖాళీచేయండి అని బెదిరిస్తున్నారని కుమారుడు పోలీసులకు సాక్ష్యం ఇచ్చాడు. అంతేకాకుండా మేం మీకు ఆలయం ఇస్తాం. ఆలయంలోనే ఉండి మీరు విధులు నిర్వర్తించుకోండి అని చెపుతున్నారని, అయితే మానాన్న గారు మీరు ఆలయాన్ని కూల్చివేసేందుకు అంగీకిరంచమని చెప్పారని ఇది ఎంతో పురాతన ఆలయం అయినందున కూల్చివేయకూడదని చెప్పారన్నారు. ఆలయం కూల్చి ఇక్కడ గృహనిర్మాణప్రాజెక్టును నిర్మిస్తున్నట్లు పూజారి కుమారుడు చెప్పాడు. పేదలకోసం మంచిపనే చేస్తున్నా కానీ ఆలయం కూడా ఆలోచించాలని, ఆలయానికి కూడా మంచి చేయాలని, మానాన్నను నిరంతరం హింసిస్తున్నారని అన్నారు. నిన్న కూడా అందరికీ ఫోన్‌చేసి మీకు ఒక వారం సమయం ఉందనిచెప్పారు. దయచేసి ఈ స్థలం ఇపుడు ఖాళీచేయండి మా ఏకైక డిమాండ్ ఆలయాన్ని పరిరక్షించేందుకు నాన్న చేపట్టిన కార్యాచరణ కొనసాగించాలని, ఆలయాన్ని యథాతథంగా ఉంచాలని పోలీసులకు విజ్ఞప్తిచేసారు. మరణించిన వ్యక్తి దేవాలయంలో మహంత్ అని ఆయన తండ్రికూడా ఇక్కడే ఉండేవారని ఆయన సమాధికూడా ఇక్కడే ఉందని, ఈ ఆలయం చెక్కుచెదరకుండా చూడాలని అక్కడి స్థానికులు చెపుతున్నారు.

# ఆర్మీ అధికారి, కొడుకుపై పోలీసుల దాడి
### 12 మందిని సస్పెండ్ చేసిన పంజాబ్ పోలీసులు



**చండీఘర్, మార్చి 17:** ఆర్మీలో కల్నల్‌స్థాయి అధికారి, ఆతడి కుమారుడిని పంజాబ్‌పోలీసులు దారుణంగా కొట్టారు. పాటియాలలో ఈనెల 14వ తేదీ పార్కింగ్ వివాదానికి సంబంధించి ఆర్మీ అధికారి, ఆతని కుమారుడిపై పోలీసులు విరుచుకుపడి తీవ్రంగా కొట్టారు. ఆర్మీ అధికారి మోచేయికి గాయం కావడంతో ఆపరేషన్ జరిగింది. ఆయన కుమారుడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈసంఘటన ఆప్రాంత సిసిటివి ఫుటేజిలో రికార్డయింది. ఈసంఘటనకు సంబంధించి పంజాబ్ పోలీసులు 12 మంది అధికారులను సస్పెండ్ చేసారు. వీరిలోముగ్గురు ఇన్‌స్పెక్టర్లు కూడా ఉన్నారు. శాఖాపరమైన దర్యా ప్తునకు కూడా ఆదేశించారు. ఆర్మీకల్నల్ పుష్పిందర్‌భట్ ప్రస్తుతం ఆర్మీ హెడ్‌క్వార్టర్స్‌లో విధుల్లో ఉన్నారు. ఆతని కుమారుడిని తనను పాటియాలా పోలీసులు విపరీతంగా దాడిచేసి కొట్టారన్నారు. ప్రస్తుతం రాజేంద్ర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రోడ్డుపక్కన ఉన్న ఒక ఈటరీవద్ద బాత్ ఆతని కుమారుడు కొన్ని తినుబండారాల కొనుగోలుకోసం కారు ఆపి వెళ్లారు. అక్కడే ముగ్గురు పోలీసులు సివిల్ దుస్తుల్లో ఉన్నవారు కల్నల్‌ను కారును వెంటనే అక్కడినుంచి తీసేయాలని కోరారు. కారుతీస్తే మేం మా వాహనం పార్కుచేసుకుంటామని గదమాయించారు. అందుకు తీవ్ర అభ్యంతరం చెప్పడంతో ఆర్మీ అధికారి, ఆతని కుమారుడిపై దాడి చేసారు. పోలీసులు ముందు గుర్తుతెలీని వ్యక్తులుగా కేసు నమోదుచేసారు. ధాబా యజమాని సమాచారంతో కేసునమోదుచేసారు. అయితే కల్నల్ కుటుంబం మాత్రం పోలీసు అధికారులే ఈ దాడికి బాధ్యత వహించాలని డిమాండ చేసారు. ముందు వారే మాతో గొడవపడ్డారని, ఆసమయంలో వారు తాగినమత్తులో ఉన్నారని మాపై దాడికి దిగారని ఆరోపించారు. కల్నల్ భార్య జస్వీందర్‌భట్ తనభర్త, కుమారుడు తినడంకోసం వారు కారుబయటకు వచ్చాని, పోలీస్ సిబ్బంది అక్కడకు వచ్చి కారుతీసేయాలని గదమాయించారని, నాభర్త అడ్డుచెప్పడంతో వారిలో ఒకరు నాభర్తపై చేయిచేసుకున్నారని ఆ తర్వాత ఇద్దరిపైనా దాడిచేసి తీవ్రంగా గాయపరిచారని అన్నారు. బేస్‌బాల్ బ్యాట్లతో భర్త, కుమారుడిపై దాడిచేసారని, పదునైన ఆయుధాలుకూడా వారివద్ద ఉన్నాయని వారిదాడిలో తన భర్త మోచేయి ఎముక విరిగిందని కొడుకు తలపై బలమైన గాయం అయి దని ఆరోపించారు. సిసిటివి ఫుటేజి ఉన్నప్పటికీ పోలీసులు వివక్షతో వ్యవహరిస్తున్నారన్నారు. పాటియాలా ఎస్ఎస్‌పి నానక్‌సింగ్ 12 మంది పోలీసు సిబ్బంది, ఇన్‌స్పెక్టర్లు హారి బోపరాయ్, రోనీ సింగ్, హర్జిందర్‌ధిల్లాన్‌లు సస్పెండ్‌చేసినట్లు చెప్పారు. సమగ్ర దర్యాప్తుజరిపి బాధితులకు న్యాయంచేస్తామన్నరు. అలాగే సీనియర్ ఆర్మీ అధికారులు కూడా ఢిల్లీలో బాధితులున్న ఆసుపత్రికి వచ్చి పరిస్థితిని వాకబుచేసి వెళ్లారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారకముందే పోలీసులు సస్పెండ్ చేస్తూ చర్యలు చేపట్టారు.

# కేంద్ర మాజీ మంత్రి దేవేంద్రప్రధాన్ కన్నుమూత



దేవేంద్రప్రధాన్ భౌతికకాయం వద్ద నివాళి అర్పిస్తున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మార్చి 17:** కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్రప్రధాన్ ఇంట విషాదం నెలకొంది. ఆయన తండ్రి కేంద్ర మాజీ మంత్రి దేవేంద్ర ప్రధాన్ కన్నుమూసారు. ప్రస్తుతం ఆయన వయసు 84. అనారోగ్యం కారణంగా సోమవారం కన్నుమూసారు. ఆయన మృతిపట్ల పలువురు రాజకీయ నాయకులు సంతాపం తెలుపు తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సైతం దేవేంద్రప్రధాన్ భౌతిక కాయానికి నివాళులర్పిం చారు. కేంద్ర మంత్రి ధర్మేంద్రప్రధాన్ ఆయన కుటుంబ సభ్యులను ప్రధాని పరామర్శించారు. అటల్‌బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వంలో దేవేంద్ర ప్రధాన్ మంత్రిగా పనిచేసారు. ఒడిశా బిజెపి మాజీ అధ్యక్షుడుగా కూడా సేవలందించారు. ఆయన మృతిపట్ల ఒడిశా సీఎం మోహన్ చరణ్‌మాఝీ కూడా స్పందించారు. ఆ ప్రజానాయకుడని సమర్థుడైన పార్లమెంటేరియన్ అని కొనియాడారు. 1999 నుంచి 2001 వరకూ కేంద్ర రవాణా, వ్యవసాయ మంత్రిగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిం చారని గుర్తుచేసారు. ప్రజాప్రతినిధిగా ఎంపిగా ఎన్నో సంక్షేమకార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు.

# పోలీసులపై కక్షకట్టి వీఆర్‌కు పంపిదే వైఎస్సార్సీ ప్రభుత్వం : హోంమంత్రి అనిత

## - వీఆర్‌పై వైఎస్సార్సీ ఎమ్మెల్సీ ఏసురత్నంకు మంత్రి అనిత కౌంటర్



**సచివాలయం,మార్చి 17,ప్రభాత వార్త :** కక్షకట్టి పగబట్టి వైసీపీ ప్రభుత్వం పోలీసులను వీఆర్‌కు పంపిందని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు.ఆ విధానం, సంస్కృతి కూటమి ప్రభుత్వానిది కాదని ఆమె స్పష్టంచేశారు.కొందరు పోలీసులకు ఏళ్ళకేళ్లు గత ప్రభుత్వ జీతాలివ్వలేదని పేర్కొన్నారు.2014-19 కాలంలో వీఆర్‌లో ఉన్న పోలీసులకు సగం జీతం అందించామన్నారు.వీఆర్ సాకుతో గత వైసీపీప్రభుత్వం మూడు నాలుగేళ్ళపాటు ఏ పోలీసుకు పైసా జీతం ఇవ్వలేదన్నారు.టిడిపి సానుభూతిపరులని భావించి జగన్ ప్రభుత్వంలో పోలీసులను వీఆర్‌లో ఉంచారన్నారు.ప్రస్తుతం 199మంది పోలీసులు వీఆర్‌లో ఉన్నారని శాసనమండలికి హోంమంత్రి వివరించారు. గత ప్రభుత్వంలో ఏళ్ళకేళ్ళు జీతాలివ్వకపోయినా ఎందుకు మౌనం వహించారని వైసీపీ ఎమ్మెల్సీ ఏసురత్నాన్ని హోంమంత్రి అనిత సూటిగా ప్రశ్నించారు.పోలీసు అయ్యుండి సాటి పోలీసుల గురించి ఎమ్మెల్సీ ఏసురత్నం నాడెందుకు ప్రశ్నించలేకపోయారో చెప్పాలన్నారు. మానవతా దృక్పథంతో పోలీసుల సంక్షేమానికి కృషిచేస్తున్నామని హోంమంత్రి వెల్లడించారు. వీఆర్‌లో ఉన్నవారికి పూర్తి జీతాలివ్వాలన్న చైర్మన్ మోషేన్ రాజు సూచనను పరిశీలించి తగుచర్యలు తీసుకుంటామన్నారు. అనకాపల్లి జిల్లా చినగుమ్మలూరు వద్ద జరిగిన రొయ్యల పరిశ్రమ బస్సు ప్రమాదంపై హోంమంత్రి అనిత స్పందించారు.రోడ్డు ప్రమాదంపై ఆమె ఆరా తీశారు.క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలందించాలన్నారు. పాయకరావుపేట ఎస్.రాయవరానికి చెందిన బాధితులతో ఫోన్‌లో మాట్లాడి హోంమంత్రి ధైర్యం చెప్పారు.నక్కపల్లి హాస్పటలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను తక్షణమే పరామర్శించి వారి యోగక్షేమాలు చూడాలని స్థానిక నేతలను హోంమంత్రి ఆదేశించారు.

# డిసిసిబిల్లో భారీస్థాయిలో అవినీతి:మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ,మార్చి 17,ప్రభాతవార్తప్రతినిధి:** డీసీసీబీల్లో 2019 నుంచి 24 వరకు భారీ స్థాయిలో అవినీతి జరిగిన మాట వాస్తవమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. దీనికి కారణం డీసీసీబీలలో ఓ విధానం లెక్క లేదన్నారు. ఓ జీవో ఇచ్చి సెక్రటరీలు, డీసీసీబీలను అందరిని బదిలీ చేయాలని వెళ్లామన్నారు. హైకోర్టు దాన్నిస్టే చేశారని.. స్టే వెకేట్ చేయించి ముందుకు వెళతామన్నారు. 9 నెలల్లో వచ్చిన ఫిర్యాదులు అన్నింటిపై వెంటనే యాక్షన్‌కు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సభ్యులు చెప్పిన ప్రతీ విషయంపై ఒక ప్రొసీజర్ ప్రకారం ఆఫీసర్లతో ఓ ఎంక్వైరీ వేస్తున్నామని తెలిపారు. కృష్ణా, గుంటూరు జిల్లాలో జరిగిన అవినీతి ఎక్కడా జరగలేదని.. దాన్ని అంగీకరిస్తున్నామన్నారు. డీసీసీబీ బ్యాంకులకు సంబంధంలేని విషయాలను ఇంక్లూడ్ చేశారన్నారు. అధికారుల ఎంక్వైరీ రిపోర్టు వచ్చిందని... దాని ఆధారంగా మరో ఎంక్వైరీ వేశామన్నారు. ఆ రిపోర్టు రాగానే యాక్షన్ తీసుకుంటామని తెలిపారు. పాతవాళ్ళను 6,7 ని నాబార్డుకు చెప్పి తొలగించి కొత్తవారిని వేయించామన్నారు. ఓ టైం బౌండ్ ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. కింది స్థాయిలో చర్యలు కాదని.. పై స్థాయిలో నుంచి కింది స్థాయి వరకూ చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అవసరం అయితే ముఖ్యమంత్రి తో మాట్లాడి మరిన్ని చర్యలు తీసుకుంటామన్నారు. పీఏసీఎస్ లు, డీసీసీబీలను డిజిటలైజ్ చేయాలని నిర్ణయించామన్నారు. ఏప్రిల్‌తో ఈ బ్యాంకులను కూడా డిజిటలైజ్ పూర్తి చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.సహకార బ్యాంకుల్లో అవకతవకలపై శాసనసభలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర మాట్లాడుతూ.. సుమారు 5వే లకోట్ల రూపాయలు మేర సహకార బ్యాంకుల్లో దోపిడీ జరిగిందని తెలిపారు. ఒక్క గుంటూరు జిల్లాలోనే రూ.600 కోట్ల రూపాయలు రైతుల కోసం పనిచేయాల్సిన బ్యాంకు ద్వారా దోచేశారన్నారు. ఆప్కాబ్, డీసీసీబీ నుంచి ఆర్గనైజ్డ్‌గా జరిగిన కుంభకోణం ఇది అని అన్నారు. పైనుంచి కింది దాకా అధికారంలో ఉన్న వాళ్ళ ఒత్తిడి, పర్యవేక్షణతోనే జరిగిందని తెలిపారు. రైతుల పేరున బోగస్ రుణాలు తీసుకున్నారని ఆరోపించారు. డీసీసీబీ స్థాయిలో త్రీ మ్యాన్ కమిటీ నియమించుకొని అయిదేళ్లలో కాంట్రాక్ట్ బేసిస్‌పై 50 మందిని నియమించుకున్నారని తెలిపారు. వాళ్లకు సంబంధించిన వారు సెంట్రల్ బ్యాంకులో తిష్ట వేసి రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై కొన్ని బ్రాంచ్‌లపై ఒత్తిడి చేశారన్నారు. రెవెన్యూ అధికారులు, డీసీసీబీ అధికారులు కొల్యూడ్ అయి వందల కోట్లు దోచేశారన్నారు. డ్వాక్రా సంఘాల పేరు మీద 3 మ్యాన్ కమిటీ మేనేజ్మెంట్‌లు ఒత్తిడి చేసి ప్రైవేటు బ్యాంకుల నుంచి సెంట్రల్ బ్యాంకులకే మార్చారన్నారు. రూ.200 కోట్లు ఈ విధంగా తినేశారని.... 2 కోట్ల రూపాయల కింద డ్వాక్రా సంఘాలకు లోన్ ఇచ్చి ప్రభుత్వం మారాక ఆయనే డబ్బులు కడుతున్నారన్నారు. పొన్నూరు బ్రాంచ్‌లో వడ్డీ మాఫీ కింద పడే డబ్బులను రెండు కోట్లు బదిలీ చేసుకొని ఇల్లు కట్టి ఇప్పుడు తిరిగి కడుతున్నారన్నారు. వారు ఇప్పటికీ అదే బ్యాంకుల్లో అధికారులుగా ఉన్నారన్నారు. గోడౌన్ల పేర్ల మీద ఆప్కాబ్ నుంచి పీఏసీఎస్ సొసైటీలపై ఒత్తిడి చేసి స్మశానాలలో కడుతున్నారని మండిపడ్డారు.

# అనంతలో 22 నుంచి 24 వరకు మిల్లెట్ మేళా

## ఎ.ఎఫ్.ఎకాలజీ డెరెక్టర్ వై.వి.మల్లారెడ్డి



మిల్లెట్ మేళా పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**అనంతపురం, మార్చి 17, ప్రభాత వార్త బ్యూరో** మన పంటలు, మన వంటలు, మన ఆరోగ్యం అన్న మూడు ప్రధానమైన అంశాలను దృష్టిలో పెట్టుకుని ఈనెల 22 నుంచి 24వ తేది వరకు అనంతపురం నగరంలో మిల్లెట్ మేళాను నిర్వహించాలని తలపెట్టినట్టు ఎఎఫ్ ఎకాలజీ 2డెరెక్టరు వైవి.మల్లారెడ్డి తెలిపారు. అనంతపురం నగరంలోని ఎఫ్ ఎకాలజీ కేంద్రంలో సుస్థిర వ్యవసాయ వేదిక ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని సోమవారం ఉదయం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మూడు రోజుల కార్యక్రమ వివరాల పోస్టరును విడుదల చేశారు. అనంతరం వైవి.మలారెడ్డి మీడియాతో మాట్లాడుతూ చిరుధాన్యాల సాగులో రైతులతో కలసి పనిచేస్తున్న అనేక స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వం కలిపి ఈనెల 22వ తేది నుంచి ఈనెల 24వ తేది వరకు అనంతపురం నగరంలోని పోలిసు కన్వెన్షన్ హాలులో మూడు రోజుల పాటు మిల్లెట్ మేళాను నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇందులో అనేక స్వచ్ఛంద సంస్థలు కలసి ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరుగుతోందన్నారు. ప్రధానంగా వ్యవసాయంలో రసాయనిక వాడకం పెరగడంతోపాటు, వాణిజ్య పంటలు సాగు పెరగాక ప్రజల ఆహారపు ఆలవాట్లలోనూ మార్పులొచ్చాయని చెప్పారు. ఈ మార్పులు అనారోగ్యంపై వెలుతున్నాయన్న ఇప్పుడు అందరినీ కలవరపరుస్తోందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకునే మన వ్యవసాయం, మన పంటలు, మన వంటలు, ఆరోగ్యం వీటన్నింటి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ మేళా ప్రధాన ఉద్దేశ్యమని చెప్పారు. ఇందులో చిరుధాన్యలే కాకుండా వాటితో తయారియన వస్తువులు, వంటలు అందుబాటులో ఉంచడం జరుగుతుందని వివరించారు. అదే విధంగా ఈ సందర్భంగా ప్రత్యేకంగా వీటిపై సదస్సులు నిర్వహించడం జరుగుతందన్నారు. మొదటి రోజు అంటే ఈనెల 22వ తేదిన ఈ మేళా ప్రారంభోత్సవ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి బుడిత రాజశేఖర్, జిల్లా కలెక్టరు వినోద్‌కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. అనంతరం జరిగే ప్రకృతి వ్యవసాయ సదస్సులో ప్రకృతి వ్యవసాయ ఉద్యమకారులు విజయరాం పాల్గొంటారని చెప్పారు. ఇక రెండవ రోజు అంటే 23వ తేదిన చిరుధాన్యలతో ఆరోగ్యం అన్న అంశంపై జరిగే సదస్సుకు స్వతంత్ర శాస్త్రవేత్త ఖాదర్‌వలి పాల్గొని ప్రసంగిస్తారన్నారు. మూడవ రోజు వాతావరణ మార్పులు సుస్థిర వ్యవసాయం అన్న అంశంపై జరిగే సదస్సుకు విశ్రాంత వైస్ ఛాన్సలరు బండి వెంకటేశ్వర్లు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదంచ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్స్ సంస్థ ప్రతినిధి భానజ,టింబక్టు ప్రతినిధి రమేష్‌కుమార్, పాస్ నుండి కిష్టప్ప, ఎఎఫ్ఎకాలజీ మురళీకృష్ణ, రమేష్ సుసర్ల, తిరుమల ఆర్గానిక్ నుండి తిరుపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

## -ఎపి ఎన్జీజిఒ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.వి. శివారెడ్డి



మీడియా సమావేశంలో ఏపీ ఎన్జీజీవో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.వి. శివారెడ్డి

**విజయవాడ,మార్చి 17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన అనంతరం గత ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ వల్ల ప్రస్తుత ప్రభుత్వం ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఏపీ ఎన్జీజీవో సంఘం ప్రభుత్వానికి తగినంత సమయం ఇచ్చామని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.వి. శివారెడ్డి అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల సమస్యలు తదితర అంశాలు మీద చర్చించడానికి ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి ఏపీ జేఏసీ సెక్రటేరియట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏపి ఎన్జీజివో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. విద్యాసాగర్ ను రాష్ట్ర జెఎసి డిప్యూటీ సెక్రటరీ జనరల్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని తెలిపారు. అనంతరం గాంధీనగర్ లోని ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు పూర్తయినప్పటికీ ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల అంశాల మీద దృష్టి సారించకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వంతో ఇప్పటివరకు సామరస్య పూర్వకంగా వివరించిన తమ ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టి సారించాలని కోరుతున్నామన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం తమ సమస్యలపై ఏదైనా కార్యాచరణ ప్రకటిస్తుందేమోనని ఎదురు చూసామన్నారు. ప్రభుత్వం వ్యవహార శైలి ఇలాగే ఉంటే ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లలో అసంతృప్తికి దారితీస్తుందన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ లు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రస్తుత పరిస్థితులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళవలసిన ముఖ్యమైన అంశాలు వంటి వాటిపై జేఏసీ సెక్రటేరియట్ సమావేశంలో చర్చించామన్నారు. ఉద్యోగుల సమస్యలపై దృష్టి సారించాలని, ఉద్యోగులను కూడా ప్రజలలో భాగంగా గుర్తించాలన్నారు. వారి సమస్యలపై కార్యాచరణ సిద్ధం చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పిమ్మట ఒకటవ తారీఖున జీతాలు, పెన్షన్లు చెల్లించడం తప్పితే ప్రభుత్వ ఉద్యోగులకు ఎటువంటి ప్రయోజనాలు కలగలేదని తెలిపారు. ఇంతకుమించి ఇంకొక అడుగు కూడా పడలేదన్నారు. ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జేఏసీ డిప్యూటీ సెక్రటరీ జనరల్ అలపర్తి విద్యాసాగర్ మాట్లాడుతూ వేతన సవరణ గడువు జులై 2023 నుంచి మొదలు కావాల్సి ఉండగా గత ప్రభుత్వం వేతన సవరణ కమిటీని నియమించారని, కానీ వేతన సవరణ కమిటీ చైర్మన్ గత సంవత్సరం రాజీనామా చేసినప్పటికీ, గడువు ముగిసి రెండు సంవత్సరాలు కావస్తున్నాయని, ఇంతవరకు పిఆర్సి కమిటీ చైర్మని నియమించకపోవడం శోచనీయం అని, వెంటనే పిఆర్సి కమిటీ చైర్మన్ నియామకం చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు తీరని నష్టం జరిగిందని, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 25 వేల కోట్ల రూపాయలు బకాయిలను మిగిల్చి వెళ్లిందని, ఏపీ జిఎల్ఐ సంబంధించి ఉద్యోగుల డబ్బులను కూడా ప్రభుత్వం వాడుకొని ఉద్యోగులకు చెల్లింపు చేయకపోవడం వలన ఉద్యోగులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు.

# ఎఐ సాయంతో గుండె జబ్బులు నిర్ధారించే సిర్కాడియావీ యాప్‌ను రూపొందించిన సిద్ధార్థ్



సిర్కాడియావీ యాప్‌ను రూపొందించిన సిద్దార్‌ను అభినందిస్తున్న చంద్రబాబు

**విజయవాడ,మార్చి 17,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడు సెకెన్లలోనే గుండె జబ్బులు నిర్ధారించేందుకు ఏఐ సాయంతో సిర్కాడియావీ యాప్‌ను ఎన్ఆర్ఐ విద్యార్థి సిద్ధార్థ్ ఇటీవల రూపొందించారు. స్మార్ట్‌ఫోన్ ద్వారా గుంటూరు జీజీహెచ్‌లో రోగులకు పరీక్షలు కూడా నిర్వహించారు. విషయం తెలుసుకున్న సీఎం సిద్ధార్థ్‌ను కలిసేందుకు సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. సీఎం చంద్రబాబును ఎన్ఆర్ఐ విద్యార్థి సిద్ధార్థ్ నంద్యాల అనే బాలుడు కలిశాడు. సిద్ధార్థ్ ప్రొఫైల్ తెలుసుకుని సీఎం అతన్నిఅభినందించారు. దాదాపు అరగంట పాటు అతనితో సీఎం ముచ్చటించారు. వైద్యం రంగంలో సేవలందించేలా ఆవిష్కరణలు చేయాలని ప్రపంచ వ్యాప్తంగా తెలుగుజాతి ఎక్కడున్నా అద్భుతాలు సృష్టించాలని తాను ఎప్పుడూ కలలు కంటుంటానని, వాటిని సిద్ధార్థ్‌లాంటి విద్యార్థులు సాధించిన విజయాలు తనకు ఎంతో సంతృప్తినిస్తాయని అన్నారు. ఏఐలో మరిన్ని ఆవిష్కరణలు చేయాలని సీఎం సూచించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.
అదే సమయానికి అక్కడకి వచ్చిన సిద్ధార్థ్‌ను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందించారు. అనంతపురానికి చెందిన వీరి కుటుంబం 2010లో అమెరికాలో స్థిరపడింది. సీఎంను కలిసిన వారిలో సిద్ధార్థ్ తండ్రి మహేష్, ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉన్నారు.

# ప్రజాప్రతినిధులకు ఉపశమనం కలిగించేలా క్రీడా పోటీలు :శాప్ చైర్మన్ రవినాయుడు



సమావేశంలో క్రీడా పోటీల గురించి వివరిస్తున్న రవినాయుడు

**విజయవాడ, మార్చి17,ప్రభాత వార్తప్రతినిధి:**ప్రజాప్రతినిధులకు ఉపశమనం కలిగించేదిశగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా శాసనసభ్యులు, శాసనమండలి సభ్యుల క్రీడలను సమర్థవంతంగా నిర్వహిస్తుందని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు తెలిపారు.ఈ పోటీలకు శాప్ ఆధ్వర్యంలో సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. సోమవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎంఎల్ఎలు,ఎంఎల్‌సీల క్రీడలకు సంబంధించి విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో అన్ని ఏర్పాటు చేసామన్నారు క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, త్రోబాల్, థగ్ ఆఫ్ వార్, తదితర కోర్టులను పరిశీలించి ట్రయల్ గేమ్స్ నిర్వహించారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు, క్రీడా శాఖా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు క్రీడలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ప్రత్యేకంగా ఒక కమిటీని ఏర్పాటు చేశారన్నారు. దానిలో భాగంగానే కమిటీ సభ్యులంతా గత పదిరోజులుగా ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామన్నారు. ప్రజాప్రతినిధుల క్రీడా సంబరాల్లో 13 క్రీడలను నిర్వహించనున్నామని, మంగళవారం మధ్యాహ్నం క్రీడా శాఖా మంత్రి, స్పీకర్ కలిసి క్రీడలను సాయంత్రి ప్రారంభిస్తారన్నారు. 20వ తేదీన క్రీడలు ముగిసిన తర్వాత గెలుపొందిన బహుమతులు ప్రదానం చేస్తారన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తూ ప్రజాప్రతినిధులను సైతం క్రీడల్లో భాగస్వాములను చేస్తుందన్నారు. తద్వారా వారి నియోజకవర్గాల్లోనూ క్రీడలను అభివృద్ధి చేసేందుకు దోహదపడుతుందన్నారు. ముఖ్యంగా శాసనసభ్యుల క్రీడలతో ఐజీఎంసీ స్టేడియం అభివృద్ధికి నోచుకోవడం సంతోషకరమన్నారు. క్రీడల నిర్వహణపై సమీక్ష..మూడురోజులపాటు జరిగే ప్రజాప్రతినిధుల క్రీడలను ఆయా స్టేడియాల్లో ప్రాధాన్యతా క్రమంలో నిర్వహించనున్నట్లు క్రీడల కమిటీ సభ్యులైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వివరించారు. క్రీడల నిర్వహణకు సంబంధించి శాప్ కోచ్‌లు, డీఎస్డీఓలతో సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఒక్కో డీఎస్డీఓకు ఒక్కో క్రీడను కేటాయించారు. వారికి కేటాయించిన క్రీడలకు సంబంధించి జట్టులను, మ్యాచులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. తొలుత థగ్ ఆఫ్ వార్, క్రికెట్, వాలీబాల్, త్రోబాల్, టెన్నిస్, కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, రన్నింగ్, టెన్నికాయిట్ క్రీడలను నిర్వహిస్తామని వెల్లడించారు.

# వృద్దురాలిపై యువకుడు అత్యాచారయత్నం

## - కేసు నమోదు చేసిన పోలీసులు

**వరికుంటపాడు (నెల్లూరు), మార్చి 17, ప్రభాతవార్త :** మండలంలోని ఓ గ్రామంలో ఇంటిలో నిద్రిస్తున్న సమయంలో 84 ఏళ్ల వృద్దురాలి పై అత్యాచారయత్నానికి పాల్పడిన ఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై రఘునాథ్ తెలిపిన వివరాల మేరకు వృద్దురాలు ఒకటే ఇంట్లో ఉండటం గమనించి ఆమెపై అత్యాచారయత్నానికి ప్రయత్నిస్తుండగా ఆమె బిగ్గరగా కేకలువేయడంతో చుట్టు పక్కల వాళ్ళు రావడంతో యువకుడు పరారయ్యాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రఘునాథ్ తెలిపారు.

# అలిపిరి పాదాల మండపం ఆలయంలో అష్టబంధన మహా సంప్రోక్షణ



**తిరుమల,మార్చి 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి అలిపిరి పాదాలమండపంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ,శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో అనుబంధంగా ఉన్న గోదా అమ్మవారి ఆలయంలో అష్టబంధన మహాసంప్రోక్షణ శాస్త్రోక్తంగా జరిపించారు. సోమవారం ఉదయం 6గంటల నుండి 7.30గంటల వరకు యాగ శాలలో వైదిక కార్యక్రమాలు, మహాపూర్ణాహుతి నిర్వహించారు. ఉదయం కుంభప్రదక్షణ, వృషభలగ్నంలో కళావాహనం, అక్షతారోహణ, మహాసంప్రోక్షణ నిర్వహించారు. బాలాలయ సంప్రోక్షణలో ఆలయంలోని ముఖమండపంలో నమూనా ఆలయం ఏర్పాటుచేసి గర్భాలయంలోని మూలవర్ల చిత్రపటాలను ఏర్పాట చేశారు. ఉదయం నుండి రాత్రివరకు ఆలయ అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా మహాసంప్రోక్షణ పూర్తిచేశారు.

# ఓపెన్‌స్కూల్ పదో తరగతి ప్రశ్నపత్రం రోడ్డు పాలు

## పోలీసు స్టేషన్ నుంచి సెంటర్‌కు తీసుకెళ్తుండగా ఘటన - విచారణకు ఆదేశించిన కలెక్టర్

**అనంతపురం న్యూటౌన్, మార్చి 17 ప్రభాతవార్త** ఓపెన్‌స్కూల్ పదో తరగతి ప్రశ్నపత్రం రోడ్డుపాలు అయిన ఘటన అనంతపురం జిల్లా రాయదుర్గంలో చోటు చేసుకుంది. ప్రశ్నపత్రాలను పోలీసు స్టేషన్ నుంచి పరీక్ష కేంద్రానికి తీసుకెళ్తుండగా ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటన జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్ దృష్టికి వెళ్లడంతో విచారణకు ఆదేశించారు. ఈనెల 17వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు పదో తరగతి రెగ్యులర్, ఓపెన్‌స్కూల్ పదో తరగతి పరీక్షలు జరుగునున్నాయి.అందులో భాగంగా ఓపెన్‌స్కూల్ పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభం అయ్యాయి. ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా ఐదు సెంటర్లను ఏర్పాటు చేశారు. ఉదయం 9:30 గంటల నుండి 12:45 గంటల వరకు పరీక్ష జరిగింది. ఏడు మంది విద్యార్థులకు గాను ఐదు మంది మాత్రమే హాజరై మిగిలిన ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఓపెన్‌స్కూల్ పరీక్షలకు సంబంధించి రాయదుర్గంలో నాలుగు సెంటర్లను ఏర్పాటు చేశారు. ఆ రెండు సెంటర్లకు ఒకే చీఫ్ సూపరింటెండెంట్ ఈశ్వరప్ప (గుమ్మగట్ట మండలం నేత్రపల్లి హైస్కూల్ స్కూల్ అసిస్టెంట్)ను నియమించారు. ఆయన ఉదయం దాదాపు 8:30 గంటలకు స్థానిక పోలీసు స్టేషన్‌కు వెళ్లి హిందీ ప్రశ్నపత్రాలను ఒక కవర్‌లో తీసుకొని బైకు బ్యాగులో పెట్టుకొని సెంటర్‌కు బయలుదేరారు. సెంటర్‌కు చేరుకున్న తర్వాత బ్యాగులోని ప్రశ్నపత్రాలు లేకపోవడంతో అక్కడే బందోబస్తులో ఉన్న పోలీసులకు చెప్పడం జరిగింది. అప్పుడు సీఎస్‌తో పాటు పోలీసులు చుట్టు ప్రక్కల వెతికారు. అయితే అప్పుడు పరీక్ష సమయం ప్రారంభం కావడంతో విషయాన్ని విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లితే పక్కన సెంటర్ల నుంచి ఒక ప్రశ్నపత్రం తెచ్చుకొని హాజరైన ఒక విద్యార్థికి పరీక్ష పెట్టినారు. పరీక్ష ముగిసిన తర్వాత పడిపోయిన ప్రశ్నపత్రాన్ని వెతుకుంటూ ఎటు నుంచి వచ్చారో అటుగానే వెళ్తుండగా...మధ్యాహ్నం 3 గంటలకు పోలీసు స్టేషన్‌కు కొంత దూరంలోనే రోడ్డు పక్కన ప్రశ్నపత్రాల కవర్ దొరికింది. అయితే జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్ దృష్టికి వెళ్లడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ డీఈవోను విచారణకు ఆదేశించారు. అప్పుడు డీఈవో, డీవైఈవో, స్థానిక ఎంఈవో కలిసి మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు విచారణ చేశారు. విచారణ నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేయనున్నారు. అయితే ఈ ఘటనలో పూర్తిగా సీఎస్‌దే నిర్లక్ష్యం అని అధికారులు నిర్ధారణకు వచ్చారు. అయితే ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, విద్యాశాఖ కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

# వేద పరిరక్షణకు కృషి చేయాలి

## కంచి కామకోటి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి



**తిరుపతి విద్య మార్చి 17 ప్రభాత వార్త** గ్రామ స్థాయి నుంచి దేశంలోని అన్ని ప్రాంతాలలో వేద పరిరక్షణకు కృషి జరగాలని కంచి కామకోటి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి పిలుపునిచ్చారు.ఎస్వీ వేదిక్ వర్సిటీ,మహర్షి సాందీపని వేద విద్యా ప్రతిష్ఠాన్ సంయుక్తం ఆధ్వర్యంలో వేదిక్ వర్సిటీ వేదికగా మూడు రోజుల పాటు జరగనున్న వేద సమ్మేళనం కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది.ఈ సంద ర్భంగా వర్సిటీలో వేదపండితులు, అతిథులు, విద్యార్థులు పెద్ద ఎత్తున శోభాయాత్రను చేపట్టారు.ఈ కార్యక్రమానికి ఆయన వర్చువల్ విధానంలో ముఖ్యఅతిగా పాల్గొని ప్రసం గించారు. భారతీయుల జీవనశైలి వేదాల ఆధారంగానే ఉందని, వేద రక్షణే లోకరక్షణగా భావించాలన్నారు.వేద ప్రచారంతో మనుషుల్లోని విరక్తి భావాలను తొలగించవచ్చన్నారు. వేదాలతో జ్యోతిషం, పురాణాలు,ఇతిహాసాలు, నీతి శాస్త్రం,యోగ శాస్త్రం అనుసంధానం చేసి వాటి సారాన్ని సమాజానికి అందించాలి సూచించారు. విశిష్ట అతిథులు ఎన్ఎస్యూ వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి,వేదిక్ వర్సిటీ వీసీ రాణిసదాశివమూర్తి, సాందీపని రాష్ట్రీయ వేద విద్యా ప్రతిష్టానం సచివులు ఆచార్య విరూపాక్ష జడ్డీపాల్ మాట్లాడుతూ వేదాలు మానవ జీవన విధానాన్ని తెలియజేస్తాయన్నారు. వేద పరిరక్షణతోనే దేశపరిరక్షణ సాధ్యమన్నారు. ధార్మిక చైతన్యం పెరగాలని, వేదం అభ్యసించిన వారు సైనికుల్లా దేశ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ భాస్కరుడు,గణేష్ భట్, పీఆర్ఓ టి బ్రహ్మాచారులు,పలు రాష్ట్రాలనుంచి విచ్చేసిన వేద పండితులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల్లో 5 మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం

## అసెంబ్లీలో వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ మార్చి 17,ప్రభాతవార్తప్రతినిధి:** గత ప్రభుత్వం కొత్త పిహెచ్ సిలను నిర్మిస్తామంటూ ఆర్భాటంగా చేపట్టిన నాడు నేడు కార్యక్రమం అసంపూర్తిగానే మిగిలిపోయిందని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. కొత్త పిహెచ్సిల నిర్మాణంపై శాసనసభలో సభ్యులడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ గత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు సక్రమంగా బిల్లులు చెల్లించనందువల్లే పనులన్నీ అసంపూర్తిగా మిగిలిపోయాయన్నారు. ప్రత్యేకించి విశాఖ జిల్లా పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యుడు పంచకర్ల రమేష్ బాబు సబ్బవరం పిహెచ్ సికి సంబంధించి అడిగిన ప్రశ్నపై మంత్రి స్పందిస్తూ ఈ వివరణ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో రు.1.04 కోట్ల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించారని, అయితే కాంట్రాక్టర్ మాత్రం రు.24 లక్షల మేర పనులు మాత్రమే చేసి, నాటి ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించకపోవటంతో పనులు నిలిపివేశారన్నారు. తరువాత ఐదు సార్లు టెండర్లు పిలిచినప్పటికీ చేసిన పనులకు బిల్లులు రావన్న భయంతో కాంట్రాక్టర్లెవరూ ముందుకు రాలేదన్నారు. ఈ నేపథ్యంలో అక్కడ కొత్త పిహెచ్సిని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిదని, త్వరలోనే అందుకు సంబంధించిన టెండర్లు పిలిచి పనులను ప్రారంభిస్తామని మంత్రి వివరించారు. సభ్యులడిగిన సిహెచ్సి అప్ గ్రేడేషన్ ప్రతిపాదనను కూడా తాము పరిశీలిస్తామన్నారు. ప్రతి పిహెచ్సికి రు.1.43 లక్షల వంతున కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం ద్వారా నిధులు మంజూరు చేసిందని మంత్రి గుర్తు చేశారు. గత ప్రభుత్వం రు.670 కోట్ల అంచనా వ్యయంతో 1972 పిహెచ్సి ల నిర్మాణ పనులు ప్రారంభించినప్పటికీ బిల్లుల చెల్లింపు సమస్యతో కాంట్రాక్టర్లు కేవలం రు.426 కోట్ల మేర పనులు మాత్రమే పూర్తి చేశారన్నారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

మంగళవారం 18 - మార్చి - 2025




# పది పరీక్షలు ఆరంభం..అయిదుగురు గైర్ హాజరు..ఎండ తీవ్రతకు అల్లడిన విద్యార్థులు



**రాజమహేంద్రవరం రూరల్ ( మండపేట ) మార్చి 17, ( ప్రభాతవార్త ) :** మండపేట టౌన్, రూరల్ లో సోమవారం పదవ తరగతి పరీక్షలు ఆరంభం అయ్యాయి. తెలుగు పరీక్ష జరిగింది. తొమ్మిది పరీక్షా కేంద్రల్లో 1778 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరు కావలసి ఉండగా వారిలో 1773 మంది పరీక్ష లు హాజరయ్యారు. ఐదుగురు గైర్ హాజరయ్యారు. ఉదయం నుండి ఆయా పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద సందడి నెలకొంది. తల్లిదండ్రులు తమ చిన్నారులను సెంటర్ వద్ద కు తీసుకొని వచ్చారు. పరీక్ష గదులు రోల్ నెంబర్ లు చూసేందుకు విద్యార్థులు పోటీ పడ్డారు. వారికి సిబ్బంది సహకరించారు. కాగా సోమవారం ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఎండ తీవ్రత ఎక్కువగా వుంది. దీంతో పరీక్షలు రాసిన విద్యార్థులు ఇక్కట్లు పడ్డారు. కాగా ఎక్కడిక్కడ మంచినీటి వసతి కల్పించారు. వైద్య సిబ్బంది అందుబాటు లో వున్నారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. మండపేట మండల విద్యాశాఖాధికారి నాయుడు రామచంద్రరావు , సోమిరెడ్డి ల పర్యవేక్షణ లో పరీక్షలు నిర్వహించారు. మండపేట ఏడిద రోడ్డు శ్రీ వేగుళ్ళ సూర్యారావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పోలీస్ స్టేషన్ సమీపంలోని డాక్టర్ పాలడుగు సత్యవతి చంద్రమౌళి జడ్పీ హైస్కూల్, మండపేట పెద్దకాలవ సమీపంలోని సెయింట్ ఆన్స్ స్కూల్, గుమ్మిలేరు రోడ్ లోని భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్ లలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాశారు. మండలంలోని ఏడిద జడ్పీ హైస్కూల్, తాపేశ్వరం శ్రీ పోలిశెట్టి సత్తిరాజు భూషణం జడ్పీ హైస్కూల్,ద్వారపూడి లోని బాలుర జడ్పీ హైస్కూల్, బాలికల జడ్పీ హైస్కూల్ లలో పది పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

# ప్రతీ కుటుంబంలోనూ ఒక పారిశ్రామికవేత్త ఉండాలి : డి.పి.ఎం.అన్నపూర్ణ



**మామిడికుదురు , మార్చి 17 ( ప్రభాతవార్త ) :** మామిడి కుదురు మండలం మహిళా సమ్మైక్య పరిధిలో ప్రతి కుటుంబంలోనూ ఒక పారిశ్రామికవేత్త ఉండాలన్న లక్ష్యంతో విజయవాడ ఎస్.ఇ. ఆర్.పి.ముఖ్యకార్య నిర్వహణ అధికారి ఆదేశాల మేరకు కార్యాచరణ చేపడుతున్నామని డి.పి.ఎం.. డి.వి.ఎల్.అన్నపూర్ణ పేర్కొన్నారు.సోమవారం మామిడికుదురు మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలోని మామిడికుదురు మండలంలో నగరం క్లస్టర్ పరిధిలో 5 గ్రామ పంచాయతీలు అనగా అప్పనపల్లి,పెదపట్నం, నగరం, పెదపట్నంలంక ,మొగలికుదురు, గ్రామ పంచయతీలను ఎంచుకొని ప్రతి ఎస్.హెచ్.జి.సభ్యురాలు వారి యొక్క అప్పు వివరాలు వారి కుటుంబ వివరాలు,2025-26 సంవత్సరంలో వారు నిర్వహించే జీవనోపాధుల కార్యక్రమంపై ఎటువంటి రుణాలు అవసరం అవుతాయి ఎప్పుడు అవసరమౌతాయి అనే దానిపై ప్రణాళికను రూపొందించు కునేందుకు నగరం క్లస్టర్ లో ఉన్న 5 గ్రామ పంచాయతీలను ఒక పైలట్ ప్రాజెక్ట్ కింద సర్వే చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఎం..ఎ. గణేష్, హెచ్.డి.ఏ.పి.ఎం.విజయలక్ష్మి, ఉన్నతి ఏ.పి.ఎం.సామ్యుల్, మండల సమాఖ్య ఏ.పి.ఎం. .డి.వరాల బాబు, సి.సి.ఎస్.ఆనందబాబు,ఎం.ఎస్.అకౌంట్ కె.నాగార్జున,మండలమహిళాసమాఖ్య ఓబిలు, వి.ఓ.ఏ.లు పాల్గొన్నారు.

# ' పీజీఆర్ఎస్ 'లో జనసేన నాయకుల ప్రమేయం సరికాదు



**పిఠాపురం , మార్చి 17, ( ప్రభాతవార్త ) :** ' పాడా ' కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో జనసేన నాయకుల ప్రమేయం సరికాదని, ప్రజాసంఘాల నాయకులు తప్పు పట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ' పాడా ' లో పీజీఆర్ఎస్ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహణ విషయమై, ప్రజలకు ముందస్తు సమాచారం అందించడంలో సంబంధిత శాఖ అధికారులు విఫలమయ్యారన్నారు.అర్జీదారులు ఇబ్బందులు పడేలా కార్యాలయం గదులు ఉన్నాయన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారిణి దృష్టికి తీసుకువెళ్లగా, జనసేన నాయకులు సమాధానం ఇవ్వడం శోచనీయమన్నారు. ఈ గ్రీవెన్స్, అధికారులు నిర్వహిస్తున్నారో...? జనసేన నాయకులు నిర్వహిస్తున్నారో...?, అర్థం కావడం లేదని, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో జనసేన నాయకుల ప్రమేయం తగదన్నారు.

' పాడా ' లో నిర్వహించే పీజీఆర్ఎస్ గ్రీవెన్స్, అధికారుల అజమాయిషిలోనే జరిపించి, అర్జీదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు సాకా రామకృష్ణ, సిఐటియు నాయకుడు కుంచె చిన్న,ఇతర ప్రజా సంఘాల నాయకులు ఖండవల్లి సుబ్బారావు, బల్లిపాటి శ్రీను, నక్క లోవ, తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ ద్వారా వరిచేలకు ఎరువులు, పురుగు మందుల పిచికారీ పై అవగాహన



**మామిడికుదురు , మార్చి 17 ( ప్రభాతవార్త ) :** డొక్కాసీతమ్మ ఫెడ్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ పి. గన్నవరం వారి ఆధ్వర్యంలో మామిడి కుదురు మండలం లోని గెద్దాడ గ్రామంలో డ్రోన్ ద్వారా వరిచేలకు ఎరువులు మరియు పురుగుమందులు పిచికారి చేసే విధానం పై రైతులకు సోమవారం అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డ్రోన్ కి సంభందించిన టెక్నికల్ టీం రైతులతో మాట్లాడుతూ డ్రోన్ ద్వారా పిచికారి చేయటం వలన ఖర్చులు తగ్గి సమయం వృధా కాకుండా వరి చేలకు పిచికారి చేస్తున్న మందులు ప్రభావవంతంగా పని చేస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ ఆరుమిల్లి లాల్ బహదూర్,కంపెనీ సీఈఓ దొంగ రామ మోహన్, డైరెక్టర్ యర్రంశెట్టి సాయిబాబు, ఆదర్శ రైతు జాన ప్రభాకర్,కంపెనీ డైరెక్టర్స్, షేర్ హోల్డర్స్ పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు



**అంబాజీపేట , మార్చి 17, ( ప్రభాతవార్త ) :** డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో సోమవారం నుంచి జరుగుతున్న పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.కె.సలీమ్ బాషా తెలిపారు. మండలంలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి సలీమ్ బాషా పరిశీలించారు.అంబాజీపేట మండలంలో జరిగిన పది పబ్లిక్ పరీక్షలకు నలుగురు విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు ఎంఈఓలు కె.వెంకటేశ్వరరావు,మోకా ప్రకాష్ లు తెలిపారు. అంబాజీపేట,పుల్లేటికుర్రు, తొండవరం జెడ్పీ హైస్కూళ్లలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలలో 456 మంది పరీక్ష రాయల్సి ఉండగా 452 మంది హాజరయ్యారన్నారు. మూడు కేంద్రాల్లోను పది పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**కోనసీమ బ్యూరో,మార్చి 17, ( ప్రభాతవార్త ) :** పదవ తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం పదవ తరగతి పరీక్షా కేంద్రమైన కొంకాపల్లి మున్సిపల్ హైస్కూల్ లో పరీక్షల నిర్వహణ సరళి ని ఆయన పరిశీలించారు.పదవ తరగతి పరీక్షలు మార్చి 17 వ తేదీ నుండి ప్రారంభమైన నేపథ్యం లో ప్రశాంత వాతావరణం లో పరీక్షలు నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రం లోని తరగతి గదుల్లోకి వెళ్లి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. విద్యార్థులు పరీక్షలు రాసేటప్పుడు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు.

# గ్రీవెన్స్ అర్జీలురీఓపెన్ కి ఆస్కారం లేకుండా పరిష్కరించాలి : కలెక్టర్ మహేష్ కుమార్



**కోనసీమ బ్యూరో , మార్చి 17 ( ప్రభాతవార్త )** ప్రజా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి గ్రీవెన్స్ కార్యక్రమంలో అందే అర్జీలను నాణ్యతతో రీ ఓపెన్ కు ఆస్కారం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం అమలాపురం కలెక్టరేట్లోని గోదావరి భవన్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి, డిఆర్ఓ బిఎల్ఎన్ రాజకుమారి, డిఆర్డిఏపిడి డాక్టర్ శివ శంకర్ ప్రసాద్, డ్వామాపిడి మధుసూదన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణమూర్తి అర్జీదారుల నుండి సుమారుగా 170 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను నిర్ణీత గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. జిల్లా అధికారుల ందరూ గ్రీవెన్స్ అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి తప్పకుండా వ్యక్తిగతంగా అర్జీలను ఓపెన్ చేసి చూడాలన్నారు. వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి అవగాహన చేసుకోవడం, క్షేత్రస్థాయిలో అర్జీదారుని వద్దకు వెళ్లి సమస్య గురించి మాట్లాడడం, సమస్యను పరిష్కరించలేని పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారులకు వివరించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రస్థాయిలో ఆడిట్ టీములు అర్జీదారులకు ఫోన్ చేసి అర్జీల పరిష్కారం పై సంతృప్తి చెందారా లేదా అన్న విషయాన్ని అడిగి తెలుసుకుంటున్నారని, అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. మండల, డివిజన్ స్థాయిలో గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని, సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు జిల్లా కేంద్రానికి రావలసిన అవసరం లేకుండా ఆయా మండల , డివిజన్ కేంద్రాలలో అర్జీలను సమర్పించి పరిష్కార మార్గాలు పొందొచ్చన్నారు. ఈనెల 24,25 న అమరావతిలో కలెక్టర్స్ కాన్ఫరెన్స్ నిర్వహించనున్న నేపథ్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు సంబంధించి శాఖల వారీగా సంబంధిత శాఖలలో ఉన్న సమస్యలను నివేదిక రూపంలో కలెక్టరేట్కు సమర్పించాలన్నారు.ఈ నెల 18 నుంచి 20 వరకు శాఖల వారీగా జిల్లా స్థాయిలో సమీక్షించి జిల్లాలోని ప్రధాన సమస్యలను కలెక్టర్స్ కాన్ఫరెన్స్లో రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించే దిశగా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు అమలాపురం రూరల్ మండలం చింతాడ గరువు ఎంపీటీసీ వెాటూరి కనకదుర్గ, వెాటూరి వెంకటేశ్వరరావు దంపతులు అమలాపురం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి కలెక్టర్ ప్రారంభించారు. గ్రీవెన్స్ కార్యక్రమం లో వినతులు సమర్పించడానికి వచ్చిన అర్జీదారులకు కలెక్టర్ మజ్జిగను అందించారు. గత 3 సంవత్సరాలుగా వేసవిలో కలెక్టరేట్లో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్న కనకదుర్గ, వెంకటేశ్వర రావు దంపతులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు, డిసిహెచ్ఎస్ కార్తీక్, సిపిఓ వెంకటేశ్వర్లు, ఎస్ ఈ ఆర్డబ్ల్యూఎస్ సిహెచ్ ఎన్ వి కృష్ణారెడ్డి, డిపిఓ శాంత లక్ష్మి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ టి.ప్రసాద్, ఎస్ ఈ పిఆర్ రామకృష్ణారెడ్డి , జిల్లా పౌరసరఫరాల అధికారి ఉదయభాస్కర్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ : ఎమ్మెల్యే నానాజీ



**కాకినాడ రూరల్ ,మార్చి 17 ( ప్రభాతవార్త )** రాష్ట్రవ్యాప్తంగా నేటి నుండి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థిని, విద్యార్థులకు కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ ఆల్ ది బెస్ట్ అంటూ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు పాటించి విద్యార్థులు అందరూ మంచి ఆహారం తీసుకొని ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని విద్యార్థులను ఆశీర్వదించారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

**రౌతులపూడి, మార్చి 17 ( ప్రభాతవార్త ) :** 10వ తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలో ములగపూడిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఏ.మల్లవరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, రౌతులపూడి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. మూడు కేంద్రాల్లో రెగ్యులర్ విద్యార్థులు582 పరీక్షకు హాజరు కావలసి ఉండగా 578 మంది విద్యార్థులు హాజరయ్యారు. నలుగురు విద్యార్థులు హాజరు కాలేదు. ప్రైవేట్ విద్యార్థులు 15 మంది హాజరు కావాల్సి ఉండగా ముగ్గురు మాత్రమే హాజరయ్యారు. 12 మంది విద్యార్థులు హాజరు కాలేదని ఎంఈఓ2 గాడి కొండబాబు తెలిపారు. ప్రతి కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. తొలిరోజు లాంగ్వేజ్ పరీక్ష తెలుగు ప్రశాంతంగా ముగిసింది.

# ' పాడా ' లో పీజీఆర్ఎస్ కు 44 అర్జీలు

## - ప్రతీ సోమవారం గ్రీవెన్స్ ఇక్కడే :' పాడా ' పీడీ చైత్ర వర్షిణి



**పిఠాపురం , మార్చి 17, ( ప్రభాతవార్త ) :** పాడా ( పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ) కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు 44 అర్జీలు వచ్చాయని, ఇక నుంచి ప్రతీ సోమవారం ' పాడా ' కార్యాలయంలోనే పీజీఆర్ఎస్ గ్రీవెన్స్ నిర్వహిస్తామని, ' పాడా ' ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.చైత్ర వర్షిణి అన్నారు. పట్టణంలోని స్థానిక పాడా కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు పీజీఆర్ఎస్ గ్రీవెన్స్ నిర్వహించి, అర్జీదారుల నుండి ఆమె అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా పాడా పీడీ చైత్ర వర్షిణి మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని, రెవెన్యూ విభాగానికి సంబంధించి 15, మున్సిపాలిటీ విభాగానికి సంబంధించి 15, ఎక్సైజ్ విభాగానికి సంబంధించి 1, ఆర్ అండ్ బి విభాగానికి సంబంధించి 2, ఇతర విభాగాలకు సంబంధించి 11, మొత్తం 44 అర్జీలు వచ్చాయన్నారు.అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని, కార్యాలయం వద్ద అర్జీదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు కూడా చేశామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గంలోని, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# తొలిరోజు 10వ తరగతి పరీక్షలు ప్రశాంతం : కలెక్టర్ పి.ప్రశాంతి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , మార్చి 17, ( ప్రభాతవార్త ) :** సోమవారం జరిగిన పదవ తరగతి పరీక్షల నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడుపరిశీలించారు. స్థానిక లాలా చెరువు మునిసిపల్ కార్పొరేషన్ హై స్కూల్ లో పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తనిఖీ చేశారు. తరగతి పరీక్షల కేంద్రం లో కల్పించిన మౌలిక సదుపాయాలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకి తగిన త్రాగునీటి సరఫరా విధానం, పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు పై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మాల్ ప్రాక్టీస్ కి అవకాసం లేకుండా సజావుగా పరీక్షలు నిర్వహించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా పాఠశాల విద్య అధికారి కె వాసుదేవ రావు ఉన్నారు. స్థానిక దానవాయిపేట మునిసిపల్ కార్పొరేషన్ హై స్కూల్ పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, అక్కడి ఏర్పాట్ల పై అధికారులకి సూచనలనుఇచ్చారు.

# ఉత్సాహంగా ప్రారంభమైన ఆదిత్య ప్రో కార్టింగ్ ఎండురన్స్ ఛాంపియన్ షిప్ - 2025



**గండేపల్లి , మార్చి 17 ( ప్రభాతవార్త ) :** ఆదిత్య విశ్వవిద్యాలయం లో ఆదిత్య ప్రో కార్టింగ్ ఎండురన్స్ "ఛాంపియన్ షిప్ 2025 సీజన్-5" పోటీలుఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్రం లో గల ఇంజనీరింగ్ కళాశాలల నుండి తమిళనాడుఊ రాష్ట్రం నుంచి ఈ ఛాంపియన్ షిప్ పోటీల్లో 13 టీమ్ లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్స్ లర్ డా. ఎం. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పోటీలలో పాల్గొన్న టీమ్ లకు శుభాకాంక్షలు తెలిపారు. వైస్ ఛాన్సలర్ డా.ఎం.బి. శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు టీమ్ స్పిరిట్ లభిస్తుందని ఒకరి అభిప్రాయాలను ఒకరు గౌరవించడం నేర్చుకోవడం జరుగుతుందని పోటీలు అనగా ఏవరో ఒకరు విజేతగా నిలుస్తారు అయితే పోటీలో పాల్గోవడమే గొప్ప అవకాశం అని ఇటువంటి చక్కటి పోటీలను ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి నిర్వహిస్తున్న ఆదిత్య యాజమాన్యానికి,మెకానికల్ విభాగం వారికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మెకానికల్ విభాగం అధిపతి డా. భీమేష్ రెడ్డి మాట్లాడుతూ ఇది ఆదిత్య నిర్వహిస్తున్న ప్రో కార్టింగ్ ఎండురన్స్ ఛాంపియన్ సీజన్ 5 అని ఈ పోటీలలో పాల్గొన్న కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పోటీలలో బ్రేక్ టెస్ట్, ఇంజన్ టెస్ట్, డిజైన్ స్పీడ్ టెస్ట్ తదితర విభాగాలలో నిష్ణా తులైన న్యాయనిర్ణేతలు పరీక్షించి విజేతలను నిర్ణయిస్తారని విజేతలకు 4 లక్షల నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పోటీలో పాల్గొనే విద్యార్థులకు వసతి,భోజన సదుపాయాలు సమకూర్చడం జరిగింది అని ఎటువంటి అసౌకర్యం జరగకుండా పూర్తి పారదర్శకంగా పోటీలు నిర్వహించే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు డా. సతీష్ రెడ్డి తెలిపారు.

బెలూన్లు ఎగరవేసి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ యం.శ్రీనివాస రెడ్డి,వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎం బి.శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ అకడమిక్స్ డాక్టర్ యస్ .రమాశ్రీ, రిజిస్టర్ డాక్టర్ జి.సురేష్, వివిధ విభాగాల డీన్ లు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ,ఎస్ డి వి వి .యస్ .భీమేశ్వర రెడ్డి ,కోఆర్డినేటర్స్ .కే .నాగ సురేష్, అడ్డూరి సీతా రామమూర్తి , యం .శంకర్ సాయి రామ్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# నాటుసారా నిర్మూలనే నవోదయం 2.0 లక్ష్యం : కలెక్టర్ మహేష్ కుమార్

**కోనసీమ బ్యూరో , మార్చి 17 ( ప్రభాతవార్త ) :**

నాటు సారా నిర్మూలనే లక్ష్యంగా నవోదయం 2.0 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. సోమవారం అమలాపురం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ శాఖ ముద్రించిన నవోదయం 2.0 గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూనాటు సారా తాగడం మూలంగా ఎంతోమంది చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోతున్నారని, దీనివల్ల కుటుంబాలు చిన్నాభిన్నమై సామాజికంగా ఆర్థికంగా వీధిన పడుతున్నాయన్నారు. దీన్ని గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాటు సంపూర్ణ నిర్మూలన ధ్యేయంగా నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించింది అన్నారు. నవోదయం 2.0 కార్యక్రమాల ద్వారా నాటు సారా దుష్ఫలితాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం, నాటు సారాకు బానిసలు అయిన వారికి పునరావాసం కల్పించడం, నాటు సారా అమ్మకమే వృత్తిగా జీవించే వారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వం యొక్క ముఖ్య లక్ష్యమని తెలిపారు. నాటు సారా అపరిశుభ్రమైన వాతావరణంలో, అశాస్త్రీయమైన పద్ధతులతో అనుభవం లేని వ్యక్తులచే తయారు చేయబడుతుందని.. ఇటువంటి నాటు సారాను తాగితే చనిపోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుందన్నారు. జిల్లాలో ఎవరైనా నాటు సారా తయారుచేసినా, రవాణా చేసినా, నిల్వచేసినా, అమ్మకాలు జరిపినా చట్టరీత్యా నేరమని ప్రొహిబిషన్ చట్టం ప్రకారం 8 సంవత్సరాల జైలు శిక్ష, ఐదు లక్షల రూపాయల వరకు జరిమానా విధించబడునని కలెక్టర్ హెచ్చరించారు. నాటు సారా తయారీకి అవసరమైన ముడి పదార్థాలైన బెల్లం, నవసార మొదలైన వాటిని సరఫరా చేయడం కూడా చట్టరీత్యా నేరమన్నారు. జిల్లాలోని పౌరులందరికీ అవగాహన కల్పించి జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దే విధంగా అధికారులందరూ కృషిచేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎవరైనా నాటు సారా విక్రయిస్తున్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 14405 కి సమాచారం అందివ్వాలని జిల్లా ఎక్సైజ్ సూపరింటెంట్ ఈ కె యస్ యస్ కె డి వి ప్రసాద్ తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం నాటు సారా రహిత సమాజం దిశగా జిల్లాని తద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుదామంటూ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఏ డాక్టర్ శివ శంకర్ ప్రసాద్, జిల్లా అటవీ అధికారి ఎంవి ప్రసాద్ రావు, ఏ ఈ ఎస్ జి అమరబాబు, అమలాపురం, రాజోలు, రామచంద్రపురం, కొత్తపేట ఎక్సైజ్ సీఐలు వి సత్యనారాయణ, కే వీరబాబు ,పి శ్రీనివాసులు ,కే కాత్యాయని ఎల్ చిరంజీవి, రెవెన్యూ పోలీస్ ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ల కాన్ఫరెన్స్ నేపథ్యంలో శాఖపరంగా సమగ్ర నివేదిక అందజేయాలి : కలెక్టర్ పి ప్రశాంతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , మార్చి 17 ( ప్రభాతవార్త ) :**

కలెక్టర్ల కాన్ఫరెన్స్ నేపథ్యంలో జిల్లాలోని 38 ప్రాధాన్యత శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలు, ఆయా శాఖల కార్యకలాపాల్లో భాగంగా రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో నిర్దేశించిన ప్రధాన పనితీరు సూచికలను అనుసరించి నివేదికలు సిద్ధం చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. స్థానిక కలక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం కలెక్టర్ల కాన్ఫరెన్స్ నేపథ్యంలో జిల్లా అధికారులకి జిల్లా కలెక్టర్ సూచనలను జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ ప్రతి శాఖకు సంబంధించి రాష్ట్ర జిల్లా స్థాయిలో నిర్దేశించిన ప్రధాన పనితీరు సూచికల ఆధారంగా సమగ్ర నివేదికలను సిద్ధం చేయాలన్నారు. ఇందుకు సంబంధించి నిర్ణీత పట్టికలను ఆయా శాఖాధిపతులకు పంపడం జరిగిందని వాటిలో నివేదికలు సిద్ధం చేసి మంగళవారం సమీక్ష చేసే



సమయానికి అందజేయాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నిర్వహించే కలెక్టర్ల సమావేశంలో విశ్లేషించే అంశాల ఆధారంగా జిల్లా శాఖల అధికారులకు నిర్దేశించిన సంక్షేమ అభివృద్ధి పథకాలు సంబంధించి సమగ్ర నివేదికను సిద్ధం చేయాలన్నారు. నివేదికలను సమర్పించే క్రమంలో ప్రాధాన్యత అంశాలు వాటిని అమలుపరిచే విధానం సంబంధించి నివేదికల సమకలియక తప్పనిసరి అని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రాధాన్యత కార్యక్రమాల అమలు తీరు, అందుకు క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన ప్రణాళికల ఆధారంగా నివేదిక సిద్ధం చేయాలన్నారు. జిల్లా స్థాయిలో వివిధ శాఖల పరిధిలో దీర్ఘకాలికంగా పెండింగ్ ఉన్న అంశాలపై కూడా నివేదికను పిపిటి లో పొందు పరచడం ముఖ్యం అన్నారు. సంక్షిప్తంగా, సమగ్రంగా, స్పష్టత కలిగి నివేదికల రూపకల్పన చెయ్యాలని కలెక్టర్ ప్రశాంతి వివరించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పాలసీ నిర్ణయం తీసుకోవలసిన అంశాలు, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయవలసిన నిధులు అనుమతులు తదితర అంశాల తో కూడి సమగ్ర నివేదిక రూపొందించాల్సి ఉందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు సంక్షేమ పథకాల అమలు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన ప్రధాన పనితీరు సూచికలు ఆధారంగానే నివేదిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొంటూ, చెప్పవలసిన విషయం ఖచ్చితత్వం కలిగి ఉండాలన్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డిఆర్ఓ టి సీతారామమూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ( గెయిల్ )ఎం రాజా రమేష్ ప్రేమ్ కుమార్, ఎస్ డి సి (ఓ ఎన్ జీ సీ) పి భాగ్యవతి, సిపిఓ ఏ అప్పలకొండ, డి ఎన్ డి ఓ లు పి. వీణా దేవి, ఏ. స్లీవా రెడ్డి , ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అయోడిన్ లోపం రాకుండా పౌష్టికాహారం తీసుకోవాలి

**రావులపాలెం, మార్చి 17 ( ప్రభాతవార్త ) :**



అయోడిన్ లోపిస్తే ఎన్నో అనారోగ్య సమస్యలు వస్తాయని దీనిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలని ఐజిడి జిల్లా కోఆర్డినేటర్ కే.శ్రీనివాస్, బడుగు సుబ్బాయమ్మ తెలిపారు. రావులపాలెం మండలం ఈతకోట జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం ఇన్ స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అయోడిన్ లోపం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పిస్తూ పోషణ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యకరమైన వంట పద్ధతులు, పౌష్టికాహారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయా అంశాలపై పోటీలు, రింగ్ గేమ్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయుడు కె.ఎస్.వి.కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# 23 న గౌహతిలో ఫ్యాషన్ టూర్

**రాజమహేంద్రవరం రూరల్ , మార్చి 17 ( ప్రభాతవార్త ) :**

ఫ్యాషన్ అనుభవాల భవిష్యత్తును రూపొందించడానికి తాము కట్టుబడి ఉన్నాము అనిహౌఎఫ్ డీసీఐ చైర్మన్ సునీల్ సేథి అన్నారు. మార్చి 23వ తేదీన గౌహతిలో బ్లెండర్స్ ప్రైడ్ వన్ అండ్ ఓన్లీ ఫ్యాషన్ టూర్ నిర్వహించనున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా పాలు నగరాల్లో తమ ఫ్యాషన్ టూర్ నిర్వహిస్తున్నామని, దీనికి మంచి ఆదరణ వచ్చింది అన్నారు. ఇటీవల విశాఖలో నిర్వహించిన ఫ్యాషన్ టూర్ కి కూడా విశేష ఆదరణ పొందిందని చెప్పారు. గాయకుడు రిత్విజ్ మాట్లాడుతూ బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ లో ప్రదర్శన ఇవ్వడం ఒక అద్భుతమైన అనుభవమన్నారు 'ది వన్ అండ్ ఓన్లీ' ఎన్ వోగ్ అనుభవాల వేదికగా ఎలా రూపు దిద్దుకుంటుందో చూడటం ఉత్సాహంగా ఉంది" అని క్యూరేటర్ ఆశిష్ సోని అన్నారు. ఫ్యాషన్, టెక్నాలజీ మరియు వినోదాన్ని మిళితం చేసి వైజాగ్ లో బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ లో తమన్నా భాటియా ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. ఆమె ర్యాంప్ వాక్ తో ఫ్యాషన్ కొత్త పొంకలు తొక్కిందన్నారు. ఫ్యాషన్ టూర్ వైభవోపేతంగా జరిగిందని, ఈ సాయంత్రం ఫ్యాషన్ యొక్క భవిష్యత్తు కు జీవం పోస్తూ తమన్నా భాటియా షోస్టాపర్గా రన్వే పై నడవగా అక్షత్ బన్సల్ యొక్క బ్లోనీ యువతను ఆకట్టుకుందన్నారు. అద్భుతమైన ఆవిష్కరణలు ఆవిష్కృతమవుతున్నప్పుడు రిత్విజ్ యొక్క ప్రత్యక్ష సంగీత ప్రదర్శన ఉత్సాహాన్ని తారా స్థాయికి చేర్చింది.

# కలెక్టర్ విసి కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అధికారులు

**రౌతులపూడి , మార్చి 17 ( ప్రభాతవార్త ) :**

కాకినాడ జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ సగిలి సన్మోహన్ నిర్వహించిన విసి కాన్ఫరెన్స్లో మండల అధికారులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో విసి కాన్ఫరెన్సును వారు వీక్షించారు. పి జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలను సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం ఉండాలన్నారు. మళ్లీ మళ్లీ రీ ఓపెన్ అయ్యేలా ఉండరా దన్నారు. గతంలో నిర్మించుకున్న గృహ నిర్మాణ దారులు బిసి, ఎస్.సిలకు అదనంగారూ 50 వేలు పెంచడం జరిగిందన్నారు.



ఈ సమావేశంలో ఎండిఓ జి. శివరామకృష్ణయ్య, తాసిల్దార్ ఎస్వీ నరేష్, హౌసింగ్ ఏఈ వీరబాబు, వీఆర్వోలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభం



**గండేపల్లి , మార్చి 17 ( ప్రభాతవార్త ) :**

పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు మండలంలో 495 మంది విద్యార్థులకు గాను 488 మంది విద్యార్థులు హాజరై ఏడుగురు విద్యార్థులు హాజరు కాలేదు. మొదటిరోజు పరీక్షలు మండలంలోని మూడు కేంద్రాలలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. గండేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని మండల అభివృద్ధి అధికారి నాతి బుజ్జి, మండల విద్యాశాఖ అధికారి కె హెచ్ నాయక్ సందర్శించారు. సందర్శన లో భాగంగా పరీక్ష నిర్వాహకులు, వైద్య సిబ్బంది పోలీసు శాఖ వారితో పరీక్షల నిర్వహణ సౌకర్యాల గురించి చర్చించారు .విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు.

# స్టీల్ వాటర్ బాటిళ్లు పంపిణీ



**కోనసీమ బ్యూరో ( కపిలేశ్వరపురం ) , మార్చి 17 ( ప్రభాతవార్త ) :**

మండపేటకు చెందిన అవని ఎకో లైఫ్ సంస్థ అధినేత పి పద్మావతి సౌజన్యంతో కపిలేశ్వరపురం మండలం పడమర ఖండ్రిక విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్ ఉచితంగా పంపిణీ చేశారు. పడమర ఖండ్రిక ఏం పిపి ఎస్ స్కూల్ లో ఈ కార్యక్రమం నిర్వహించారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి పర్యావరణ హితం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్పర్సన్ సిహెచ్ నాగమణి ప్రధానో పాధ్యాయులు టి వీర్రాజు, పడమర కండ్రిక ఏఎన్ఎం సిహెచ్ బేబీ, వెల్ఫేర్ అసిస్టెంట్ నవీన్, సాయి కృష్ణ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# వాలంటీర్లును ఉంచుతారా..? తీసేసారా..నిగ్గు తేల్చండి

## వాలంటీర్లు ను మోసం చేసిన కూటమి ప్రభుత్వం..మండలి లో ఎమ్మెల్సీ తోట ఫైర్

**కోనసీమ బ్యూరో ( మండపేట) మార్చి 17 ( ప్రభాతవార్త ) :**



నగర,గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలతో మమేకమైన వాలంటీర్ లను ఉంచుతున్నారా తీసేస్తున్నారా స్పష్టంగా ప్రభుత్వం సమాధానం ఇవ్వాలని మండపేట నియోజకవర్గ వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు నిలదీశారు. శాసన మండలి సమావేశంలో ఆయన ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. వాలంటీర్స్ పై కూటమి ప్రభుత్వం మాట్లాడిన పదజాలాన్ని ఖండించారు. టిడిపి, బిజెపి, జన సేన కూటమి ప్రభుత్వం వాలంటీర్స్ నమ్మించి మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఏడాది సెప్టెంబర్లో ఎన్టీఆర్ జిల్లాలో వరదలు వచ్చినప్పుడు డిజార్డర్ మేనేజ్మెంట్ అన్ని సచివాలయ, పంచాయితీ సిబ్బందులతో పాటు వాలంటీర్స్ కూడా విధుల్లో పాల్గొనాలని లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మెమోను జారీ చేశారని గుర్తు చేశారు. ఆ మెమో నెంబర్ 2544493 తేది 7.9. 2024 ను ఆయన ఉదాహరించారు. కూటమి ప్రభుత్వం వాలంటీర్లు తో అవసరాలు తీర్చుకున్న తర్వాత నవంబర్ 2024 వరకు వాలంటీర్లకు సి.ఎఫ్.ఎం.ఎస్. ఐడి లు ఉన్నా 2,56,000 లక్షల వాలంటీర్ల ను మోసం చేసి విధుల నుండి తొలగించారన్నారు. ఇంత క్లియర్ గా విధుల్లో వాడుకున్నప్పుడు వారి ఉద్యోగాలకి కూడా గ్యారంటీ ఇవ్వాలనీ ఆయన గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం వాలంటీర్స్ జీతాలను రూ. 5,000 వేల నుండి రూ. 10,000 వేలకు పెంచుతామని మోసం చేయడమే కాకుండా వారి ఉద్యోగాలను కూడా ప్రశ్నార్థకం చేసిందని కౌన్సిల్ సాక్షిగా తోట తన గళాన్ని వినిపించారు. తమ ప్రభుత్వం తప్పు చేసిందని తమరు తప్పు పట్టినా పరవాలేదని చిత్తశుద్ధి ఉంటే మీనమేషాలు లెక్కించకుండా కూటమి ప్రభుత్వం వెంటనే వాలంటీర్స్ అందరిని తగిన ఉద్యోగాలు ఇచ్చి వారికి న్యాయం చేయాలన్నారు. ఒక మంత్రి అయితే వాలంటీర్స్ కు జీతం రూ.10,000 పెంచిన తరువాత చించినాడ స్వీట్లు, జున్ను ,పూతరేకులతో తన్ను కలవండి సంతోషిస్తానని ఎన్నికల్లో ప్రచారం చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

# పోలేరమ్మకు రజత కిరీటం సమర్పణ

**కోనసీమ బ్యూరో , మార్చి 17 ( ప్రభాతవార్త ) :**



పెదపళ్ళ గ్రామదేవత పోలేరమ్మ అమ్మవారికి గ్రామానికి చెందిన జాస్తి వంశీకులు వెండి కిరీటాన్ని సమర్పించారు. రూ. 2. 7లక్షలు విలువైన వెండితో రూపొందించిన ఈ కిరీటాన్ని సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి సమర్పించారు. కీ. శే జాస్తి సుబ్బన్న, లక్ష్మి నరసమ్మ, సూరన్న, సత్యవతి, శ్రీరాములు సూరమ్మ దంపతు లు, వారి వారసులు అందరూ కలిసి ఈ కిరీటాన్ని తయారు చేయించి అమ్మవారికి అలంకరింపచేశారు. కార్యక్రమంలో జాస్తి భాస్కరరావు, వీర్రాజు, దాసరి శారదాదేవి, జాస్తి వెంకటేశ్వరరావు, జాస్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సహనం ఇస్లాం సందేశం.. ఎస్ఐ ఓ ఐవైఏం ఆద్వర్యంలో ఇఫ్తార్ విందు

**కోనసీమ బ్యూరో ( మండపేట ) , మార్చి 17 ( ప్రభాతవార్త ) :**

మండపేట గాంధీనగర్ అల్-ఆమీన్ మస్జిద్ లో ఎస్ఐఒ , ఐవై ఏం ఆధ్వర్యంలో ఆత్మీయ మిత్రులకు ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమం లో రావులపాలెం జమాఅతె ఇస్లాం హింద్ అధ్యక్షులు పాల్గొన్నారు. రమాజన్ నెల విశిష్టతను తెలియజేశారు. ఖుర్ఆన్ సర్వమానవాళి కోసం ఆవతరించిన గ్రంథమని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ముస్లిం యువకులు నిర్వహించిన ఇలాంటి ఇఫ్తార్ విందు సుహృద్భావ వాతవరణానికి ప్రతీకగా నిలుస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ ఒ జిల్లా బాధ్యులు షుఐబ్, స్దానిక అధ్యక్షులు తల్హా, ఐ వై ఏం స్దానిక అధ్యక్షులు అబ్దుల్ హమీద్, కులమతాలకు అతీతంగా ఆధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ వినతులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి : కలెక్టర్ సగిలి సన్మోహన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , మార్చి 17 ( ప్రభాతవార్త ) :**

ప్రతివారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజల నుంచి అందుతున్న వినతులకు అధిక ప్రాధాన్యతనిచ్చి లబ్ధిదారుల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్,జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ. సత్యనారాయణబీ కేఎస్ఈజెడ్ ఎస్డీసీ కెవీ.రామలక్ష్మిబీ సీపీవో పీ.త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ. శ్రీనివాస రావులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా నలు మూలలా నుంచి వచ్చిన ప్రజలనుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు.



ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచి స్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం- 404 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులు ఎప్పటికప్పుడు పురస్కారింబడాలన్నారు. ఈ వినతులకు అధిక ప్రాధాన్యతనిచ్చి పరిష్కరానికి అధికారులు తగిన చర్యలు చేపట్టాలన్నారు. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అర్జీదారుని సమస్యకు తగిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజా భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడంతో పాటు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో వ్యవసాయ శాఖ, రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక వద్ద ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేశారు. ప్రకృతి వ్యవసాయం కింద సాగు చేసిన వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, మిల్లెట్స్, పండ్లు ఈ స్టాల్లో ఉంచారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు..13 మంది గైర్హాజరు



**మామిడికుదురు , మార్చి 17 ( ప్రభాతవార్త ) :**

మామిడికుదురు మండలంలో పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. రెగ్యులర్ విద్యార్థులు1048 మందికి గాను 1037 మంది హాజరయ్యారని అదే విధంగా ఐదు గురు ప్రైవేట్ విద్యార్థులకు గాను ముగ్గురు హాజరయ్యారని మొత్తం 1053 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 1040 మంది హాజరు అయ్యారని,13 మంది గైర్హాజరు అయినట్టు మండల విద్యాశాఖాధికారులు లక్ష్మీనారాయణ,వెంకన్నబాబు తెలిపారు. మండల పరిధిలోని ఐదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోనూ ఒక ప్రైవేటు పాఠశాలలోనూ మొత్తం ఆరు పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేశామన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# అర్జున్ S/O వైజయంతి టీజర్ లాంచ్ ఈవెంట్

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ ఫ్యామిలీ డ్రామా అర్జున్ S/O వైజయంతి ఫస్ట్ లుక్ పోస్టర్, ప్రీటీజర్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. విజయశాంతి ఈ చిత్రంలో పవర్ ఫుల్ పాత్రని పోషిస్తున్నారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించిన అర్జున్ S/O



వైజయంతిని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా సునీల్ బలుసు నిర్మించారు. ఈ చిత్ర టీజర్‌ని మేకర్స్ లాంచ్ చేశారు. ఐపీఎస్ ఆఫీసర్ విజయశాంతి విధి నిర్వహణలో నేరస్థులపై కాల్పులు జరపడంతో టీజర్ ప్రారంభమవుతుంది. చావుకి ఎదురెళ్ళిన ప్రతిసారి ఆమెకు కొడుకు అర్జున్ ముఖం గుర్తుకు వస్తుంది. వైజాగ్‌లో నేరస్థులని నియంత్రించడంలో పోలీసులు, కోర్టులు రెండూ విఫలమైనప్పుడు, అర్జున్ పరిస్థితని తన చేతుల్లోకి తీసుకుంటాడు. చట్టాన్ని ధిక్కరించే ఎవరినీ శిక్షించ కుండా ఉండనివ్వనని విజయశాంతి చెప్పడం, అర్జున్ అమ్మకు బర్త్ డే విషెష్ చెప్పడంతో టీజర్ ఎండ్ అవ్వడం చాలా ఇంట్రస్టింగ్‌గా వుంది. అర్జున్ S/O వైజయంతిలో దర్శకుడు ప్రదీప్ చిలుకూరి యాక్షన్, డ్రామా, భావోద్వేగాలను అద్భుతంగా బ్లెండ్ చేశాడు. మదర్ డ్యూటీ, కొడుకు కోపం, మంచి, చెడుల మధ్య ఒక ఎపిక్ స్టోరీగా ప్రెజంట్ చేశాడు. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో లేడి సూపర్ స్టార్ విజయశాంతి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ టీజర్ మీ అందరికీ నచ్చిందని భావిస్తున్నాను. ఈ కథ నాకు చాలా నచ్చింది. కళ్యాణ్ రామ్ నిజంగానే రాముడు లాంటి బాలుడు. తనకి చాలా మంచి మనసుంది. చాలా ఆప్యాయంగా చూసుకున్నారు. ఎక్కడా ఇబ్బంది కలిగించకుండా సినిమా త్రూ అవుట్ కేర్ తీసుకున్నారు. ఈ సినిమాతో నాకు బాబుకి చాలా చక్కటి బాండ్ ఏర్పడింది. సరిలేరు నీకెవ్వరు తర్వాత ఒక యాక్షన్ సినిమా చేయమని చాలామంది కోరారు. ఈ సినిమాలో అలాంటి యాక్షన్ కుదిరింది. నా అభిమానులకి ఈ సినిమాతో ఫుల్ మీల్స్ దొరుకుతుందని భావిస్తున్నాను అన్నారు. హీరో నందమూరి కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులకు, నందమూరి అభిమానులకు నా హృదయపూర్వక నమస్కారాలు. అమ్మ (విజయశాంతి) చేసిన కర్తవ్యం సినిమాని ఎవరు మర్చిపోలేం. ఈ సినిమా కథని డైరెక్టర్ ప్రదీప్ చెప్తుంటే కర్తవ్యం సినిమాలో వైజయంతి క్యారెక్టర్‌కి కొడుకు పుడితే ఎలాంటి ఇన్సిడెంట్స్ జరుగుతాయి అనేది ఈకథ అన్నారు. అయితే అమ్మ ఒప్పుకుంటేనా ఈ సినిమా చేద్దామని అన్నాను. ఈ సినిమా మెయిన్ పిల్లర్ అమ్మ. ఈవయసులో కూడా అమ్మ ఎలాంటి డూప్‌లేకుండా అద్భుతమైనటువంటి స్టన్స్ చేశారు. పృథ్వి చాలా అద్భుతమైనటువంటి క్యారెక్టర్‌చేశారు. యానిమల్ సినిమా ఎంత పేరు తీసుకొచ్చిందో, తెలుగులో ఈ సినిమా అంతా గుర్తింపు తెస్తుందని ఆయన మొదటి రోజు నుంచి చెప్పారు. ఈ సినిమాకి ఆయనే డబ్బింగ్ చెప్పారు. మా ప్రొడ్యూసర్స్ ఎక్కడా కాంప్రమైజ్ అవ్వలేదు. సినిమా పాజిటివ్ యాటిట్యూడ్‌తో చేయడం జరిగింది.

# 21న 'టుక్ టుక్' రిలీజ్

ఫాంటసీ, మ్యాజికల్ అంశాలతో ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో, ఫ్రెష్ కంటెంట్‌తో రాబోతున్న చిత్రం టుక్ టుక్. హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు, సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి సి.సుప్రీత్ కృష్ణ దర్శకుడు. చిత్రవాహిని, ఆర్ వై జి సినిమాస్ పతాకంపై రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీ వరుణ్, శ్రీరాముల రెడ్డిలు ఈచిత్రాన్ని నిర్మించారు. మార్చి 21న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా దర్శకుడు సోమవారం సుప్రీత్ కృష్ణ పాత్రికేయులతో ముచ్చటించారు. ఆ విశేషాలివి.

**ఈ సినిమా ద్వారా ఏం చెప్పాలనుకుంటున్నారు?** ఓ క్రికెట్ యాడ్‌లో ఓ వెహికల్ చూసినప్పుడు కలిగిన ఆలోచన ఇది. వెహికల్‌కు లైఫ్ ఉంటే ఎలా ఉంటుంది అనే ఆలోచన నుంచి వచ్చిన కథ ఇది. ఈ అంశానికి కమర్షియల్ ప్యాకేజీని కలిపి చేసిన చిత్రం టుక్ టుక్. **గతంలో వచ్చిన బొమ్మ బాట బంగారు బాట, మెకానిక్ మామయ్య, కారు దిద్దిన కాపురం చిత్రాలకు ఈ చిత్రానికి ఏమైనా పోలిక ఉంటుందా?** పోలిక ఏమీ లేదు. ఆ సినిమాల నుంచి ప్రేరణ పొందలేదు. ఇది కంప్లీట్ వర్జినల్ స్టోరీ. **ఆర్టిస్టుల ఎంపిక ఎలా జరిగింది?** సినిమాలో ముగ్గురు టీనేజ్‌అబ్బాయిలు అవసరం అందుకే హర్ష, కార్తికేయ, మధును తీసుకున్నాను. అడిషన్ చేసి తీసుకున్నాను. వర్క్ షాప్స్ జరిపి చిత్రీకరణ చేశాం.



దర్శకుడు సుప్రీత్ కృష్ణ

**అసలు ఈ కథాంశం ఏమిటి?** చిత్తూరు నేపథ్యంలో 90 నుండి 20వ దశకంలో జరిగే స్టోరీ. టుక్ టుక్ టైటిల్ వెనుక కూడా ఓ కథ ఉంది. సౌండ్‌ని టైటిల్‌గా పెట్టాలని పెట్టాం. మూవీ చూస్తే తెలుస్తుంది. దీనికి టైటిల్ ఎందుకు పెట్టారు అనే దానికి ఓ అర్థం వుంటుంది. నా నేటివిటి చిత్తూరు నేపథ్యం కావడం నాకు ఈ సినిమాకు ప్లస్ అయ్యింది. ఈ సినిమాలో వెహికల్ పాత్రను ఎలా డిజైన్ చేశారు. గతం, వర్తమానం, భవిష్యత్ అన్ని తెలిసిన స్కూటర్. మనం ఏదైనా ప్రశ్న అడిగితే దానికి తనదైన శైలిలో సమాధానం చెబుతుంది. ట్రైలర్‌లో చూసినట్టుగానే చిన్న హ్యూమర్ కోసం ఆ వెహికల్ ఉంటుంది. కానీ ఆ వెహికల్ వెనుక మంచి ఎమోషన్ ఉంటుంది. **రోషన్ నటించిన కోర్టు హిట్ అవ్వడం మీకు ఎంత వరకు ప్లస్ అవుతుందని అనుకుంటున్నారు?** కోర్టుతో పాటు మా సినిమాపై కూడా రోషన్ మంచి నమ్మకంతో ఉన్నాడు. సినిమా హిట్ అవ్వడం, కోర్టు హిట్‌అవ్వడం మా మూవీకి కూడా ప్లస్ అవుతుంది. **ఈ చిత్రంలో టుక్‌టుక్ వెహికల్ కాకుండా ఇంకా హైలైట్స్ ఏమిటి?** ఫాంటసీ మ్యాజికల్ పవర్స్ ఉన్నాయి. వెహికల్ కాకుండా ఈ చిత్రంలో చాలా లేయర్స్ ఉన్నాయి. టుక్ టుక్ వెనకలా ఉందేమిటి? అది దెయ్యమా? దేవుడా అనేది సినిమాలో ఆసక్తికరంగా ఉంటుంది.

# 'కపుల్ ఫ్రెండ్లీ' షూటింగ్ కంప్లీట్

సంతోష్ శోభన్ హీరోగా నటిస్తున్న సినిమా "కపుల్ ఫ్రెండ్లీ". ఈ చిత్రంలో మానస వారణాసి హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్‌గా నిర్మిస్తోంది. అజయ్ కుమార్ రాజు.పి కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యూజికల్ రొమాంటిక్ లవ్ స్టోరీ మూవీగా తెరకెక్కుతున్న "కపుల్ ఫ్రెండ్లీ" సినిమా తాజాగా షూటింగ్ పూర్తి చేసుకుంది. "కపుల్ ఫ్రెండ్లీ" సినిమా టైటిల్ కొత్తగా ఉండి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఇప్పటికే రిలీజ్ చేసిన ఈ సినిమా వీడియో గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ఆడియెన్స్‌కు ఒక సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వనుంది. ఈ సినిమా తెలుగు తమిళ ఆడియో రైట్స్‌ను ఆదిత్య మ్యూజిక్ తీసుకుంది. త్వరలోనే "కపుల్ ఫ్రెండ్లీ" సినిమా తెలుగు, తమిళ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



నటీనటులు సంతోష్ శోభన్, మానస వారణాసి, తదితరులు

టెక్నికల్ టీమ్: ఆర్ట్: మైఖేల్ బీఎఫ్‌ఏ, ఎడిటర్: గణేష్ శివ, డీవోపీ: దినేష్ పురుషోత్తమన్, మ్యూజిక్: ఆదిత్య రవీంద్రన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్ఎస్ వర్మ, సమర్పణ: యూవీ క్రియేషన్స్, నిర్మాణం:యూవీ కాన్సెప్ట్స్, అజయ్ కుమార్ రాజు. పి., పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్), రచన, దర్శకత్వం: అశ్విన్ చంద్రశేఖర్.

# '12ఎ రైల్వే కాలనీ' టైటిల్, టీజర్ విడుదల

అల్లరి నరేష్ బోల్డ్ అండ్ యూనిక్ ప్రాజెక్ట్స్‌తో అలరిస్తున్నారు. తన అప్ కమింగ్ ప్రాజెక్ట్ మరొక ఎక్స్ యిటింగ్ డిఫరెంట్ మూవీ అవుతుందని హామీ ఇస్తుంది. పొలిమేర, పొలిమేర 2 చిత్రాలతో పాపులరైన డాక్టర్ అనిల్ విశ్వనాథ్, ఈ ప్రతిష్టాత్మక వెంచర్‌కు కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ అందించడంతో పాటు షోరన్నర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రఖ్యాత నిర్మాణ సంస్థ శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై శ్రీనివాసా చిట్టూరి నిర్మించారు. పవన్ కుమార్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ నాని కాసరగడ్డ దర్శకత్వంతో పాటు ఎడిటింగ్‌ని నిర్వహిస్తారు. ఈ సినిమా టైటిల్‌ను ఒక స్పైన్ చిల్లింగ్ టీజర్ ద్వారా రిలీజ్ చేశారు. ఈ చిత్రానికి 12ఎ రైల్వే కాలనీ అని ఇంట్రస్టింగ్ టైటిల్ పెట్టారు, టీజర్ సినిమా కథను గ్లింప్స్ లా ప్రజెంట్ చేసింది. అల్లరి నరేష్ ఒక కిటికీ దగ్గర నిలబడి, ఆలోచనలో, ధ్యాన ముద్రలో కనిపించడంతో టీజర్ బిగెన్ అవుంతుంది. వైవా హర్ష వాయిస్ ఓవర్‌లో కొంతమందికి మాత్రమే ఆత్మలు ఎందుకు కనిపిస్తాయో, రాబోయే అతీంద్రియ అంశాలను ఎందుకు సూచిస్తుందో ప్రశ్నిస్తుంది. టీజర్ వింతైన, కలవరపెట్టే సంఘటనలు ఎక్స్ యిటింగ్‌గా వున్నాయి, ప్రతి పాత్ర కూడా అనుమానాస్పదంగా వుంది. అల్లరి నరేష్ పాత్ర ఒకరిని షూట్ చేసి నవ్వడం ప్రేక్షకులను ఆ పాత్ర గురించి మరింత తెలుసుకోవాలనే ఆసక్తిని కలిగించేలా వుంది. అల్లరి నరేష్ డిఫరెంట్ షేడ్స్‌తో మరో ఆసక్తికరమైన పాత్రను పోషించగా, పొలిమేరా సిరీస్ ఫేమ్ డాక్టర్ కామాక్షిభాస్కర్ల కథానాయికగా నటించారు. సాయి కుమార్, వైవా హర్ష, గెటప్ శ్రీను, సద్దాం, జీవన్ కుమార్, గగన్ విహారి, అనిష్ కురువిల్లా మధుమణి కీలక పాత్రలు పోషిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ కుశేందర్ రమేష్ రెడ్డి, సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో క్యాలిటీ వర్క్ టైటిల్‌టీజర్‌లోస్ట్రాంగ్ ఇంపాక్ట్‌ని క్రియేట్ చేశాయి.





మృణాల్ ఠాకూర్ నయా లుక్

# ఆది కెరీర్‌ను మలుపు తిప్పే 'షణ్ముఖ'

ఆది సాయికుమార్, అవికాగోర్ జంటగా నటిస్తున్న డివోషనల్ థ్రిల్లర్ షణ్ముఖ. ఈ చిత్రానికి షణ్ముగం సాప్పని దర్శకుడు. శాసనసభ అనే పాన్ ఇండియా చిత్రంతో అందరికి సుపరిచితమైన సంస్థ సాప్‌బ్రో ప్రొడక్షన్స్ సంస్థ తమ ద్వితీయ చిత్రంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. సాప్పని బ్రదర్స్ సమర్పణలో తులసీరామ్ సాప్పని, షణ్ముగం సాప్పని, రమేష్ యాదవ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సన్సేషనల్ సంగీత దర్శకుడు రవి బసూర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. కాగా ఈ చిత్రం ప్రీరిలీజ్ వేడుక హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంగీత దర్శకుడు రవి బసూర్ మాట్లాడుతూ, శాసనసభ సమయంలో నాకు పరిచయమైన షణ్ముగం సాప్పని కోసం ఈ సినిమాచేశాను. ఎప్పుడూ ఏదో ఒకటి కొత్తగా చేయాలనే తపన అతనిలో కనిపిస్తుంది. హీరో ఆది నటన అందర్నీ ఆకట్టుకుంటుంది. ఆదికి ఈ సినిమా కెరీర్‌లో మంచి సినిమాగా ఉండాలని



కోరుకుంటున్నాను అన్నారు. ఎంపీ రఘునందన్ మాట్లాడుతూ, షణ్ముఖ ఈ టైటిల్‌లోనే ఎంతో ప్రత్యేకతఉంది. ఆది కెరీర్‌కు మలుపుతిప్పే సినిమాలా ఉండాలని కోరుకుంటున్నాను. గొప్ప నటుడు సాయికుమార్ వారసుడిగా ఆదికి మంచి పేరు ఉంది. ఈ సినిమాలోని నటీనటులకు, సాంకేతిక నిపుణులకు అందరికి మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. షణ్ముఖ టైటిల్‌కు తగ్గట్టుగా దర్శకుడు షణ్ముగం ఈ చిత్రం చూపించాడు.

# 'కిస్ కిస్ కిస్సిక్' ప్రిరిలీజ్

మోస్ట్ ఎవైటెడ్ హోల్సమ్ ఎంటర్‌టైనర్ కిస్ కిస్ కిస్సిక్ ప్రామెసింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో మంచి బజ్ క్రియేట్ చేస్తోంది. శివ్ హారే దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో శుశాంత్, జాన్య జోషి, విధి వంటి న్యూ ట్యాలెంట్ పరిచయం అవుతుండగా, విజయ్ రాజ్, మురళీ శర్మ వంటి అనుభవజ్ఞులైన నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని గణేష్ ఆచార్య భార్య విధి ఆచార్య (వి2ఎస్ ప్రొడక్షన్) నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించిన గణేష్ ఆచార్య స్వయంగా కొరియోగ్రఫీ చేస్తున్నారు. అద్భుతమైన ట్రాక్ రికార్డ్ వున్న మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ మల్టీ లాంగ్వేజ్‌లో గ్రాండ్ రిలీజ్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈచిత్రం మార్చి 21న తెలుగు, తమిళం,మలయాళం, కన్నడ భాషల విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రిరిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రిరిలీజ్ ప్రెస్ మీట్‌లో గణేష్ ఆచార్య మాస్టర్ మాట్లాడుతూ, నన్ను, ఈ సినిమాని సపోర్ట్ చేసిన మైత్రీ మూవీ మేకర్స్ నవీన్‌కి, రవికి థ్యాంక్ యూ. వారు నాకు చాలా ప్రేమని ఇచ్చారు. పుష్ప 1, పుష్ప 2 ఈ రెండు చిత్రాలు కలిపి దాదాపు ఐదేళ్ళు వాళ్ళ కంపెనీలో పని చేశాను. వాళ్ళతో వర్క్ చేస్తున్నపుడు ఫ్యామిలీతో వర్క్ చేసినట్లుగానే వుంటుంది. ప్రతిది ప్లాన్‌గా చేస్తారు. ప్రతిది రెడీగా వుంటుంది. నేను వర్క్ చేసిన బెస్ట్ కంపెనీ ఇది. పుష్ప కిస్ కిస్ కిస్సిక్ సాంగ్ బిగ్ హిట్. ఇదే టైటిల్‌తో ఈ సినిమా మార్చి 21న వస్తోంది. ఇందులో చాలా బ్యూటీఫుల్ కాన్సెప్ట్ వుంది. యాక్షన్ రియల్ షతీస్ చేశారు. తొమ్మిది పాటలు వున్నాయి. న్యూ ట్యాలెంట్ ఈ సినిమాతో పరిచయం అవుతున్నారు. వీళ్ళకి ఎలాంటి సినీ నేపథ్యం లేదు. చాలా కష్టపడి వర్క్ చేశారు. ట్రైలర్‌లో ప్రూవ్ చేసుకున్నారు. తెలుగు సినిమా నాకు చాలా నచ్చింది. బన్నీ, చరణ్, ఎన్టీఆర్, చిరంజీవి లాంటి బిగ్ స్టార్స్‌తో వర్క్ చేసే అవకాశం వచ్చింది. ఇక్కడ నటులకు, టెక్నిషియన్స్‌కి గొప్పగా గౌరవిస్తారు. తెలుగు చిత్ర పరిశ్రమ నాకు చాలా ఇష్టం. మార్చి 21న ఈ సినిమాని థియేటర్స్‌లో చూడాలని కోరుకుంటున్నాను. ఇది ఫ్యామిలీ ఫిల్మ్. యాక్షన్ రోమాన్స్ సాంగ్స్ అన్నీ అలరిస్తాయి. సినిమా హిందీ తెలుగు తమిళ్ కన్నడ మలయాళం భాషలో అందుబాటులో వుంది. తప్పకుండా సినిమా చూసి ఆదరించాలని కోరుకుంటున్నాను అన్నారు. మైత్రి మూవీ మేకర్స్ ప్రొడ్యూసర్ నవీన్ ఎర్నేని మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమా మేము చేయడానికి ప్రధాన కారణం గణేష్ ఆచార్య మాస్టర్. గణేష్ ఆచార్య మాస్టర్‌తో మాకు చాలా మంచిఅసోసియేషన్ ఉంది. మాకు చాలా సినిమాలు చేశారు. ఈ సినిమా రషెస్ చూశాను చాలా అద్భుతంగా ఉన్నాయి.



# యంగ్ బ్యూటి మీనాక్షీ చౌదరి

యంగ్ బ్యూటి మీనాక్షిచౌదరి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 'ఇచట వాహనాలు నిలుపరాదు'సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి.. అతి తక్కువ టైంలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాలను తన ఖాతాలో వేసుకుంది. అలాగే తన అందం, అభినయంతో ప్రేక్షకుల్లో మంచి ఫేమ్ తెచ్చుకుంది. రీసెంట్‌గా మీనాక్షి టాలీవుడ్ స్టార్ హీరో విక్టరీ వెంకటేష్ నటించిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ మూవీలో హీరోయిన్ ఐశ్వర్య రాజేష్కూడా నటించారు. ఇక ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టించింది. అలా ఓ పక్క సినిమాలతో మరోపక్క నిత్యం సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉంటూ మీనాక్షి తన లేటెస్ట్ ఫొటోస్‌లతో పాటు వ్యక్తిగత విషయాలను షేర్ చేస్తూ అభిమానులకు దగ్గరవుతూ ఉంటుంది. ఈ క్రమంలో ఈ భామ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా ఈ భామ ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టింది. అందులో ట్రావెన్ కౌర్‌తో చాలా సన్నిహితంగా ఉన్న ఫొటోను షేర్ చేస్తూ.. 'హ్యాపీ బర్త్‌డే.. నీకు ఈ సంవత్సరం బెస్ట్ ఇయర్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మిస్ యూ' అనే క్యాప్షన్ జోడించింది. దీంతో ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. ఇక దీన్ని చూసిన నెటిజన్లు మేము నిన్ను మిస్ అవుతున్నామని కామెంట్స్ చేస్తున్నారు.



# 27న 'ఎల్2 ఎంపురాన్'

కంప్లీట్ యాక్టర్ మోహన్ లాల్ హీరోగా పృథ్వీరాజ్ సుకుమార్ తెరకెక్కించిన లూసిఫర్‌కు సీక్వెల్‌గా 'ఎల్2 ఎంపురాన్'ను రూపొందించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని మార్చి 27న రిలీజ్ చేయబోతోన్నారు. మురళి గోపి అందించిన ఈ కథను లైకా ప్రొడక్షన్స్, ఆశీర్వాద్ సినిమాస్, శ్రీ గోకులం మూవీస్ బ్యానర్లపై సుబాస్కరన్, ఆంటోనీ పెరుంబవూర్, గోకులం గోపాలన్ నిర్మించారు. మోహన్ లాల్ ఖురేషిఅబ్రామ్ అలియా స్టీఫెన్ నెదుంపల్లిగా తెరపైకి రాబోతోన్నారు. ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్, టోవినో థామస్, గేమ్ ఆఫ్ థ్రోన్స్ ఫేమ్ జెరోమ్ ఫ్లిన్, అభిమన్యు సింగ్, ఆండ్రియా తివాదర్, సూరజ్ వెంజరమూడు, ఇంద్రజిత్ సుకుమారన్, మంజు వారియర్, సానియా అయ్యప్పన్, సాయికుమార్, బైజు సంతోష్, ఫాజిల్, సచిన్ ఖేడేకర్, నైలా ఉష, గిజు జాన్, నందు, శివాజీ గురువాయూర్, ఎస్ మణికుట్టన్, మణికుట్టన్, మణికుట్టన్ ఉన్నారు. ఓఖినెల్, ఎరిక్ ఎబౌనీ, మిఖాయిల్ నోవికోవ్, కార్తికేయ దేవ్ వంటి వారు ముఖ్య పాత్రలను పోషిం చారు. అక్టోబర్ 5, 2023న ఫరీదాబాద్‌లో ఈ మూవీ షూటింగ్ గ్రాండ్‌గా ప్రారంభమైంది. ఆ తర్వాత సిమ్లా, లేహ్, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్, చెన్నై, గుజరాత్, హైదరాబాద్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ముంబై, కేరళతో సహా పలు ప్రదేశాలలో షూటింగ్ జరిగింది. 1:2.8 రేషియోతో అనమోర్ఫిక్ ఫార్మాట్‌లో ఈ చిత్రాన్ని రూపొందిం చారు. సినిమాటోగ్రాఫర్ సుజిత్ వాసుదేవ్, ఎడిటర్ అఖిలేష్ మోహన్, ఆర్ట్ డైరెక్టర్ మోహన్ దాస్, స్టంట్ డైరెక్టర్ స్టంట్ సిల్వా, క్రియేటివ్ డైరెక్టర్ నిర్మల్ సహదేవ్, మ్యూజిక్ డైరెక్టర్ దీపక్ దేవ్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణ కాను న్నారు. జనవరి 26న రిపబ్లిక్ డే సంద ర్భంగా రిలీజ్ చేసిన టీజర్ అందరినీ ఆశ్చర్య పరిచింది. ఫిబ్రవరి 9న సినిమాలోని పాత్రను పరిచయం చేస్తూ వదిలిన గ్లింప్స్ అందరినీ మెప్పించింది. ఆశీర్వాద్ సినిమాస్, లైకా ప్రొడక్షన్స్ యూట్యూబ్ ఛానెల్‌లలో గత కొన్ని రోజులుగా సినిమా లోని అన్నిపాత్రలను రివీల్‌చేస్తూ వదిలిన గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఫిబ్రవరి 26న ఖురేషిఅబ్రహాం అలియాస్ స్టీఫెన్ నేదుంపల్లిగా మోహన్‌లాల్ పాత్రను గ్రాండ్‌గా రివీల్ చేయడంతో అభిమానులలో అంచనాలను మరింతపెంచింది. మలయాళం, తమిళం, తెలుగు, హిందీ, కన్నడ భాషల్లో ఈ చిత్రాన్ని మార్చి 27న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు. ఈ హై ఆక్టేన్, స్టైలిష్ యాక్షన్ ఎంటర్టైనర్ కోసం అభిమానులంతా ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే.





కార్యక్రమంలో ప్రసంగిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

## భాషలు, ఆచారాలు వేరైనా జాతీయ భావం ఒక్కటే

### గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**హైదరాబాద్ (కంటోన్మెంట్), మార్చి 17, ప్రభాతవార్త:** భాషలు, ఆచారాలు వేరైనా అందరిలో జాతీయ భావం ఒక్కటేనని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. భారత్ భారతీ సంస్థ, నిపిడ్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం న్యూ బోయిన్‌పల్లిలోని నిపిడ్ ఆడిటోరియంలో భారత్ కళాసంగమం-2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గవర్నర్ ప్రసంగిస్తూ సనాతన ధర్మానికి ఆది, అంతం లేదని ఆయన పేర్కొన్నారు. దేశప్రజల్లో భారతీయతను చాటిచెప్పేందుకు భారత్ భారతీ సంస్థ వారు వివిధ రాష్ట్రాలకు చెందిన కళా బృందాలతో దేశ నలుమూలల్లోని 150 ప్రధాననగరాల్లో ఇలాంటి సాంస్కృతిక ప్రదర్శనలను నిర్వహిస్తుండడం సంతోషకరమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలలో భారత్ భారతీ సంస్థ దివ్యాంగులను సైతం భాగస్వామ్యం చేయడం అభినందనీయమని అన్నారు. భారత్ భారతీ సంస్థ జాతీయ అధ్యక్షుడు వినయ్ పత్రాలే మాట్లాడుతూ దేశ స్వాతంత్రానికన్నా ముందు ఇటు భారత్, అటు పాకిస్థాన్‌ల్లోని ఏ దేశంలోనైనా తమ రాజ్యాలను విలీనం చేసుకోవచ్చునని, లేకపోతే స్వతహాగా తమ రాజ్యాన్ని తామే పరిపాలించుకునే అప్పటి రాజులకు వీలును కల్పించి బ్రిటిషర్లు తమ కుటిలనీతిని చాటుకున్నారని అన్నారు. కానీ, తొలిసారిగా కేంద్ర హోంమంత్రిగా బాధ్యతలను స్వీకరించిన సర్దార్‌వల్లభ్‌భాయ్‌పటేల్ అన్ని రాజ్యాలను భారతదేశంలో ఐక్యం చేయాలన్న కృతనిశ్చయంతో ముందు కెళ్లారని తెలిపారు. కార్యక్రమంలో శ్రీ కళాసుధ తెలుగు సంఘం చెన్నయ్ అధ్యక్షుడు బి. శ్రీనివాస్, అమితారాణి, కనకకుమార్, మీనాక్షి పద్మనాభన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు రంగంలోనూ రిజర్వేషన్లు కల్పించాలి

### అసెంబ్లీలో సిపిఐ పక్ష నేత కూనంనేని

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త :** వెనుబడిన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు తీసుకురావడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ చరిత్రలో నిలిచిపోతారని సిపిఐ పక్ష నేత కె సాంబశివరావు ప్రశంసించారు. బిసి రిజర్వేషన్లపై కేంద్రం నుండి అనుమతి వచ్చేంత వరకూ ఈ లోపు అవకాశం ఉన్న రంగాల్లో 42 శాతం అమలు చేయాలని కోరారు. బిసి రిజర్వేషన్ల విషయంలో న్యాయపరమైన చిక్కులు లేకుండా అమలు చేయడం ద్వారా తెలంగాణ చరిత్రలో సరికొత్త అధ్యయనమవుతుందని చెప్పారు.



బిసి రిజర్వేషన్ల బిల్లులపై శాసనసభలో సోమవారం చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బిల్లులను ఏకగ్రీంగా అసెంబీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలోనే తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేయడం అభినందనీయమని చెప్పారు. అంతేకాకుండా రెండు సార్లు పక్కాగా కులగణన సర్వే చేసి బిసిల జనాభాను తేల్చడంతో ఎటువంటి సమస్యలూ లేవన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రం హయంలో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఆనాడు మహిళలకు రిజర్వేన్లు తీసుకొచ్చి ఆదర్శవంత మయ్యారన్నారు. మళ్లీ ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 42 శాతం మేర బిసి వర్గాలకు రిజర్వేషన్లు తీసుకురావడంతో చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచిపోతారని వ్యాఖ్యానించారు.

## ఇంటికే భద్రాద్రి సీతారాముల కల్యాణ తలంబ్రాలు

### తలంబ్రాల బుకింగ్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఆర్‌టిసి ఎండి సజ్జనార్

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రుల కల్యాణ తలంబ్రాలను కోరుకున్న భక్తుల ఇళ్లకు చేర్చాలని టిజిఎస్‌ఆర్‌టిసి యాజమాన్యం నిర్ణయించింది. ఎప్పటిలాగానే ఈసారి కూడా తెలంగాణ దేవాదాయ శాఖ సహకారంతో .. రాములోరి కల్యాణ తలంబ్రాలను హోం డెలివరీ చేసే పవిత్ర కార్యానికి సంస్థ శ్రీకారం చుట్టింది. తలంబ్రాలు కావాల్సిన భక్తులు టిజిఎస్‌ఆర్‌టిసి లాజిస్టిక్స్ కేంద్రాలతో పాటు సంస్థ అధికారిక వెబ్‌సైట్‌లో రూ.151 చెల్లించి.. వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుందని సంస్థ ఎండీ విసి సజ్జనార్ తెలిపారు. హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో సోమవారం భద్రాద్రి శ్రీ సీతారాముల కల్యాణ తలంబ్రాల బుకింగ్ పోస్టర్‌ను సంస్థ ఎండీ విసి సజ్జనర్ ఆవిష్కరించి.. తలంబ్రాల బుకింగ్‌ను ప్రారంభించారు. రాష్ట్రంలోని అన్ని లాజిస్టిక్స్ కౌంటర్లతో పాటు ఆన్‌లైన్ ద్వారా కూడా తలంబ్రాలను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. తలంబ్రాల సేవను పొందాలనుకునే భక్తులు టిజిఎస్‌ఆర్‌టిసి కాల్ సెంటర్ ఫోన్ నంబర్లు 040-69440069, 040-69440000లలో సంప్రదించాలని సజ్జనార్ తెలిపారు.

## గోదావరి కన్నీటి గోస మహాపాదయాత్ర ఆరంభం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** అపర భగీరథుడు కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును కడితే కడుపు మంటతో మేడిగడ్డ పేరు చెబుతూ కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టి గోదావరి కన్నీటి గోసకు కాంగ్రెస్ రేవంత్ సర్కారణ కారణమవుతుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. వృథాగా సముద్రంలో కలుస్తున్న గోదావరి జలాలను ఒడిసి పట్టి ఎంతో గొప్పగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి తెలంగాణ తొలి సిఎం కెసిఆర్ గోదావరి నదికి జీవం పోస్తే... అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ గోదావరి నదిని ఎండబెట్టి రైతులను, ప్రజలను అరిగోస పెడుతున్నారని, గోదావరి నదిని ఎడారిగా మార్చిన ఘనత సిఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందని ఆయన అన్నారు. గోదావరి గోసను, ప్రజల, రైతుల బాధలను మాజీ సిఎం కెసిఆర్‌కు విన్నవించేందుకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కో ఆర్డినేటర్ బొడ్డు రవీందర్ ఆధ్వర్యంలో గోదావరి గోస మహా పాదయాత్రను సోమవారం చేపట్టారు. మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ జడ్పీ చెర్మన్ పుట్ట మధుకర్, మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, రఘువీర్‌సింగ్ హాజరై ఈ పాదయాత్రను ప్రారంభించారు.

# పోలవరం ఎత్తును తగ్గించింది గత ప్రభుత్వమే :మంత్రి నిమ్మల

**విజయవాడ మార్చి 17 ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం కోసం 2014 నుంచి ఇప్పటివరకు రూ.19396 కోట్లు ఖర్చు చేసినట్లు జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు. పోలవరం కోసం కేంద్రం రూ.17860 కోట్లు చెల్లించింది. ప్రాజెక్టు వల్ల 96660 కుటుంబాలు ముంపునకు గురవుతున్నాయి. నిర్వాసితులకు తొలి దశలో రూ.1203 కోట్లు అందించాం. ఇంకా 18266 కుటుంబాలకు రూ.1340 కోట్లు చెల్లించాలి. ఇప్పటివరకు 12797 నిర్వాసితుల కుటుంబాలను తరలించాం. ఇంకా 27263 కుటుంబాలను తరలించాలి. 75 నిర్వాసితల కాలనీల్లో 49 నిర్మాణంలో ఉన్నాయి. ఆగస్టు లోపు భూసేకరణ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. తొలి దశ ఆర్‌అండ్ ఆర్‌ను 2026 జూన్‌లోపు పూర్తి చేస్తాం. పోలవరం ఎత్తును జగన్ హయాంలోనే రెండుగా విభజించారు. పోలవరానికి 41.15 మీటర్ల ఎత్తు ప్రతిపాదన పెట్టింది వైకాపా ప్రభుత్వమే. పోలవరం ఎత్తు ఎందుకు తగ్గించారో జగన్‌నే అడగాలి . నిర్వాసితుల కాలనీల్లో ఒక్క ఇంటికీ ఆయన హయాంలో పునాది వేయలేదు అని నిమ్మల రామానాయుడు అన్నారు. 2019 ఎన్నికల ముందు నిర్వాసితులకు అడుగడుగునా వాగ్దానాలు చేసిన జగన్మోహన్ రెడ్డి, 201924లో అధికారంలో ఉండి కూడా నిర్వాసితుల కాలనీల్లో ఒక్క అరబస్తా సిమెంట్ పని కూడా చేయలేదు,ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు అని దుయ్యబట్టారు. 2019లో చంద్రబాబు నాయుడు హాయాంలో పూర్తైన కాలనీలు తప్ప, ఒక్క కాలనీలో, ఒక్క ఇల్లు కూడా జగన్మోహన్ రెడ్డి పూర్తి చేయలేదని ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టుకు అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లాలో 5 మండలాలు, ఏలూరు జిల్లాలోని 8 మండలాల్లోని 222 రెవిన్యూ గ్రామాలకు చెందిన 373 శివారు గ్రామాల్లో 96,660 కుటుంబాలు ముంపునకు గురవుతున్నాయని గుర్తించడం జరిగింది.ఇందులో 41.15 మీటర్ల కాంటూరు పరిధిలో 8మండలాల్లోని 9 రెవిన్యూ గ్రామాలు, 172 శివారు గ్రామాల్లో 38,060 నిర్వాసిత కుటుంబాలు ఉన్నాయని, ఇంక 41.15 మీటర్ల నుండి 45.72 మీటర్ల కాంటూరు వరకు 6మండలాల్లోని 132 రెవిన్యూ గ్రామాలకు చెందిన 201 శివారు గ్రామాల్లోని మొత్తం 58,600 నిర్వాసిత కుటుంబాలు ఉన్నాయని పేర్కొన్నారు.ఇందులో 41.15 మీటర్ల కాంటూరు లో భాగంగా 38,060 నిర్వాసిత కుటుంబాల్లో ఇప్పటి వరకు 19794 కుటుంబాలకు 1203 కోట్ల రూపాయల పరిహారాన్ని అందించడం జరిగింది.ఇంకా 18,266 నిర్వాసిత కుటుంబాలకు 1340.47 కోట్ల రూపాయాలన చెల్లించాల్సి ఉంది. ఇందులో 9212 నిర్వాసిత గిరిజన కుటుంబాలకు 575.11 కోట్లను, 10,582 గిరిజనేతర నిర్వాసిత కుటుంబాలకు 627.89 కోట్ల రూపాయలను చెల్లించడం జరిగింది. ఇంకా 9128 గిరిజన నిర్వాసిత కుటుంబాలకు 573.32 కోట్ల రూపాయలను, 9,138 గిరిజనేత నిర్వాసితులకు 767.15 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంది.ఇలా ఫేజ్1లో 38,060 నిర్వాసిత కుటుంబాల్లో 12,797 నిర్వాసిత కుటుంబాలను ఇప్పటి వరకు తరలించడం జరిగింది.ఇంకా 25,263 కుటుంబాలను తరలించాల్సి ఉందన్నారు. నిర్వాసితులను తరలించడానికి కావలసిన కాలనీల నిర్మాణ పనులకు సంబందించి, మొదట్లో సర్వే చేసినప్పుడు 20,946 కుటుంబాలను గుర్తించగా, ఆ తరువాత కొత్తగా మరలా రాడార్ సర్వే చేసినప్పుడు అదనంగా 17,117 కుటుంబాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. ఇందులో 20946 కుటుంబాలకు గానూ, 75 కాలనీలను గుర్తించి నిర్మాణ పనులు మొదలుపెట్టడం జరిగింది.ఇందులో 26 కాలనీలు పూర్తి చేశామన్నారు.ఇంకా 49 కాలనీలు నిర్మాణ దశలో ఉన్నాయని, కొత్తగా రాడార్ సర్వే చేయడం ద్వారా వచ్చిన 17,117 కుటుంబాలు కూడా 49 గ్రామాల్లో వస్తున్నాయని తెలిపారు. ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి,వారికి మూడు ఆప్షన్స్ ఇస్తున్నాం అని, వాటిలో మొదటిది వారే స్వతంగా ఇళ్ళు నిర్మించుకోవడం,రెండోది ప్రభుత్వం నిర్మించే ఇళ్ళను తీసుకోవడం, మూడోది ఇంటికి,స్థలానికి మొత్తానికి వన్ టైం సెటిల్మెంట్ చేసుకునేలా, ఇలా మూడు ఆప్షన్స్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఇలా గ్రామసభలు పెట్టి నిర్వాసితుల నుండి అప్లికేషన్స్ తీసుకోవడం జరుగుతుందని, దీనికి కూడా నిర్ణీత గడువు పెట్టుకుని, మార్చి చివరి వరకు గ్రామ సభలు పూర్తి చేయాలని, ఏప్రియల్ నెలాఖరు లోపుగా నిర్వాసితులు కోరుకున్న విధంగా ఆర్‌అండ్‌ఆర్ కు సంబందించిన కాలనీలు గుర్తించాలన్నారు. తరువాత 90 రోజుల్లోనే అనగా ఆగష్టు లోపు భూసేకరణ పూర్తి చేయాలని నిర్ణీత గడువుపెట్టుకుని, నిర్వాసితులకు సంబందించి 75 కాలనీల్లో మిగిలిన పనులు సైతం పూర్తి చేసేలా,కొత్తగా టెండర్లు పిలిచి, పనులు వేగవంతం చేయాలని నిర్ణయించామని తెలిపారు.కొత్తగా గుర్తించిన నిర్వాసిత కాలనీలను సైతం 2026 జూన్ కల్లా ఈ కాలనీలు పూర్తి చేయడం ద్వారా నిర్వాసితులందరినీ కూడా ఆయా కాలనీలకు తరలించడానికి యాక్షన్ ప్లాన్ తో పని చేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ఎంత ప్రాధాన్యత ఇస్తుందో, ప్రాజెక్టు కోసం తమ విలువైన భూములు, ఆస్తులు, ఇళ్ళు త్యాగం చేసిన నిర్వాసితుల క్షేమం కూడా అంతే ముఖ్యమని అందుకే నిర్వాసితులకు ప్రాజెక్టు నిర్మాణంతో పాటు, సమప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.గత వైసిపి ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిచేసుకుంటూ, కూటమి ప్రభుత్వం 41.15 మీటర్లకు, ఫేజ్ 1 కింద 2026 జూన్ నాటికి ఆర్‌అండ్‌ఆర్ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఇంక ఫేజ్2లో 45.72 మీటర్లకు సంబందించిన ఆర్‌అండ్‌ఆర్ కు సంబందించిన అంచనాలను కూడా సిద్దం చేసిందన్నారు.

# గత ప్రభుత్వం అప్పులచిప్ప చేతికిచ్చింది

### ఎకో టూరిజం అభివృద్ధికి కృషి: మంత్రి జూపల్లి

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** గత ప్రభుత్వం అప్పుల చిప్పను చేతికి ఇచ్చిందని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. తెలంగాణలో ఎకో టూ రిజం అభివృద్ధికి కృషి చేస్తామని పర్యాటశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జీరో అవర్ సందర్భంగా ఎమ్మెల్యేలు మదన్ మోహన్ రావు, పైడి రాకేష్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌లకు సమాధానం ఇచ్చారు.

విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ 2027లో గోదావరి పుష్కరాలు వస్తున్నాయని అందులో భాగంగా గోదావరిలోకి మురికినీరు వెళ్ల కుండా అడ్డుకోవాలని సూచించారు. ధర్మపురిలో మురికినీరు నేరుగా గోదావరిలో కలుస్తోందని మురికినీటిని శుద్ది చేయాల్సిన ఆవశ్యకత వివరించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ తన వద్ద ఉన్న ప్రాచీన దేవాలయాలు త్రిలింగేశ్వర ఆలయం గొప్పతనం వివరించారు.టూరిజనం అభివృద్ధికి ఎల్లారెడ్డిలో అనేక ఆధ్యాత్మిక, పకృతి రమణీయ ప్రదేశాలు పోచారం ప్రాజెక్టు ఉందని తెలిపారు. క్రీడాటూరిజం కూడా అభివృద్ధి చెందుతుందని ఆయన సూచిం చారు. పాల్వాయి హరీష్‌రావు ఎకో టూరిజం అభివృద్ధి చేయాలని కోరారు. మహబూబాబాద్ జిల్లాలో బీమునిపాదం అభివృద్ధిచేయాలని సూచించారు. ఇనుగుర్తిలో దాసరి స్మృతివనం ఏర్పాటు చేయాలని కోరారు.

**వాయిదా తీర్మానాలు తిరస్కరణ**

సోమవారం అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ బిజెపి,సిపిఐ సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించారు. బిజెపి సభ్యుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అభయ హస్తం మీద, సిపిఐ సభ్యుడు సింగరేణి కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులపై వాయిదా తీర్మానం ఇచ్చారు. వాటిని స్పీకర్ తిరస్కరిస్తూ ప్రకటనచేశారు.



# అసెంబ్లీ గాంధీభవన్ కాదు..

### శాసనసభలో ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ మండిపాటు

### సభ నుంచి ఎంఐఎం వాకౌట్

**హైదరాబాద్, మార్చి 17,ప్రభాతవార్త:** 'శాసనసభను నడపడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. సభ్యులు అడిగిన సమాధానం ఇవ్వడం లేదు. ప్రశ్నలు కూడా మార్చుతున్నారు. సభ్యులు అడిగుతున్న ప్రశ్నలను చాలా వరకు తొక్కి పెడుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని చంపేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇది గాంధీ భవన్ కాదు.అసెంబ్లీ అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. అసెంబ్లీని అసెంబ్లీలా నడపండి.. గాంధీభవన్‌లా కాదు. మీ ఇష్టం వచ్చినట్లు నడుపుతాం అంటే చెల్లదు' అని ఎంఐఎం ఎమ్మెల్యే ఓవైసీ అక్బరుద్దిన్ మండిపడ్డారు. సోమవారం ఉదయం ప్రశ్నోత్తరాల సమయం ముగించి స్పీకర్ గడ్డం ప్రసాద్ జీరో అవర్ తీసుకొని బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంతర్‌రెడ్డికి అనుమతి ఇవ్వడంతో అక్బరుద్దిన్ తన ప్రశ్నకు అవకాశం ఇవ్వాలని స్పీకర్‌ను కోరగా, జీరో అవర్ తీసుకొన్నామని ప్రశ్నోత్తరాలకు గడువు విధించిన గంటకు మించి ఒకటిన్నర గంటలు నిర్వహించామని స్పీకర్ అక్బరుద్దీన్‌కు అవకాశం ఇవ్వలేదు. మరోవైపు పసుపు మద్దతు ధరపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి అనర్గళంగా ప్రసంగిస్తున్నారు. ఈ క్రమంలో అక్బరుద్దీన్ ఆయన పార్టీ ఎమ్మెల్యేలు నిలబడి నిరసన వ్యక్తంచేశారు. శాసన సభలో కొత్త సాంప్రదాయం ఏంటి మంత్రి ఎందుకు ప్రశ్న చదవడంలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. నిన్న రాత్రి 10గంటలకు ఎజెండా మాకు అందింది మేము ఎలా ప్రిపేర్ అవ్వాలి అని నిలదీశారు. ఎంఐఎం ఆరుగురు సభ్యులతో సభలో గందగోళం నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వానికి సభనడిపించడం చేతనవడం లేదని అక్బరొద్దిన్ విరుచుకుపడ్డారు. ప్రశ్నోత్తరాలు ముగిసిందని స్పీకర్ చెప్పారే కానీ మిగిలిన ప్రశ్నలకు ఏంటి అనేది మాటమాత్రం చెప్పకుండా ఎలా ముగిస్తారని నిలదీశారు. అసెంబ్లీ నడిపే పద్దతి ఇదేనా,రంజాన్ ఉపవాసం ఉంటూ కూడా నేను ప్రజల సమస్యలు చట్టసభల్లో ప్రస్తావించడానికి వచ్చానని ప్రశ్నలడిగితే ఆన్సర్ ఇవ్వరు,ప్రశ్నలను మార్పు చేసి ఇష్ఠం వచ్చినట్లు రూపొం దిస్తారు. వెరీ సాడ్ ఇదేంటి అని గట్టిగా అక్బరొద్దిన్ పెద్దగొంతుతో నిరసన తెలిపారు. అక్బరుద్దీన్ ఓవైసీ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సభ నిర్వహణపై ఓవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా.. అధికార పక్షానికే ఎక్కువ సమయం కేటాయించడాన్ని ఓవైసీ తప్పుబట్టారు. రాజ్యంగబద్ధంగా ప్రజాస్వామిక విలువలతో నిబంధనల ప్రకారంశాసనసభ నడవడంలేదు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం అంటూ బయకు వచ్చి నిరసన తెలిపారు.



## ఉస్మానియా పేరు మార్పు ప్రతిపాదనతో

# బిజెపి, ఎంఐఎం మధ్య రగడ

### ఒయుకు సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టండి

### బిజెపి ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీ పేరు మార్పు ప్రతిపాదన బిజెపి చేయడంతో అసెంబ్లీలో బిజెపి ఎంఐఎం మధ్య రగడ నెలకొంది. ఎమ్మెల్యే అహ్మద్ బలాల బిన్ అబ్దుల్లా బలాలా ఈ ప్రతిపాదనపై తన ఆగ్రహం వ్యక్తంచేశారు. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరును ప్రముఖ కవి, ఉద్యమకారుడు సురవరం ప్రతాప్ రెడ్డిగా మారుస్తూ అసెంబ్లీలో మంత్రి దామోదర రాజనర్సింహ బిల్లు ప్రవేశపెట్టారు. దీనిని బిజెపి వ్యతి రేకించింది. రాష్ట్రంలోని వైశ్యుల మనోభావాలను దెబ్బతీసే చర్యగా వారు అభి వర్ణించారు. నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన సురవరం ప్రతాపరెడ్డి పేరు ఉస్మానియా యూనివర్సిటికి పెట్టాలని ఆయన ఆశయాలకు అనుగుణంగా అది ఉంటుందని బిజెపి ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ధన్ పాల్ సూర్యానారాయణ అన్నారు. ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పొట్టిశ్రీరాములు పేరు మార్పు తగదని ఆయన గాంధీతో సహచరుడిగా దేశ స్వాతంత్ర్యం కోసం మద్రాస్ నుంచి తెలుగు రాష్ట్రం ఏర్పాటు కోసం పోరాడిన వ్యక్తి అని చరిత్రను గుర్తుచేశారు.బిజెపి ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూపొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు అవివేకమైన చర్య. పొట్టి శ్రీరాములు ఒక ప్రాంతానికి పరిమితమైన నేత కాదు. దళితుల కోసం పోరాటం చేసిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. ఉస్మానియా యూనివర్సిటీకి సురవరం పేరు పెట్టాలి. సీఎం చెప్పినట్లు ఏపీలో పొట్టి శ్రీరాములు వర్సిటీ లేదు. పొట్టి శ్రీరాములు పేరుతో దేశంలో ఎక్కడా వర్సిటీ లేదు అని ఎమ్మెల్యే సూర్యనారాయణ పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరు మార్పును బీజేపీ సభ్యులు వ్యతిరేకించారు. కావాలంటే ఉస్మానియా యూనివర్సిటీకి సురవరం పేరు పెట్టుకోవాలి అని అధికార కాంగ్రెస్ పక్షానికి సూచించారు.

# పసుపు మద్దతు ధర రూ.12వేలు చెల్లించండి

### సిండికేట్‌తో పసుపు రైతును దగా చేస్తున్న దళారులు

### మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** పసుపు బోర్డు ఏర్పాటు చేశారు కానీ పసుపుకు మద్దతు ధర 15వేలు ఇస్తామన్న హామి కేంద్రప్రభుత్వం నిలుపుకోలేదని కనీసం రాష్ట్రపాలకులైన పూనుకొని కాంగ్రెస్ మేనిఫెస్టోలో క్వింటాల్‌కు 12వేల మద్దతు ధర ఇప్పిస్తామనే హామిని అమలు చేయాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి కోరారు. జిరో అవర్‌లో ఆయన మాట్లాడుతూ మహారాష్ట్ర సాంగ్లీలో పసుపు క్వింటాల్‌కు 15వేల నుంచి 14వేల వరకు పలుకుతోందని తెలిపారు. నిజామాబాద్ ఎంఎసిలో పసుపుకు మార్కెట్‌లో క్వింటాల్‌కు ఏడు నుంచి 8వేల వరకు మాత్రమే పలుకుతోందని అన్నారు. రాష్ట్రప్రభుత్వం పసుపురైతుకు మిగితా భారం బోనస్‌రూపంలో ఇవ్వాలని ఆయన కోరారు.సిండికేట్ పసుపు రైతును దగాచేస్తున్నదని ఆయన తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లును వ్యతిరేకిస్తున్నాం

### మాల సంఘాల జెఎసి చైర్మన్ జి.చెన్నయ్య

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** తమ డిమాండ్లను పరిష్కరించకుండా అసెంబ్లీలో వర్గీకరణ బిల్లును పెట్టడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని మాల సంఘాల జేఏసి చైర్మన్ జి. చెన్నయ్య హెచ్చరించారు. సోమాజీగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 30 యేళ్లుగా ఎస్సీలల్లో మాదిగలే అన్ని రంగాల్లో లబ్దిపొందుతూ వస్తున్నారన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో మాలలు తీవ్ర వెనుక బాటుకు గురయ్యారన్నారు. ఇటీవల మాలల జెఎసి బృందం తరపున సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి షమీమ్ ఆర్డర్ కమిషన్ రిపోర్టు తప్పుల తడకగా ఉందని వివరించామన్నారు. అలాగే తమకు జరిగిన అన్యాయంపై సిఎం దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారని కాని మాలల సమస్యలు పరిష్కరించకుండానే వర్గీకరణ బిల్లులు పెట్టడం సమంజసం కాదన్నారు. అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురైన మాలలను గ్రూప్-1లో చేర్చాలన్నారు. సమావేశంలో మాల ప్రజాసంఘాల జెఎసి వర్కింగ్ చైర్మన్ చెరుకు రాంచందర్, కిషన్, మన్నె శ్రీధర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అసెంబ్లీ మీడియా పాయింట్

### ఢిల్లీకి వెళ్లి 42శాతం రిజర్వేషన్లు సాధిస్తాం

#### బిల్లుకు అన్ని పార్టీలు మద్దతివ్వడం శుభపరిణామం : మంత్రి పొన్నం

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త :** బిసిలకు స్థానిక సంస్థల్లో,విద్యా ఉద్యోగ అవకాశాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం విప్లవాత్మక నిర్ణయం మని ఇదే స్ఫూర్తితో ఢిల్లీకి వెళ్ళి కేంద్రప్రభుత్వ పెద్దలను కలిసి రిజర్వేషన్లను సాధిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈమేరకు సోమవారం అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం మీడియా పాయింట్ వద్ద బిసి ఎమ్మెల్యేలతో కలిసి మాట్లాడారు. ఎమ్మెల్యేలు ఒకరికొరకు స్వీట్లు పంచుకున్నారు. ఈసందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 'శాసన సభలో అన్ని రాజకీయ పార్టీలు అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయి. కుల సర్వే ఆధారంగా తెలంగాణ జనాభా పై ప్రామాణిక సర్వే చేయడం ద్వారా 42 రాజకీయ విద్యా ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లు పెంచుతూ శాసన సభలో బిల్లు అమోదించుకోవడం జరిగింది. షెడ్యూల్ 9లో పెట్టడానికి కేంద్రానికి పంపే బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించబడింది.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి తెలంగాణ కు ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రుల సహకారం తీసుకొని 42 శాతం రిజర్వేషన్లు సాధిస్తాం' అని పొన్నం పేర్కొన్నారు.

**రేవంత్‌రెడ్డి స్థాయికి నేను చాలు: బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి**



సిఎం రేవంత్‌రెడ్డి స్థాయికి కెసిఆర్,కెటిఆర్, హరీష్‌రావులు అవసరం లేదని ఆయన స్థాయికి తాను చాలని బిఆర్ఎస్ హుజూరారబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. ఈమేరకు సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. "స్టేషన్ ఘన్‌పూర్‌లో నోటికి వచ్చినట్లు రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా కేసీఆర్ ఇచ్చి నన్ని ఉద్యోగాలు ఇవ్వలేదు. మీ జాబ్ క్యాలెండర్ ప్రకారం వెంటనే ఉద్యోగాలు భర్తీ చేయాలి. కేసీఆర్ ఉన్నప్పుడు వచ్చిన కరెంటు, నీళ్ళు, రైతు బంధు ఇప్పుడు ఎందుకు రావు. వరంగల్ కి టెక్స్ టైల్ పార్కు, కోచ్ ఫ్యాక్టరీ తెచ్చిన ఘనత కేటీఆర్‌ది. రేవంత్ రెడ్డి నీ స్థాయి కేసీఆర్, హరీష్ రావు స్థాయి కాదు. కేవలం నీ స్థాయి కౌశిక్ రెడ్డి స్థాయి మాత్రమే. ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు నిలదీస్తూనే ఉంటాం. కడియం శ్రీహరి నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీ మారితే, తన బిడ్డ కూడా అభివృద్ధి కోసం బీజేపీ పార్టీకి మారాలి కదా..వీరి నాటకాలన్నీ ప్రజలు గమనిస్తు న్నారు.తప్పక రాబోయే రోజుల్లో బుద్ధిచెపుతారు"అని కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు.

**ఏకపక్షంగా పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు**

**బిజెపి ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ**

పొట్టి శ్రీరాములువర్శిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టే బిల్లు ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. 'తెలుగు ప్రజల మనోభావాలు దెబ్బతీసే నిర్ణయం ఇది. పొట్టి శ్రీరాములు జాతీయ నాయకుడు. తెలుగు రాష్ట్రం కోసం 58 రోజులు నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేసిన వ్యక్తి. పొట్టి శ్రీరాములు పేరు తొలగించి మీరు తీసుకుంటున్న చర్య ఆర్య వైశ్యుల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయి. మీ కులం వారిమీద ఉన్న ప్రేమ అభిమానంతో యూనివర్శిటీ పేరు మార్చే నిర్ణయం ఇది.ఆర్య వైశ్యులు ఏకమై ప్రభుత్వం మీద తిరుగుబాటు చేస్తారురాబోయే రోజుల్లో ప్రభుత్వానికి గుణపాఠం చెపుతారు "అని పేర్కొన్నారు.

# ఆర్‌టిఐ కింద ప్రశ్నలు వేస్తే సమాధానాలు ఇవ్వడం లేదు

### ప్రతిపక్ష ఎమ్మెల్యేలను నియంత్రించడం కోసం ఇన్‌చార్జి మంత్రులు

### కొడంగల్ మాదిరిగా ప్రతి నియోజకవర్గానికి వెయ్యికోట్లు ఇవ్వండి

### ప్రశ్నలకు సమాధానం చెప్పని పాలకులు సిగ్గుపడాలి

### బిజెపి ఎమ్మెల్యేలు పైడి రాకేష్‌రెడ్డి, కాటేపల్లి వెంకటరమణారెడ్డి



పైడి రాకేష్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** ప్రతిపక్ష ఎమ్మెల్యేలను నియంత్రించడం కోసం ఇన్‌చార్జి మంత్రులను నియమిం చారని ఇన్‌చార్జి మంత్రులు శాసనం ప్రకారం నిర్మితులా ఏదైనా జిఓ ఉందా అని బిజెపి ఎమ్మెల్యేలు పైడి రాకేష్‌రెడ్డి, కాటేపల్లి వెంకట రమణారెడ్డిలు నిలదీశారు. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలకులు బిజెపి కేంద్ర మంత్రులను ఏం తెచ్చారు ఏం ఇచ్చారని నన్ను ప్రశ్నిస్తుందని కానీ నాకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏమిచ్చిందని అని ఆయన నిలదీశారు. శాసనసభలో బిజెపి బిఆర్ఎస్,కాంగ్రెస్ మూడు పార్టీల నుంచి ఎన్నికైన సభ్యులకు సమాన హక్కులు ఉంటాయని అన్నారు. గత ఏడాది నా నియోజకవర్గంకు 90 లక్షలు మాత్రమే ఇచ్చారని మిగితావి ఇంచార్జీ మంత్రుల చేతిపెట్టారని ఆయన ఆరోపించారు. కొండగల్‌కు వెయ్యికోట్లు ఇచ్చినట్లు అన్ని నియోజవకవర్గఆలకు ఇవ్వాలని పైడి రాకేష్‌రెడ్డి డిమాండ్‌ను కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి కూడా వినిపించారు. ఓటమిపాలైవారు, పారిపోయినవాళ్లు కామారెడ్డికి వచ్చి ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటు స్థానిక ప్రజాప్రతినిధికి గౌరవంలేకుండా చేస్తున్నారని దుయ్యబట్టారు. మేం ప్రతిపాదించిన పనులు చేయడంలేదని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వంకు శాసనసభలో 84 ప్రశ్నలు వేస్తే 8 ప్రశ్నలకు మాత్రమే సమాధానం వచ్చిందని, ఇంకా 76 ప్రశ్నలకు సమాధానం రాలేదని కామారెడ్డి ఎమ్మెల్యే కాటేవెంకటరమణారెడ్డి విమర్శించారు. ఆదే విధంగా ఆర్‌టిఐ కింద 86 ప్రశ్నలు వస్తే 9శాతం ప్రశ్నలకు సమాధానం వచ్చిందని, మిగతా వాటికి సమాధానం రాలేదని దుయ్యబట్టారు. ప్రశ్నలకు సమాధానం చెప్పని పాలకులు సిగ్గుపడాలని ఆయన దుయ్యబట్టారు. పోటీ నుంచి పారిపోయిన నేతలకు ప్రొసిడింగ్‌లు ఇచ్చే సాంప్రదాయం వారిచేత కొబ్బరి కాయలు కొట్టించే సాంప్రదాయం ప్రజాస్వా మికమా అని విమర్శించారు. ప్రజలచేత ఎన్నుకోబడిన వారిని పక్కన పెడుతన్న ప్రభుత్వానికి ప్రజలచేత రానున్న రోజుల్లో పక్కన బెట్టిస్తామని ఆయన హెచ్చరికలు చేశారు.



వెంకట రమణారెడ్డి

# ఐపిఎల్ 2025లో డేంజరస్ ప్లేయర్లు

## బరిలో బౌలర్లకు చుక్కలే



**న్యూఢిల్లీ:** ప్రపంచవ్యాప్తంగా ఉన్న దిగ్గజ క్రికెటర్లు తమ నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఐపిఎల్ వేదిక సిద్ధమవుతోంది. అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఐపిఎల్-2025 సీజన్ మరో నాలుగు రోజుల్లో ప్రారంభమవుతోంది. డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య ఈ నెల 22న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడి యంలో జరిగే మ్యాచ్‌తో ఈ సీజను ప్రారంభ మవుతుంది. ఈ సీజన్‌లో ఐదుగురు డేంజరస్ ప్లేయర్లు రంగంలోకి దిగుతున్నారు. ఐపిఎల్‌లో అందరి దృష్టి ఎడమచేతి వాటం తుఫాన్ బ్యాట్స్‌మన్, చురుకైన వికెట్ కీపర్ రిషబ్ పంత్‌పై ఉంటుంది. ఐపిఎల్ మెగా వేలంలో రిషబ్ పంత్‌ను లక్నో సూపర్ జెయింట్స్ జట్టు రూ.27 కోట్లకు కొనుగోలు చేయడమే కాకుండా కెప్టెన్సీ కూడా కట్టబెట్టింది. కెప్టెన్సీతో పాటు, రిషబ్ కూడా తన సామర్థ్యాన్ని నిరూపించుకో నున్నాడు. అతడు 111 ఐపిఎల్ మ్యాచ్‌ల్లో 35.31 సగటుతో 3284 పరుగులు చేశాడు. రిషబ్ పంత్ ఐపిఎల్‌లో 1 సెంచరీ, 18 హాఫ్ సెంచరీలు చేశాడు. తన ఐపిఎల్ కెరీర్‌లో వికెట్ల వెనుకాల 75 క్యాచ్‌లు పట్టడమే కాకుండా, రిషబ్ 23 స్టంపింగ్‌లు కూడా చేశాడు. ఇప్పుడు కూడా బ్యాట్‌తో తుఫాను సృష్టించే పనిలో ఉన్నాడు. అలాగే శ్రేయాస్ అయ్యర్ పంజాబ్ కింగ్స్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. మెగా వేలంలో శ్రేయాస్ అయ్యర్‌ను పంజాబ్ కింగ్స్ రూ.26.75 కోట్లకు కొనుగోలు చేసింది. ఐపిఎల్ 2024లో శ్రేయాస్ తన కెప్టెన్సీలో కోల్‌కతా నైట్ రైడర్స్‌ను ఛాంపియన్‌గా నిలిపాడు. అయితే తదుపరి నైట్ రైడర్స్, శ్రేయాస్ విడిపోయారు. శ్రేయాస్ గొప్ప ఫామ్‌లో ఉన్నాడు. ఇటీవల భారత జట్టు ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టైటిల్‌ను గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. భారత్ తరపున శ్రేయాస్ 5 మ్యాచ్‌ల్లో 48.60 సగటుతో 243 పరుగులు చేశాడు. ఈ పరిస్థితిలో శ్రేయాస్ ఈ ఐపిఎల్‌లో తన బ్యాట్‌తో తుఫాను సృష్టించేం దుకు సిద్ధమవుతున్నాడు. ఇక ఆస్ట్రేలియా ప్రపంచ కప్ విజేత కెప్టెన్ పాట్ కమ్మిన్స్ ఈ ఐపిఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు నాయకత్వం వహిస్తాడు. గాయం కారణంగా ఆస్ట్రేలియా తరపున ఇటీవల జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఆడలేకపోయాడు. కమ్మిన్స్ ప్రమాదకరమైన ఫాస్ట్ బౌలర్ మాత్రమే కాకుండా, తెలివైన కెప్టెన్ కూడా. కమ్మిన్స్ కెప్టెన్సీలో సన్‌రైజర్స్ ఐపిఎల్ 2024 ఫైనల్‌కు చేరుకుంది. కానీ, టైటిల్ మ్యాచ్‌లో, కోల్‌కతా నైట్ రైడర్స్ 8 వికెట్ల తేడాతో ఓడించి ట్రోఫీని కైవసం చేసుకుంది. గత ఐపిఎల్ సీజన్‌లో పాట్ కమ్మిన్స్ 18 వికెట్లు పడగొట్టాడు. ఇప్పుడు సన్‌రైజర్స్‌ను ఛాంపియన్‌గా మార్చడానికి పాట్ కమ్మిన్స్ పట్టుదలతో ఉన్నాడు. మరో ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ రచిన్ రవీంద్ర స్పిన్ బౌలింగ్‌లో కూడా నిష్ణాతుడు. ఈ యువ ఆటగాడు ఇటీవల ఛాంపియన్స్ ట్రోఫీలో తనదైన ముద్ర వేశాడు. ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో న్యూజిలాండ్ తరపున రచిన్ 4 మ్యాచ్‌ల్లో 65.75 సగటుతో 263 పరుగులు చేశాడు. ఇటువంటి నేపథ్యంలో రచిన్ ఈ ఐపిఎల్‌లో తన బ్యాట్‌తో తుఫాను సృష్టించే పనిలో పడ్డాడు. మెగా వేలంలో రచిన్‌ను చెన్నై సూపర్ కింగ్స్ రూ.4 కోట్లకు కొనుగోలు చేసింది. చెన్నై తరపున రచిన్ రవీంద్ర నంబర్3 స్థానంలో బ్యాటింగ్ చేయనున్నాడు. ఇక ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన 24 ఏళ్ల సీమ్ బౌలింగ్ ఆల్ రౌండర్ అజ్మతుల్లా ఉమర్జాయ్ ఈ ఐపిఎల్‌లో బంతి, బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించడానికి సిద్ధంగా ఉన్నాడు. అజ్మతుల్లా తుఫాన్ బ్యాటింగ్‌తో పాటు, ప్రాణాంతకమైన ఫాస్ట్ బౌలింగ్‌లో కూడా నిష్ణాతుడు. మెగా వేలంలో, అతడిని పంజాబ్ కింగ్స్ రూ.2.4 కోట్లకు కొనుగోలు చేసింది.




# మాస్టర్స్ లీగ్ ఛాంపియన్‌గా భారత్

## మరోసారి అదరగొట్టిన మాస్టర్ బ్లాస్టర్

## వెస్టిండీస్‌పై 6 వికెట్ల తేడాతో టైటిల్ గెలుపు

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్-2025 ఫైనల్లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి, వెస్టిండీస్‌ను 6 వికెట్ల తేడాతో ఓడించి తొలిసారి భారత్ టైటిల్ గెలుచుకుంది. దీంతో ఇండియా మాస్టర్స్ క్రికెట్ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని సృష్టించినట్లయింది. అంబటి రాయుడు 74 పరుగులతో అద్భుతంగా ఆడగా, యువరాజ్ సింగ్, స్టూవర్ట్ బిన్నీ కలిసి జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించారు. వెస్టిండీస్ 148/7 స్కోరు చేయగా, వినయ్ కుమార్ 3 వికెట్లు తీసి కీలక పాత్ర పోషించాడు. రాయ్‌పూర్‌లో జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్‌లో వెస్టిండీస్ నిర్దేశించిన 149 పరుగుల లక్ష్యాన్ని ఇండియా 17.1 ఓవర్లలోనే ఛేదించింది. అంబటి రాయుడు తన అద్భుతమైన బ్యాటింగ్‌తో (50 బంతుల్లో 74 పరుగులు, 9 ఫోర్లు, 3 సిక్సులు) విజయాన్ని సునాయాసంగా అందించాడు. యువరాజ్ సింగ్ (13 నాటౌట్), స్టూవర్ట్ బిన్నీ (15 నాటౌట్) కలిసి చివర్లో జట్టును విజయతీరానికి చేర్చారు. టాస్ గెలిచి బ్రియాన్ లారా నేతృత్వంలోని వెస్టిండీస్ బ్యాటింగ్ ఎంచుకుంది. ఇండియా బౌలర్లు తమ అద్భుతమైన ప్రదర్శనతో ప్రత్యర్థి జట్టును 148/7 స్కోరుకే పరిమితం చేశారు. వినయ్ కుమార్ (3 ఓవర్లు, 26 పరుగులు, 3 వికెట్లు), షాబాజ్ నదీమ్ (4 ఓవర్లు, 12 పరుగులు, 2 వికెట్లు) తో ఈ ఇద్దరూ కీలక వికెట్లు తీసి వెస్టిండీస్ జట్టును 150 పరుగుల కంటే తక్కువకే పరిమితం చేశారు. వెస్టిండీస్‌లో లెండిల్ సిమ్మన్స్ (41 బంతుల్లో 57), డ్వేన్ స్మిత్ (35 బంతుల్లో 45) తప్ప ఎవరూ బాగా రాణించలేకపోయారు. చివర్లో సిమ్మన్స్, దినేష్ రామ్‌దిన్ (12 నాటౌట్) కలిసి 61 పరుగుల భాగస్వామ్యం అందించినా, పెద్ద స్కోరు చేయడంలో వెస్టిండీస్ విఫలమైంది. ఈ మ్యాచ్‌లో సచిన్ టెండూల్కర్ 18 బంతుల్లో 25 పరుగులు (2 ఫోర్లు, 1 సిక్స్) చేశాడు. బ్రియాన్ లారా తొలుత బ్యాటింగ్ ఎంచుకోవడంతో, డ్వేన్ స్మిత్ (35 బంతుల్లో 45) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. ఒకానొక దశలో వెస్టిండీస్ మాస్టర్స్ 180+ స్కోరు చేయగలదనిపించింది. కానీ వినయ్ కుమార్, నదీమ్‌జంటకలిసి విండీస్ బ్యాటింగ్ యూనిట్‌ను నిలువరించాయి. వినయ్ తొలుత బ్రియాన్‌లారా (6)ను అవుట్‌చేసి, చివర్లో టాప్ స్కోరర్ లెండిల్ సిమ్మన్స్ వికెట్‌తీసి మ్యాచ్‌ను భారత్‌కు మళ్లించాడు. నదీమ్ స్మిత్‌ను అవుట్ చేయడంతో, విండీస్ 150 పరుగులలోపే ఆగిపోయింది.

# వెల్స్ మాస్టర్స్ టెన్నిస్ టోర్నీ సెమీఫైనల్లో అల్‌కరాజ్ ఓటమి

**న్యూఢిల్లీ:** హ్యాట్రిక్ సాధించాలనే లక్ష్యంతో ఇండియన్ వెల్స్ మాస్టర్స్ సిరీస్-1000 టోర్నీలో బరిలోకి దిగిన ప్రపంచ మూడో ర్యాంకర్ కార్లోస్ అలకరాజ్‌కు నిరాశ ఎదురైంది. గత రెండేళ్లు చాంపియన్‌గా నిలిచిన అలకరాజ్ ఈసారి సెమీఫైనల్లోనే ఇంటిదారిపట్టాడు. ప్రపంచ 14వ ర్యాంకర్, బ్రిటన్ ప్లేయర్ జేక్ డ్రేపర్ అద్భుత ఆట తీరుతో అలకరాజ్ ఆట కట్టించి తన కెరీర్‌లో తొలిసారిగా మాస్టర్స్ సిరీస్‌టోర్నీలో టైటిల్ పోరుకు అర్హత సాధించాడు. కాలిఫోర్నియాలో జరిగిన పురుషుల సింగిల్స్ రెండో సెమీఫైనల్లో 13వ సీడ్ డ్రేపర్ 6-1,0-6,6-4తో రెండో సీడ్ అలకరాజ్‌ను బోల్తా కొట్టించాడు. ఈ విజయంతో అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ విడుదలచేసినర్యాంకింగ్స్‌లో డ్రేపర్ తొలి సారి టాప్-10లోకి దూసుకువచ్చాడు. 23 ఏళ్ల డ్రేపర్ గత ఏడాది వియన్నాఓపెన్, స్టుట్‌గార్ట్‌ఓపెన్లలో విజేతగా నిలిచాడు. ఫైనల్లో 12వ సీడ్, డెన్మార్క్‌కు చెందిన హోల్గర్ రూనేతో డ్రేపర్ తలపడను న్నాడు. తొలి సెమీఫైనల్లో ప్రపంచ 13వ ర్యాంకర్ రూనే 7-5, 6-4తో ఐదోసీడ్, రష్యాకుచెందిన మెద్వెదేవ్‌పై గెలిచాడు. అలక రాజ్‌పై డ్రేపర్ ఈసారి పూర్తి ఆధిపత్యం కనబరిచాడు.

# ఆస్ట్రేలియన్ గ్రాండ్‌ప్రి ఛాంపియన్‌గా నోరిస్




**న్యూఢిల్లీ:** గత సీజన్‌ను గెలుపుతో ముగించిన మెక్లారెన్ టీమ్ డ్రైవర్ లాండో నోరిస్ కొత్త సీజన్‌ను కూడా విజయంతో ప్రారంభించాడు. ఆస్ట్రేలియన్ గ్రాండ్‌ప్రి ఛాంపియన్‌ల భాగంగా 2025 ఫార్ములావన్ (ఎఫ్1) సీజన్‌కు సంబంధించి మల్‌బోర్న్‌లో జరిగిన తొలి రేసు ఆస్ట్రేలియన్ గ్రాండ్‌ప్రిలో బ్రిటన్‌కు చెందిన 25 ఏళ్ల లాండో నోరిస్ చాంపియన్‌గా నిలిచాడు. పోల్ పొజిషన్‌తో రేసును ఆరంభించిన నోరిస్ నిర్ణీత 57 ల్యాప్‌లను అందరికంటే వేగంగా, అందరికంటే ముందుగా 1గంట 42 నిమిషాల 06.304 సెకన్లలో పూర్తిచేసి అగ్రస్థా నాన్ని దక్కించుకున్నాడు. గత నాలుగేళ్లుగా ప్రపంచ టైటిల్ సాధిస్తున్న వెర్‌స్టాపెన్ రెండో స్థానంలో నిలిచాడు. వెర్‌స్టాపెన్ రేసును 1 గంట 42 నిమిషాల 07.199 సెకన్లలో ముగించాడు. మెర్సిడెస్ డ్రైవర్ జార్జి రసెల్ మూడో స్థానాన్ని పొందాడు. 1987లో ఆస్ట్రేలియన్ గ్రాండ్‌ప్రి మొదలు కాగా, ఈ రేసు కంటే ముందు వరకూ ఫెరారీ జట్టు డ్రైవర్లు అత్యధికంగా 11 సార్లు విజేతగా నిలిచారు. అయితే ఈసారి ఫెరారీ జట్టుకు ఈ రేసు కలిసి రాలేదు. తొలిసారి ఫెరారీ జట్టు తరఫున బరి లోకి దిగిన మాజీ వరల్డ్ చాంపియన్ లూయిస్ హామిల్టన్ 10వ స్థానంలో నిలువగా, మరో డ్రైవర్ చార్లెస్ లెక్‌లెర్క్ 8వ స్థానాన్ని సంపాదించాడు. కాగా 2010తర్వాత తొలిసారి ఆస్ట్రేలియన్ గ్రాండ్‌ప్రికి వర్షం అంతరాయం కలిగించింది. వాన కారణంగా ఈ రేసుకు మూడు సార్లు బ్రేక్ పడింది. మూడు సార్లు ట్రాక్‌పై సేఫ్టీ కార్లు వచ్చాయి. తొలి ల్యాప్ పూర్తికాక ముందే ముగ్గురు డ్రైవర్లు కార్లోస్ సెయింజ్ (విలియమ్స్), జాక్ దూ హాన్ (ఆల్పైన్), ఇజాక్ హడ్జార్ (రేసింగ్ బుల్స్) రేసు నుంచి వైదొలిగారు. ఫార్మేషన్ ల్యాప్‌లో హడ్జార్ తప్పుకోగా, తొలి ల్యాప్‌లో పరస్పరం ఢీకొట్టు కోవడంతో గత ఏడాది ఆస్ట్రేలియన్ గ్రాండ్‌ప్రిలో విజేతగా నిలిచిన సెయింజ్‌తోపాటు, దూహాన్ నిష్క్రమించాడు. ఆతర్వాత అలోన్సో (ఆస్టన్ మార్టిన్) 32వ ల్యాప్‌లో, గాబ్రియేల్ బోర్టోలెటో (కిక్ సాబెర్) 45వ ల్యాప్‌లో, లియామ్ లాసన్ (రెడ్‌బుల్) 46వ ల్యాప్‌లో తప్పుకున్నారు.

# పాకిస్థాన్‌లో మహిళల వన్డే వరల్డ్ కప్

## వచ్చే నెల 9 నుండి 19 వరకూ టోర్నీ

**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ 2025 పాకిస్థాన్‌లో జరిగింది. ఇప్పుడు ఈ దేశం వచ్చే నెలలో మరో పెద్ద ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) టోర్నీకి ఆతిథ్యం ఇవ్వబోతోంది. మహిళల వన్డే ప్రపంచ కప్ క్వాలిఫయర్ షెడ్యూల్‌ను ఐసిసి ప్రకటించింది. ఈ షెడ్యూల్ ప్రకారం ఈ టోర్నమెంట్ లాహోర్‌లోని రెండు మైదానాల్లో జరుగుతుంది. మొదటి మ్యాచ్ ఏప్రిల్ 9న, ఫైనల్ అదే నెల 19న జరుగుతుంది. ఈ టోర్నమెంట్‌లో 6 జట్లు పాల్గొంటాయి. అందులో రెండు జట్లు అక్టోబర్, నవంబర్‌లో భారతదేశంలో జరిగే ప్రధాన ఈవెంట్‌కు అర్హత సాధించాలి. ఐసిసి ఉమెన్స్ ఛాంపియన్‌షిప్ (2022-25)లో టాప్ 6లో నిలిచి ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, ఆతిథ్య భారతదేశం ఇప్పటికే ప్రపంచ కప్‌కు అర్హత సాధించాయి. మహిళల వన్డే ప్రపంచ కప్ క్వాలిఫైయర్‌లో నాలుగు పూర్తి సభ్య దేశాలు బంగ్లాదేశ్, ఐర్లాండ్, పాకిస్తాన్, వెస్టిండీస్ అసోసియేట్ దేశాలు స్కాట్లాండ్, థాయిలాండ్‌లతో కలిసి పోటీపడతాయి. ఈ టోర్నమెంట్ 15 మ్యాచ్‌లను కలిగి ఉంటుంది. ఐసిసి ఉమెన్స్ ఛాంపియన్ షిప్‌లో బంగ్లాదేశ్, ఐర్లాండ్, పాకిస్తాన్, వెస్టిండీస్ ఏడవ నుండి పదో స్థానంలో నిలిచి క్వాలిఫయర్స్‌కు చేరుకున్నాయి.

# వాణిజ్యం

# పదేళ్లలో రూ.16.35 లక్షల కోట్లు రైటాఫ్..




**న్యూఢిల్లీ, మార్చి 17:** గడచిన పదేళ్లలో రూ.16.35 లక్షల కోట్ల మొండి బాకీలను బ్యాంకులు రైటాఫ్ చేసినట్లు కేంద్రం పార్లమెంట్‌కు వెల్లడిం చింది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా రూ.2,36,265 కోట్లు సాంకేతికంగా రద్దు చేసినట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. 2014-15 ఆర్థిక సంవత్సరం లో కనిష్టంగా రూ.58,786 కోట్ల మొండి బాకీలను రైటాఫ్ చేసినట్లు పేర్కొన్నారు. 2023 -24 ఆర్థిక సంవత్సరంలో రూ.1,70,270 కోట్లు, అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో రూ.2,16,324 కోట్లు చొప్పున బ్యాంకులు రద్దు చేసినట్లు తెలిపారు. భారత రిజర్వ్ బ్యాంకు మార్గదర్శ కాలు, బ్యాంకు బోర్డులు ఆమోదించిన విధానం ప్రకారం నాలుగు సంవత్సరాలు పూర్తయిన నిరర్థక ఆస్తులను (ఎన్‌పిఎ) బ్యాంకులు రైటాఫ్ చేస్తాయంటూ ఓ ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. రైటాఫ్ చేసినంత మాత్రాన రుణ గ్రహీతలకు ఊరట కల్పించినట్లు కాదని చెప్పారు. రుణాల తిరిగి వసూలుకు బ్యాంకులు వివిధ మార్గాలను అనుసరిస్తాయని తెలిపారు. సివిల్ కోర్టుల్లో దావా వేయడం, రుణ రికవరీ ట్రిబ్యునళ్లను ఆశ్రయించడం, ఎన్‌సిఎల్‌టి ఆశ్రయించడం వంటి పద్ధతులను అనుసరిస్తా యని తెలిపారు. ఆర్‌బిఐ గణాంకాల ప్రకారం, 2024డిసెంబరు 31నాటికి షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు 29 కంపెనీలను ఎన్‌పిఎలుగా గుర్తించినట్లు మంత్రి తెలిపారు. వాటిలో ప్రతి ఒక్కటి రూ.1000 కోట్లకు పైగా బకాయిలు కలిగి ఉన్నాయని చెప్పారు. వీటి విలువ రూ.61,027 కోట్ల పైమాటేనని తెలిపారు. మరో ప్రశ్నకు సమాధానం ఇస్తూ 8వ వేతన కమిషన్‌ను ఏర్పాటు చేశామని, సిఫార్సులు ఆధారంగా ఆర్థికంగా ఎంత మేర ప్రభావం పడుతుందనేది తెలుస్తుందని నిర్మలా సీతారామన్ అన్నారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 17:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం లాభాల్లో ముగి సాయి. గత వారం నష్టాల్లో ట్రేడయిన సూచీలు, ఈ వారాన్ని లాభాలతో ప్రారంభించాయి. అంతర్జా తీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలకు తోడు దేశీయంగా ఫైనాన్షియల్, హెల్త్‌కేర్, ఆటో మొబైల్ షేర్లలో కొనుగోళ్లు, సూచీలను ముందుకు నడిపించాయి. చివరికి సెన్సెక్స్ 341.04 పాయింట్లు లాభపడి 74,169.95 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 111.55 పాయింట్లు పెరిగి 22,508.75 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకం లో రూపాయివిలువ 23పైసలు పెరిగి రూ.86.82 గా ఉంది. బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డా యి. ఐటిసి, నెస్లే ఇండియా, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

# ‘ఆర్థికవృద్ధికి ఈ రెండే కీలకం’

**న్యూఢిల్లీ, మార్చి 17:** భవిష్యత్తులో దేశ ఆర్థిక వ్యవస్థ మరింత వృద్ధి సాధించా లంటే బలమైన ప్రైవేట్ మూలధన వ్యయం, వినియోగం పెరగాలని భారతీయస్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి తెలిపారు. రూ.52 లక్షల కోట్లకుపైగా డిపాజిట్లున్న ఎస్‌బిఐ బ్యాంకుకు ఈయన ఇటీవల ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఓ ఇంటర్వ్యూలో ప్రస్తుతం దేశ ఆర్థిక పరిస్థితులను తెలియ చేస్తూ, భవిష్యత్తు వృద్ధిని అంచనా వేస్తూ వ్యాఖ్యలు చేశారు. దేశాభివృద్ధికి ప్రస్తుతం ఉన్న కొన్ని రంగాల్లో ప్రైవేటు మూలధన వ్యయం జరుగుతుండగా, ఉక్కు, సిమెంట్ వంటి కీలక పరిశ్రమలు పెట్టుబడులకు ముందుండాలని శెట్టి సూచించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆర్థిక పురోగతికి ఈ రంగాలు కీలకమని చెప్పారు. ప్రస్తుత త్రైమాసిక ఆర్థిక గణాంకాలు వృద్ధికి కీలకమైన వస్తు వినియోగంలో సానుకూల ధోరణిని సూచిస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.

భారతదేశం అర్థవంతమైన పురోగతిని సాధించడానికి 8శాతం జిడిపి వృద్ధి రేటు అవసరమని నొక్కి చెప్పారు. ఈ ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని చేరుకోవడానికి వినియోగం పెంపు, ప్రైవేట్ రంగ పెట్టుబడుల మధ్య సమన్వయం అవసరమని పేర్కొన్నారు.

ఆర్థిక వ్యవస్థ పెరుగుదలపై ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. టారిఫ్ సంబంధిత సమస్యల కారణంగా ఆర్థిక వ్యవస్థలో ప్రతికూలతలు నెలకొంటాయని భావించడం లేదని వివరించారు.

# 5జి ఇన్నోవేషన్ హ్యాకథాన్ 2025 ప్రకటించిన డాట్

**ముంబై, మార్చి 17:** 5జి టెక్నాలజీని ఉపయోగిం చి వినూత్న నమూనాలను అభివృద్ధిచేయడమే లక్ష్యంగా ఆరు నెలల ఇంటెన్సివ్ ప్రోగ్రామ్ టెలికమ్యూనికేషన్స్ విభాగం (డాట్) ప్రారంభిం చింది. ఈ ప్రోగ్రామ్ ఆయా సంస్థలకు మార్గ దర్శకత్వం, నిధులు, 5జి యూజ్ కేస్ ల్యాబ్ లకు ప్రాప్యతనుఅందిస్తుంది. ఇందులో పాల్గొనే వారికి మేథో సంపత్తి హక్కులు సహాయంతో సహా వాణిజ్యీకరణకు అదనపు మద్దతు లభి స్తుంది. హ్యాకథాన్ అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, స్టార్టప్‌లు, నిపుణు లకు తెరిచి ఉంటుంది. 100 కంటే ఎక్కువ 5జి యూజ్ కేస్ ల్యాబ్‌లకు యాక్సెస్‌ను అందిస్తుంది. పాల్గొనేవారు దూరదృష్టి ఆలో చనలను స్కేలబుల్ టెక్నాలజీలుగా మార్చడానికి వీలు కల్పిస్తుంది. ఈ హ్యాకథాన్ ఎఐ-ఆధారిత నెట్‌వర్క్‌నిర్వహణ, ఐఒటి-ఆధారిత పరిష్కా రాలు, 5జి ప్రసారం, స్మార్ట్ హెల్త్, వ్యవసా యం, పారిశ్రామిక ఆటో మేషన్, నాన్-టెరెస్ట్రి యల్ నెట్‌వర్క్‌లు (ఎన్‌టిఎన్), డి2ఎం, వి2ఎక్స్, క్వాంటం కమ్యూనికేషన్ వంటి కీలకమైన 5జి అప్లికేషన్ లపై దృష్టిసారించిన ప్రతిపాదనలను ఆహ్వాని స్తుంది. వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్క రించడానికి నెట్‌వర్క్ స్లైసింగ్, సర్వీస్ నాణ్యత, కాల్-ఫ్లో దృశ్యాలు వంటి 5జి లక్షణాలను ఉపయోగించుకోవాలని పాల్గొనేవారిని ఇందులో ప్రోత్సహిస్తారు. అలాగే 5జి ఇన్నోవేషన్ హ్యాక థాన్ 2025లో పాల్గొనే వారు తమ ఆవిష్క రణలను తదుపరి స్థాయికి తీసుకెళ్లడంలో సహాయపడడానికి హ్యాకథాన్ మద్దతు అంది స్తుంది. హ్యాకథాన్ అనేక దశల్లో జరుగుతుంది. ప్రతి ఒక్కటి ప్రతిపాదన సమర్పణ నుంచి తుది మూల్యాంకనం వరకు ఆలోచనలను పెంపొం దించడానికి, అభివృద్ధి చేయడానికి జాగ్రత్తగా రూపొందించబడింది.

# కంపెనీ సెక్రటరీగా కెరీర్




సంపన్నమైన్ కెరీర్ ను అభివృద్ధి చేయడానికి అత్యంత ప్రతిష్టాత్మకమైన మార్గాలలో ఒకటి కంపెనీ సెక్రటరీ కోర్సును కొన్సాగించడం, ఎందుకంటే ఇది అధిక సాయి గౌరవం మరియు ఉద్యగ సంతృప్తిని తెస్తుంది.

విద్యయర్హత కలిగిన సెక్రటరీలు **ఎంప్లాయిమెంట్**లో ఉండటానికి ఎంచుకోవచ్చు లేదా సర్టిఫికేట్ ఆఫ్ ప్రాక్టీస్ తీసుకోవచ్చు మరియు **స్వతంత్ర ప్రాక్టీస్ కంపెనీ సెక్రటరీ** కావచ్చు.

కంపెనీల చట్టం 2013 ఒక సంస్థలోని కంపెనీ సెక్రటరీలకు **కీ మేనేజిరియల్ పర్సనల్** (కెఎంపి) ప్రత్యేక హూదాను కల్పించింది, వారితో పాటు ఎండి, సిఇఒ, మేనేజర్, హూల్ టైమ్ డైరెక్టర్ (లు) మరియు సిఎఫ్ ఒ లతో గౌరవప్రదమైన గుర్తింపు లభిస్తుంది. కంపెనీల చట్టం 2013, ప్రాక్టీస్ చేసే కంపెనీ కార్యదర్శి ద్వారా **సెక్రటేరియల్ ఆడిట్‌ను** కూడా తప్పనిసరి చేస్తుంది, ఇది వారి పాత్రను మరింత విస్తృతంగా మరియు సమ్మిళితంగా చేస్తుంది.

రిస్క్ మేనేజ్‌మెంట్ అండ్ మిటిగేషన్, ఈఎస్ జీ, వాల్యుయేషన్, దివాలా, సోషల్ ఆడిట్, విలీనాలు, కొనుగోళ్లు, ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్, రిప్రజెంటేషన్ సర్వీసెస్ తదితర రంగాల్లో కంపెనీ సెక్రటరీలకు విస్తృత అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

**ఇన్స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ఐ.సి.ఎస్.ఐ),** భారతదేశంలో కంపెనీ కార్యదర్శి సభ్యత్వాన్ని ఇచ్చే ఏకైక ప్రధాన జాతీయ ప్రొఫెషనల్ బాడీ, కంపెనీ సెక్రటరీస్ యాక్ట్, 1980 కింద ఏర్పాటైన ఈఐసీఎస్ఐ భారత దేశంలో కంపెనీ సెక్రటరీల వృత్తిని నియంత్రించడానికి మరియు అభివృద్ధి చేయడానికి భారత ప్రభుత్వ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తుంది.

ఐసిఎస్ఐ ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీ మరియు నోయిడాలో ఉంది. ఐసీఎస్ఐకి న్యూఢిల్లీ, కోల్కతా, చెన్నై, ముంబైలలో 4 ప్రాంతీయ కార్యాలయాలు, భారతదేశంలో 73 చాప్టర్ కార్యాలయాలు, నవీ ముంబై, హైదరాబాద్, కోల్కతాల్లో 3 కార్పొరేట్ గవర్నెన్స్, రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సెంటర్లు, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, యూఏఈ, యూకే, యూఎస్ఏల్లో 6 ఓవర్సీస్ సెంటర్లు ఉన్నాయి.

**అర్హత మరియు రిజిస్ట్రేషన్ :**

రిమోట్ ప్రాక్టర్డ్ విధానంలో ఏడాదికి 4 సార్లు నిర్వహించే కంపెనీ సెక్రటరీ ఎగ్జిక్యూటివ్ ఎంట్రన్స్ టెస్ట్ (సీఎస్ఈఈటీ) రాయడం ద్వారా ఏదైనా స్ట్రీమ్ (ఫైన్ ఆర్ట్స్ మినహా) విద్యార్థులు కంపెనీ సెక్రటరీ కోర్సులో చేరవచ్చు. **సీఎస్ఈఈటీ (CSEET)** లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు కంపెనీ సెక్రటరీ ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్ ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకోవచ్చు. **గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు మరియు ఐసీఏఐ (ICAI)/ఐసీఎంఏఐ (ICMAI)** లో ఫైనల్ పాస్ అయిన విద్యార్థులకు సీఎస్ఈఈటీ నుంచి మినహాయింపు ఉంది. సీఎస్ ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్ ఉత్తీర్ణత సాధించిన తర్వాత విద్యార్థులు సీఎస్ ప్రొఫెషనల్ ప్రోగ్రామ్ చేరవచ్చు.

**శిక్షణ మరియు ఆర్థిక సహాయం :**

ఐసిఎస్ఐ సిఎస్ కోర్సు మెటీరియల్‌ను అందిస్తుంది మరియు దాని ప్రాంతీయ మరియు చాప్టర్ కార్యాలయాలలో తన విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తుంది. ఉచిత ఆన్‌లైన్ క్లాసులు, ప్రముఖ అధ్యాపకుల లెక్చర్లు, రియల్ టైమ్ డౌట్ క్లియరింగ్‌ను కూడా నిర్వహిస్తోంది.

విద్యార్థులు ఐసిఎస్ఐలో వివిధ శిక్షణా కార్యక్రమాలను పొందుతారు మరియు వారి ప్రధాన సామర్థ్యాలు, సాఫ్ట్ స్కిల్స్ మరియు నాయకత్వ సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి కార్పొరేట్ లు మరియు ప్రాక్టీస్ చేసే కంపెనీ సెక్రటరీలతో ప్రాక్టికల్ ట్రైనింగ్ తీసుకోవలసి ఉంటుంది. ఐసీఎస్ఐలో విద్యార్థులకు స్కాలర్షిప్లు/ఫీజు మాఫీ/కన్సెషన్ రూపంలో వివిధ ఆర్థిక సహాయ పథకాలు అందుబాటులో ఉన్నాయి. సమాచారం కోసం www.icsi.edu లోకి లాగిన్ అవ్వండి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.